


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

మహబూబ్‌నగర్ : fb.com/vaartha

PUBLISHED FROM MAHABUBNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

11-8-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 192 పేజీలు : 10+4 వెల : 6.50


## మణిపూర్‌లో మరో దారుణంపై పోలీసులకు మహిళ ఫిర్యాదు

## యుద్ధానికి సిద్ధం కండి

సైన్యానికి కిమ్ ఆదేశం

5లో

# మణిపూర్ శాంతికి నా హామీ

## లోక్‌సభలో ప్రకటించిన ప్రధాని నరేంద్రమోడీ



### సాధారణ స్థితికోసం కఠిన చర్యలు

### కాంగ్రెస్ రాజకీయం వల్లే ఈశాన్య రాష్ట్రం నలిగిపోతోంది

### విపక్షాల 'అవిశ్వాసం'తో మరింత శక్తిమంతమవుతున్నాం: ప్రధాని

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** మణిపూర్ సోదరసోదరీమణులకు పార్లమెంటు మొత్తం అండగా నిలుస్తుందని, మణిపూర్ సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ప్రధాని నరేంద్రమోడీ లోక్‌సభలోప్రకటించారు. మణిపూర్‌లో జరుగుతున్న హింసాకాండ ఇపుడు తగ్గిందని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటున్నారన్నారు. అవసరమైన ప్రాంతాల్లో మరింత కఠినంగా వ్యవహరించక తప్పదన్నారు. మణిపూర్‌లో సాధారణపరిస్థితిని తీసుకువచ్చేందుకు ఇటు కేంద్రం అటు రాష్ట్రం రెండూకూడా అవిరళ కృషి చేస్తున్నాయని, త్వరలోనే మణిపూర్‌ప్రజలు శాంతియుత వాతావరణంలో ≫2

## I.N.D.I.A పేరుతో విపక్షాల విభజన రాజకీయం: మోడీ



లోక్‌సభ నుంచి వాకౌట్ చేస్తున్న విపక్ష సభ్యులు

### ప్రధాని ప్రసంగిస్తుండగానే ప్రతిపక్షం వాకౌట్

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** విపక్షకూటమి కొత్తపేరుతో మళ్లీ అధికారం కోసం వెంపర్లాడుతోందని, ఆపేరులోనే చుక్కలుపెట్టి విభజనగోడలు నిర్మించిందని ప్రధాని ≫2

## వీగిపోయిన 'అవిశ్వాసం'

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** లోక్‌సభలో విపక్ష కూటమి ఇండియా ప్రధానిమోడీప్రభుత్వంపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. లోక్‌సభలో ఈతీర్మానాన్ని అధికారపక్షం ఓడించింది. అంతేకాకుండా లోక్‌సభలో ప్రతిపక్షనేత ఆధిర్‌రంజన్‌చౌదరిని సభనుంచి సస్పెండ్‌చేసారు. బిజెపి ఎంపి వీరేంద్ర సింగ్, కాంగ్రెస్ నేత ఆధిర్‌రంజన్‌చౌదరిల ప్రవర్తన సభసాంప్రదాయాలకు అనుగుణంగా లేదని స్పీకర్ ఓం బిర్లా ఆగ్రహం వ్యక్తంచేసారు. బిజెపిఎ ంపిని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్‌జోషి సమర్థించి ఆయన సభాసాంప్రదాయాలను పాటించారని చెపుతూ ఆధిర్‌రంజన్‌చౌదరిని సస్పెండ్‌చేయాలని తీర్మానం ≫2

# 'భూ' బంగారం!

### ఒక్క ఎకరం రూ.41.75 కోట్లు

### బుద్వేల్‌లోనూ హెచ్‌ఎండిఎపై కనకవర్షం

### 100.01 ఎకరాలకు రూ.3,625.73 కోట్ల ఆదాయం




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు10:** హైదరాబాద్ శివారు ప్రాంతాల్లోని భూములకు రెక్కలు వస్తున్నాయి. తాజాగా రంగారెడ్డి జిల్లాలోని రాజేంద్రనగర్‌లో బుద్వేల్ భూముల వేలం కొనసాగుతోంది. ఇక్కడ కూడా అధిక స్థాయిలో భూములు ధర పలుకుతున్నారు. రెండు సెషన్‌లలో బుద్వేల్ భూముల వేలంలో 100.01 ఎకరాలకు మొత్తం రూ.3,625.73 కోట్లు ఆదాయం వచ్చింది. అత్యధికంగా ఒక ఎకరం ధర రూ.41.75 కోట్లు పలకగా, ప్లాట్ నెం.2,5లో అత్యల్పంగా ఎకరా ధర రూ.33.25 కోట్లు ధర పలికింది. తొలిసెషన్‌లో 1,2,4,5,8,9,10 ప్లాట్లకు ఈ-వేలం వేసినట్లు హెచ్‌ఎండి అధికారులు తెలిపారు.. బుద్వేల్ భూముల తొలిసెషన్‌లో 58.19 ఎకరాలు ఈ-వేలం పాట ఎకరా ధర ప్లాట్స్ వైజ్‌గా జరిగింది. ప్లాట్ నంబర్ 1 ఎకరం ధర రూ.34.50 కోట్లు,ప్లాట్2 ఎకరం ధర 33.25 కోట్లు, ప్లాట్ 9 ఎకరం ధరం రూ.33.75 కోట్లు, ప్లాట్ 10 ఎకరం ధర రూ.35.50 కోట్లు పలికాయి. గురువారం మొత్తం 100 ఎకరాలకు ఈ-వేలం హెచ్‌ఎండిఎ తలపెట్టింది. అందులో 58.19 ఎకరాలు తొలి సెషన్ పూర్తయ్యింది. మిగిలిన 41.81 ఎకరాలకు సెకండ్ సెషన్ వేలం పాట కొనసాగింది. అంతకు ≫2



హైదరాబాద్‌లో గురువారం టిఎస్‌పిఎస్‌సి కార్యాలయం వద్ద ఆందోళనకారులను అదుపుచేస్తున్న పోలీసులు

## టిఎస్‌పిఎస్సీ కార్యాలయం ముట్టడి

గ్రూప్-2 పరీక్షలు వాయిదా వేయాలని అభ్యర్థుల డిమాండ్ 2లో

## యాసంగిధాన్యం బహిరంగ వేలం

ఉత్తర్వులు జారీ చేసిన సిఎస్ శాంతికుమారి

2లో

## విఆర్‌ఎల సర్దుబాటు నిలిపివేత

ప్రభుత్వ ఉత్తర్వులను సస్పెండ్ చేసిన హైకోర్టు




# టిఎస్‌పిఎస్సీ కార్యాలయం ముట్టడి

## గ్రూప్-2 పరీక్షలు వాయిదా వేయాలని అభ్యర్థుల డిమాండ్




హైదరాబాద్‌లో గురువారం టిఎస్‌పిఎస్‌సి కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న గ్రూప్-2 అభ్యర్థులు

**హైదరాబాద్ (గోషామహల్), ఆగస్టు10ప్రభాతవార్త:** టిఎస్‌పిఎస్‌సి గ్రూపు-2 పరీక్ష వాయిదా వేయాలంటూ పెద్ద ఎత్తున్న అభ్యర్దులు డిమాండ్ చేస్తూ నాంపల్లిలోని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ కార్యాలయం ముట్టడికి యత్నించారు.ముందు జాగ్రత్త చర్యగా పోలీసులు మోహరించారు.పరిసర ప్రాంతాల్లో పోలీసు బందో బస్తు ఏర్పాటు చేశారు.సుమారు 2వేల మంది అభ్యర్థులు నాంపల్లి నుంచి పెద్ద ఎత్తున్న రా ్యలీగా బయలు దేరి నినాదాలు చేస్తూ కమీషన్ కార్యాలయం వైపు పరుగులు తీశారు. కార్యాలయం వద్ద మెహరించిన పోలీసులు గ్రూపు అభ్యర్దులను అడ్డగించి ప్రక్కనే ఉన్న భీమ్ రావు బడా ఖాళీ స్దలంలోకి పంపించారు.అక్కడనే గంటల తరబడి అభ్యర్దులు ఆందోళన చేశారు. మరి కొందరిని గోషామహల్ పోలీస్ స్టేడియానికి తరలించారు.తెలంగాణ జన సమితి పార్టీ అధ్యక్షులు కోదండరామ్,కాంగ్రెస్ నాయకులు అద్దంకి దయాకర్ గ్రూపు-2 అభ్యర్దులకు మద్దతు పలికారు.ఏది ఏమైన్నప్పటికి పరీక్షలు వాయిదా వేసి తీరాలని అభ్యర్దులు కమీషన్ చైర్మన్‌ను హెచ్చరించారు.కమీషన్ వ్యవహారం దరిద్రంగా ఉందని,ఎకానమికి సంబంధించి ఒకే బుక్ విడుదల చేశారని బోర్డుపై నమ్మకం లేదని చైర్మన్‌ను వెంటనే మార్చాలని అభ్యర్దులు డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ యువతి,యువకుల జీవితాలతో ఆటలాడుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాగా ఒకే నెలలో రెండు పరీక్షలు ఎలా నిర ్వహిస్తారన్నారు.గ్రూపు-2 గురుకుల పరీక్షల నిర్వహిస్తున్నారని,సిలబస్ కూడా వేర్వురు అని పేర్కొన్నారు.ఏదో ఒక పరీక్షకు మాత్రమే సన్నద్దం కావాలన్సిన పరిస్దితి ఏర్పడిందన్నారు.దీని వల్ల తమకు అర్హతలు ఉన్నప ్పటికి అవకాశాన్ని కోల్పోతున్నామని ఆవేధన వ్యక్తం చేశారు.

గ్రూపు-2 పరీక్షకు ఆగస్టు29.30 తేదిలను ఖరారు చేశారని,ఆగస్టు1 నుంచి23 వరకు గురుకుల బోర్డును సంబంధించిన పరీక్షలు జరుగుతున్నాయని, గ్రూపు2 పరీక్షలోని మూడో పేపర్ అయిన ఎకానమీలో అదనంగా 70శాతం సిలబస్ కలిపారని, సన్నద్దతకు కేవలం ఒక బుక్ మాత్రమే విడుదల చేశారని వాపోయారు.పేపర్‌లీకేజీ ఘటనతో సరిగా చదవలేకపోయామని,ఈ విషయాలను దృష్టిలో పెట్టుకుని గ్రూపు-2 పరీక్షను 3నెలలు వాయిదా వేయాలని బోర్డును కోరారు.ఈసందర్బంగా అభ్యర్దులకు మద్దతు పలికిన కోదండరామ్ ,ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్‌లు మాట్లాడుతూ నిరుద్యోగులు అడిగిది న్యాయ మైన డిమాండ్ అని,మూడు వేల నిరుద్యోగ భృతి అడగటంలేదని,కేవలం మూడు నెలల గడువు మాత్రమే అడుగుతున్నారన్నారు.ఏడేళ్లు ఆగిన ప్రభుత్వం మూడు నెలలు ఆగలేదా అని వారు ప్రభుత్వాని ్న ప్రశి ్నంచారు.

**రెండు రోజుల గడువు ఇవ్వండి...కమీషన్**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఐదుగురు సభ్యులను కార్యాలయానికి పిలిపించారు. బోర్డు కార్యదర్శి అనితా రామచంద్రన్‌కు వినతి పత్రం అందచేశారు. గ్రూపు-2 అభ్యర్దుల డిమాండ్‌పై ప్రభుత్వం హామి ఇచ్చింది.వాయిదాపై నిర్ణయంతీసుకోవడానికి బోర్డు అధికారులు 2రోజుల గడువు కోరారు.మరోవైపు అక్టోబర్ లేదా నవంబర్‌లో పరీక్ష నిర్వాహణకు కమీషన్ ఏర్పాట్లు చేస్తుంది. తేదిలు కూడా త్వరలో ప్రకటించనున్నంది.మరో వైపు ఇంత జరుగుతున్న టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ జనార్దన్‌రెడ్డి అందుబాటులో లేకపోవడం గమానార్హం

**ఆందోళన ఆపివేయాలి...లేకపోతే అందరిని అరెస్ట్ చేస్తాం డిసిపి వెంకటేశ్వర్లు**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ కార్యాలయం ముందు గురువారం ఉదయం నుంచే పరిసర ప్రాంతాల్లో భారీ పోలీసు బలగాలను సెంట్రల్ జోన్ డిసిపి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో మోహరింప చేశారు. కొంతమంది అభ్యర్దులతో డిసిపి వెంకటేశ్వర్లు చర్చలు జరిపారు.

స్పష్టమైన ప్రకటన రాకపోయేసరికి ఆందోళనను మరింత తీవ్రం చేశారు. శాంతియుతంగా ధర్నా చేసుకుంటామని గంటపాటు అనుమతి ఇస్తే మూడు గంటలపాటు ఆందోళన చేస్తారని డిసిపి వెంకటేశ్వర్లు అభ్యర్దులను హెచ్చరించారు. లేని పక్షంలో అరెస్ట్ చేస్తామన్నారు.

# 'భూ' బంగారం!

≫ ముందు హైదరాబాద్,రంగారెడ్డిలో నిర్వహించిన హెచ్ఎండిఏ ఈ-వేలంలో భూములు రికార్డు ధరను పలికాయి. కోకాపేట భూములైతే గత రికార్డులను చెరిపేశాయి. 45.33 ఎకరాల నియో పోలీస్ భూములకు వేలంలో ఏకంగా ఎకరా భూమి రూ.100.75 కోట్ల ధర పలికింది. అత్యల్పంగా ఎకరం భూమి రూ.67.25 కోట్లు పలికింది. ఈ భూముల వేలం ద్వారా హెచ్ఎండిఏకు రూ.3,319.60 కోట్ల ఆదాయం సమకూరినట్లు తెలుస్తోంది. ఈ భూముల కోసం స్థిరాస్థి సంస్థలు నువ్వానేనా అన్నట్లు పోటీ పడ్డాయి. ఇప్పటికే తొలి విడతలో వేలంలో కొంత భూమిని విక్రయించగా అత్యధికంగా ఎకరం రూ.60 కోట్లకు అమ్ముడుపోయింది. హైదరాబాద్ నగర శివారులో ఉన్న మోకిలలో 165 ఎకరాల్లో హెచ్ఎండిఏ లే అవుట్‌లో తొలి విడత 15,800 చదరపు గజాల్లోని 50 ప్లాట్లను రూ.121.40 కోట్లను విక్రయించారు. దీంతో ప్రభుత్వానికి భారీగానే ఆదాయం సమకూరింది. రెండో విడతలో 50 నుంచి 100 ప్లాట్ల ఈ-వేలానికి హెచ్ఎండిఏ సిద్ధమవుతుంది. రంగారెడ్డిలోని షాబాద్‌లోని ప్లాట్లను కూడా హెచ్ఎండిఏ విక్రయించింది. 50 ఓపెన్ ప్లాట్లను ఈ-వేలం ద్వారా చదరపు గజం గరిష్టంగా రూ.27 వేలుగా... కనిష్టంగా రూ.18వేలుగా పలికింది. దీంతో 50 ప్లాట్లను రూ.33.6 కోట్లకు విక్రయించడంతో ప్రభుత్వానికి భారీగానే ఆదాయం సమకూరింది.

**SINGAM KUIL VIOLET THURSDAY**
**DrawDate on:10/08/23**

DAY - SINGAM SERIES Dr No:199
1st Prize Rs.100000/- 396352
2nd Prize Rs.7000/- 83913
3rd Prize Rs.3500/-
00519 02467 08545 22899 29169
38286 43267 86462 91522 93049
4th Prize Rs.200/-
0502 1393 2538 2697 4051 4117 5347
6182 6792 8828
5th Prize Rs.100/-
0488 1007 1399 2022 2288 4608 5789
8342 9070 9302
6th Prize Rs.50/-
0019 1402 3261 4466 5881 7187 8341
0114 1536 3286 4482 5914 7234 8436
0233 1600 3368 4486 5926 7524 8505
0422 1617 3414 4543 6298 7599 8771
0513 1655 3554 4677 6302 7612 8874
0536 1735 3753 4867 6325 7740 8981
0585 1887 3773 4993 6491 7788 9251
0669 1959 4017 5139 6562 7790 9801
0980 2186 4022 5162 6808 7792 9834
1034 2430 4125 5261 6868 7803 9874
1063 2521 4165 5308 6889 7860
1183 2596 4233 5388 6897 7949
1196 2856 4247 5433 6937 8250
1312 3034 4408 5487 7051 8259
1381 3244 4452 5640 7103 8322

DAY - KUIL SERIES Dr No:199
1st Prize Rs.100000/- 578573
2nd Prize Rs.7000/- 58093
3rd Prize Rs.3500/-
00751 00807 09399 23630 45989
62650 71930 75879 95330 97400
4th Prize Rs.200/-
1629 3535 3834 3999 4900 4921 5772
6501 7005 9001
5th Prize Rs.100/-
0132 2681 2856 3552 3720 3914 3941
4766 5815 8775
6th Prize Rs.50/-
0057 1726 2343 3802 5585 6792 8937
0102 1741 2412 3957 5677 6815 9060
0117 1755 2419 4071 5749 6859 9093
0180 1787 2479 4190 5756 7676 9284
0245 1802 2582 4207 6000 7780 9387
0328 1857 2596 4379 6066 7846 9423
0370 1886 2859 4394 6094 7937 9490
0382 1945 2951 4489 6115 8037 9628
0452 2223 2956 4671 6119 8058 9637
0671 2254 3080 4770 6134 8102 9649
1245 2262 3122 4824 6147 8111
1448 2264 3353 4924 6189 8489
1489 2276 3520 5000 6229 8767
1572 2304 3563 5201 6601 8813
1677 2337 3726 5399 6675 8876

**ROSA DEAR PLATINUM THURSDAY**
**DrawDate on:10/08/23**

DAY - ROSA SERIES Dr No:199
1st Prize Rs.100000/- 721149
2nd Prize Rs.7000/- 63653
3rd Prize Rs.3500/-
07960 09631 13760 22097 48359
62732 65938 80513 98172 99481
4th Prize Rs.200/-
1536 4241 4350 5951 5967 6005 7102
7640 8508 9811
5th Prize Rs.100/-
1483 3187 4179 4603 5725 6210 6484
6928 8467 9371
6th Prize Rs.50/-
0012 1395 2981 4540 5862 7476 8770
0052 1401 3113 4619 5890 7624 8869
0308 1457 3246 4761 6094 7882 8889
0318 1501 3338 4907 6246 7933 8978
0511 1634 3487 5021 6263 7952 9106
0519 1710 3738 5273 6357 8053 9542
0573 1721 3849 5335 6611 8147 9570
0587 1762 3924 5348 6638 8324 9581
0596 1898 3929 5364 6964 8436 9758
0751 2055 4084 5440 7191 8464 9926
0932 2194 4123 5441 7203 8523
0978 2319 4147 5548 7221 8560
1181 2410 4178 5620 7255 8683
1207 2594 4188 5730 7370 8696
1383 2679 4333 5781 7474 8708

DAY - DEAR SERIES Dr No:199
1st Prize Rs.100000/- 785190
2nd Prize Rs.7000/- 18100
3rd Prize Rs.3500/-
09576 18828 31003 32165 49733
57639 61608 65389 70777 95346
4th Prize Rs.200/-
0669 1349 1489 1623 5417 5846 6937
7781 7983 8237
5th Prize Rs.100/-
2004 2366 4023 4141 4373 5582 5619
6230 6975 8742
6th Prize Rs.50/-
0047 2631 4031 5105 6729 8062 9451
0602 2783 4096 5334 6746 8145 9513
0709 2847 4238 5402 6760 8327 9599
0814 2891 4397 5407 6768 8453 9680
1058 3053 4409 5489 7060 8616 9734
1278 3181 4414 5509 7203 8719 9754
1468 3192 4505 5556 7428 8741 9898
1515 3381 4515 5796 7540 8895 9913
1654 3393 4612 6027 7623 8949 9961
1690 3442 4625 6085 7694 9046 9966
2029 3471 4661 6163 7751 9211
2081 3569 4855 6295 7854 9227
2368 3817 4888 6349 7939 9267
2408 3885 5048 6423 8046 9358
2630 3934 5066 6686 8048 9376

**THANGAM VAIRAM GAME THURSDAY**
**DrawDate on:10/08/23**

DAY - THANGAM SERIES Dr No:199
1st Prize Rs.100000/- 615687
2nd Prize Rs.7000/- 41024
3rd Prize Rs.3500/-
05335 09665 15810 30479 32822
36903 40617 69037 77437 96819
4th Prize Rs.200/-
0368 3293 4487 5751 6625 6798 7021
7848 7959 8303
5th Prize Rs.100/-
1414 1537 1570 1918 2604 3524 3780
6708 7002 9619
6th Prize Rs.50/-
0196 1635 3102 4658 6042 7198 8753
0313 2190 3103 4694 6046 7494 8963
0327 2301 3219 4858 6218 7715 9303
0392 2318 3395 4977 6315 7748 9345
0505 2331 3461 5033 6354 7836 9589
0591 2396 3541 5371 6371 7874 9759
0677 2471 3658 5464 6401 7898 9763
0692 2489 3689 5526 6463 7935 9765
0868 2578 3766 5774 6530 8015 9786
1064 2581 3771 5832 6647 8206 9788
1086 2727 4160 5833 6652 8276
1170 2807 4328 5898 6937 8284
1268 2850 4442 5966 6962 8439
1358 2969 4492 5972 7010 8480
1459 2993 4591 5987 7081 8535

DAY - VAIRAM SERIES Dr No:58
1st Prize Rs.50000/- 598634
2nd Prize Rs.7000/- 77546
3rd Prize Rs.3500/-
36993 37542 55307 57269 69587
80539 85517 87167 88685 99828
4th Prize Rs.200/-
0396 0701 1580 2611 2797 2826 4689
5322 6900 8001
5th Prize Rs.100/-
0414 1306 2911 2943 2992 3538 3768
3969 5406 9679
6th Prize Rs.50/-
0013 1171 2610 4420 6094 7986 9092
0132 1240 2626 4464 6510 8023 9156
0171 1244 2849 4510 6690 8184 9222
0416 1400 2853 4556 6725 8539 9243
0594 1427 2991 4587 6847 8553 9310
0646 1429 3078 4624 7006 8567 9343
0737 1529 3362 4634 7265 8646 9507
0744 1753 3525 4841 7274 8658 9534
0791 1814 3695 4940 7320 8738 9695
0819 1995 3873 5111 7465 8804 9866
0835 2052 4023 5488 7477 8851
0907 2356 4099 5678 7479 8877
1023 2545 4100 5800 7506 8889
1069 2579 4202 5930 7537 8993
1090 2587 4410 5955 7702 9055

**NALLANERAM MANI GAME THURSDAY**
**DrawDate on:10/08/23**

DAY - NALLANERAM SERIES Dr No:199
1st Prize Rs.50000/- 822914
2nd Prize Rs.7000/- 71034
3rd Prize Rs.3500/-
15437 15627 34648 44112 64312
68334 72161 88266 95224 96256
4th Prize Rs.200/-
1331 1717 1946 2096 4179 5768 7103
7236 7536 9066
5th Prize Rs.100/-
0662 2790 3257 4120 6722 7499 7679
8905 9382 9639
6th Prize Rs.50/-
0012 1000 2970 4191 5791 6636 9074
0017 1221 2977 4537 5845 6647 9083
0113 1440 3146 4557 5916 6831 9296
0293 1744 3164 4596 5924 7183 9354
0345 1763 3181 4668 6002 7193 9397
0468 1854 3239 4775 6141 7353 9469
0497 1908 3482 4900 6203 7742 9535
0595 2103 3537 4986 6212 8076 9595
0601 2106 3557 5116 6233 8216 9601
0742 2149 3670 5214 6307 8407 9891
0817 2158 3685 5286 6342 8594
0834 2254 3729 5487 6346 8619
0854 2347 3807 5498 6371 8657
0930 2850 3928 5612 6469 8683
0998 2858 4168 5683 6580 8825

DAY - MANI SERIES Dr No:58
1st Prize Rs.50000/- 735316
2nd Prize Rs.7000/- 85970
3rd Prize Rs.3500/-
09390 29484 43210 43471 45605
50795 51314 59037 74441 87761
4th Prize Rs.200/-
0552 2581 4005 5132 5767 8555 8904
8916 9678 9822
5th Prize Rs.100/-
0591 0662 1264 1367 3149 3343 5075
5331 8004 9188
6th Prize Rs.50/-
0158 2529 3653 5367 6543 7825 8853
0167 2575 4030 5432 6577 7853 8878
0352 2641 4190 5825 6647 7909 9112
0830 2669 4336 5905 6713 8014 9218
1136 2704 4368 5971 6733 8195 9222
1287 2801 4495 6335 6764 8265 9331
1303 2852 4581 6337 6809 8277 9357
1638 2904 4632 6362 7114 8351 9362
1680 2927 4673 6363 7134 8394 9755
1754 3008 4711 6479 7180 8400 9915
1800 3126 4801 6480 7282 8406
1921 3191 5109 6485 7396 8455
2348 3208 5202 6515 7686 8506
2513 3302 5354 6537 7784 8523
2521 3619 5363 6539 7798 8540

**KUMARAN VISHNU FIRE THURSDAY**
**DrawDate on:10/08/23**

DAY - KUMARAN SERIES Dr No:199
1st Prize Rs.50000/- 324928
2nd Prize Rs.7000/- 43148
3rd Prize Rs.3500/-
03014 06578 15335 35877 63513
67435 71066 72949 85380 92947
4th Prize Rs.200/-
0769 1037 3609 3677 4528 4659 5082
8218 8311 8499
5th Prize Rs.100/-
1829 2262 2648 2972 3740 4390 4626
5428 8059 8775
6th Prize Rs.50/-
0470 1469 3189 4870 6335 7830 9133
0531 1733 3202 4936 6402 7921 9209
0649 1779 3213 4986 6414 7934 9309
0701 1850 3276 5300 6434 8023 9321
0798 2075 3370 5616 6472 8082 9387
0851 2117 3509 5656 6504 8086 9500
0870 2120 3750 5830 6671 8441 9511
1029 2182 3991 5851 6703 8500 9833
1038 2252 4020 5861 7021 8619 9898
1049 2391 4092 5916 7291 8758 9983
1053 2486 4127 5947 7293 8804
1190 2617 4239 5964 7368 8870
1360 2697 4255 6225 7381 8918
1393 2944 4609 6267 7397 8957
1448 3089 4749 6268 7727 9009

DAY - VISHNU SERIES Dr No:199
1st Prize Rs.50000/- 532123
2nd Prize Rs.7000/- 63739
3rd Prize Rs.3500/-
04208 05963 09599 15357 50025
66933 73379 86905 96726 97336
4th Prize Rs.200/-
0092 1052 1338 1704 2345 2810 3132
5403 7298 7350
5th Prize Rs.100/-
1365 1545 2088 2301 4306 7106 8024
8644 9653 9804
6th Prize Rs.50/-
0040 1649 2492 5016 6821 7864 9252
0183 1678 2590 5124 6875 7870 9392
0196 1708 2668 5384 7059 7974 9505
0497 1760 2874 5437 7062 7983 9632
0506 1854 3022 5464 7189 8115 9671
0784 1862 3047 5514 7248 8309 9723
0823 1923 3352 5683 7314 8316 9774
0848 2051 3991 6064 7335 8389 9853
0936 2063 4121 6084 7418 8417 9858
1042 2180 4450 6184 7483 8488 9922
1073 2198 4599 6319 7568 8705
1145 2229 4646 6407 7604 8790
1357 2266 4745 6424 7657 8905
1405 2335 4870 6522 7668 8959
1514 2431 4961 6564 7717 8995

**SWARNALAXMI LION SILVER THURSDAY**
**DrawDate on:10/08/23**

SWARNALAXMI SERIES Dr No:199
1st Prize Rs.50000/- 913716
2nd Prize Rs.7000/- 35120
3rd Prize Rs.3500/-
13124 24237 35306 46539 57444
68305 68713 79638 81588 92717
4th Prize Rs.200/-
0332 1331 1635 1775 2664 3113 3582
3621 3823 9384
5th Prize Rs.100/-
1308 2036 2370 3217 3798 6055 8014
8409 8483 9476
6th Prize Rs.50/-
0066 1999 3017 4108 5665 7433 8864
0194 2011 3020 4308 5689 7513 8912
0515 2053 3030 4345 5695 7607 8930
0732 2085 3094 4558 5730 7800 9011
0797 2188 3170 4736 5959 7852 9041
0806 2278 3238 4801 6249 7920 9150
0926 2421 3291 4839 6316 8017 9333
1223 2473 3316 4869 6382 8068 9360
1243 2539 3522 4929 6522 8224 9951
1343 2642 3585 5121 6580 8356 9987
1429 2725 3613 5378 6591 8475
1483 2735 3734 5455 6852 8497
1526 2754 3802 5508 6997 8771
1564 2797 3862 5522 7040 8844
1927 2817 4091 5564 7264 8851

DAY - LION SERIES Dr No:58
1st Prize Rs.50000/- 523740
2nd Prize Rs.7000/- 67916
3rd Prize Rs.3500/-
12341 23280 34382 34943 45913
56696 67296 78408 89318 91333
4th Prize Rs.200/-
0703 2058 2164 2292 3942 4214 4500
5384 7317 9716
5th Prize Rs.100/-
2052 2375 3091 3625 6302 6331 6811
7941 8816 8868
6th Prize Rs.50/-
0054 2077 3337 5327 6814 8186 9307
0173 2089 3449 5521 6831 8280 9327
0220 2109 3585 5551 6853 8358 9458
0349 2171 3633 5663 6916 8388 9510
0493 2208 3658 5792 7192 8447 9518
0720 2263 3900 6113 7229 8536 9621
0721 2270 3946 6324 7244 8545 9657
1054 2353 4059 6334 7510 8787 9704
1077 2471 4324 6348 7514 8814 9890
1443 2476 4482 6426 7699 8908 9987
1528 2656 4485 6491 7768 9033
1684 3127 4520 6494 7804 9056
1841 3156 4665 6635 7817 9133
1977 3229 4815 6724 7984 9176
2005 3245 4847 6780 8135 9259

# శాంతికి నా హామీ

≫ నివసిస్తారని ఆయన భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ రాజకీయాల కారణంగానే మణిపూర్‌లో ఈపరిస్థితి దాపురించిందని, ఆనాడు రామ్‌మనోహార్‌లోహియా సైతం స్వయంగా నాటిప్రధాని జవహార్‌లాల్‌నెహ్రూ ఈశాన్య విధానాలను విమర్శించారని, దీనివల్ల ఈశాన్య రాష్ట్రాల్లో వేర్పాటువాదం ఉద్యమాలుప్రారంభం అవుతాయని ఆనాడే హెచ్చరించారని పేర్కొన్నారు. అవిశ్వాసంపై జరిగిన చర్చలో సుమారు గంటన్నరకుపైగాప్రసంగించిన ప్రధానిమోడీ మణిపూర్‌పై హోంమంత్రి అమిత్‌షా ఇప్పటికే సోదాహారణంగా వివరించారని, ప్రతిపక్షం మాత్రం రాజకీయాలుచేస్తోందనిమండిపడ్డారు. కర్ణాటకలో ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాతనే ఆపార్టీనాయకులు యుపిఎకు సమాధికట్టేసారని, ఆనాడే తాను సంతాపం ప్రకటించానని, వారు సజీవంగా ఉండేందుకు ఇపుడు ఎన్‌డిఎ మద్దతు కూడా తీసుకున్నారని, అలవాటుప్రకారం ఎన్‌డిఎ పదం తస్కరించి రెండు ఐలనుచేర్చారని, ఒక ఐ వారి అహాంకారానికి నిదర్శనం అయితే మరో ఐవారి అస్థిరతకు నిదర్శనమని పేర్కొన్నారు. అవిశ్వాస తీర్మానంప్రవేశపెట్టిన ఇండియా కూటమికి సభలో సంఖ్యాబలం గురించి కూడా తెలుసని, విపక్ష బలం లేదని గుర్తించినా వారు ప్రవేశపెట్టడం వారికి అలవాటుగా మారిందని అన్నారు.

**'అవిశ్వాసం'తో మరింతశక్తివంతం అవుతున్నాం**

ప్రతిపక్షాలు కేంద్రంపై పదేపదే అవిశ్వాసం పెట్టి అప్రతిష్టపాలవుతున్నాయని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. వారి అవిశ్వాస తీర్మానాలవల్ల ప్రభుత్వంపై ప్రజలకు మరింత విశ్వాసం పెరిగిందని చురకలు వేసారు. ప్రతిపక్షాలకు ఆభగవంతుడే అవిశ్వాసం పెట్టాలని చెప్పి ఉంటారని ఆయన ఛలోక్తులువేసారు. కేంద్రంపై విపక్షాల కూటమి ఇండియా ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై గురువారం లోక్‌సభలో వాడివేడి చర్చ జరిగింది. సాయంత్రం దీనిపై ప్రధానమంత్రి మోడీ జవాబిచ్చారు. విపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. విపక్షం ప్రవేశపెట్టిన ఈ అవిశ్వాసం తమకు ఎప్పటికీ అదృష్టమేనన్నారు. మేం మరోసారి అఖండ మెజార్టీతో అధికారంలోకి రావాలని విపక్షాలునిర్ణయించాయని అందుకే ఈ అవిశ్వాసం తెచ్చాయని మోడీ చెప్పారు. తమపై నమ్మకం ఉంచిన కోట్లాది భారతీయులకు మోడీకృతజ్ఞతలు చెప్పారు. 2018లోను అవిశ్వాసం పెట్టారని గుర్తుచేస్తూ తమ ప్రభుత్వంపై ప్రజలు అనేకసార్లు విశ్వాసం చూపించారన్నారు. క్రికెట్‌భహాషలోచెప్పాలంటే విపక్షాలు వరుస నోబాల్స్‌వేస్తుంటే అధికారపక్షం ఫోర్లు,సిక్సులు కొడుతోందన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా ఎన్డీయే ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందన్నారు. అన్ని రికార్డులు బద్దలు కొట్టిఎన్డీయే అధికారంలోకి వస్తుందని, అనేక కీలక బిల్లులను మా ప్రభుత్వం పనార్లమెంటులో ఆమోదించిందని, వీటిపై విపక్షాలకు ఏమాత్రం ఆసక్తిలేదన్నారు. దేశప్రజలపట్ల విపక్షాలు విశ్వాస ఘాతుకానికి ఒడిగట్టాయని పేదలపై ఆలోచనలేదని, అధికారమే వారి పరమావధిఅన్నారు. విపక్షాలప్రతిమాట దేశం వింటోందని ఇప్పటివరకూ దేశాన్ని మీరు నిరాశనిస్పృహల్లో ముంచేసారని, చేసిందేమీ లేదని విపక్షనేతలు వారుతీసుకున్న గోతిలో వారే పడుతున్నారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అవిశ్వాస తీర్మానాలుప్రవేశపెట్టి ఏంసాధించారని ప్రధానిమోడీ విపక్షాలను ప్రశ్నించారు. 1999లో శరద్‌పవార్ నాయకత్వంలో 2003,2018లో సోనియా నాయకత్వంలో అవిశ్వాసం పెట్టారు. ఇన్నిసార్లు అవిశ్వాసాలతో వాళ్లు ఏంసాధించారు. 21వ శతాబ్దం భారత్‌దే ఈ సమయం భారత్‌కు అత్యంత కీలకం. భారత్ స్వప్నాలు సాకారం అయ్యే కీలకమైన సమయమని, అభివృద్ధి అందరికీ తారకమంత్రం కావాలని విభేదాలు, వైరుధ్యాలు దాటి అభివృద్ధిమనందరి లక్ష్యం కావాలని యువత స్వప్నం సాకారం కావాలన్నారు. బిజెపి అభివృద్ధి దృష్టిని గమనించే 2019లో అధికారం ఇచ్చారని, తొమ్మిదేళ్లలో ఒక్కకుంభకోణం చూపించగలరా సుపరిపాలన అన్నదానికి మేంన ఇదర్శనంగా ఉన్నామని, ప్రపంచ యవనికపై భారత్‌పాత్ర కీలకంగా మారుతున్నదని అన్నారు. ప్రపంచ అభివృద్ధిలో భారత్ భాగస్వామ్యం రోజురోజుకూ పెరుగుతున్నదని భారత్‌ఆత్మవిశ్వాసం ప్రపంచానికి మార్గదర్శనంగా నిలుస్తున్నదన్నారు. భారత్ ఎంతో బలంగా ఉందనడానికి విదేశీపెట్టుబడులే గుర్తు అని పెట్టుబడులకు, అవకాశాలకు భారత్ స్వర్గధామంగా మారిందనిమోడీ అన్నారు. 1991లో భారత్ అప్పులకోసం ప్రపంచం వైపుచూసిందని 2014 తర్వాత స్థిరమైన ఆర్థికవ్యవస్థగా నిలదొక్కుకుందన్నారు. సంస్కరించు, పనితీరుపెంచు, పరివర్తనం చేయి అన్న సిద్ధాంతంతో ముందుకు నడిపించామన్నారు. దీనివల్లనే దేశాన్ని ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా తీర్చిదిద్దుతామన్నారు. ప్రతిపక్షాలు వ్యతిరేక ప్రచారానికే ఎక్కువ విలువలిస్తున్నాయని, వాస్తవాలు వారి కళ్లకు కనిపించడంలేదన్నారు. ప్రతిపక్షాలకనఉ వ్యవస్థలమీద, దేశం పైనా విశ్వాసం లేదని ప్రధాని విమర్శించారు.

## I.N.D.I.A పేరుతో విపక్షాల విభజన రాజకీయం

≫ మోడీ ఛలోక్తులువేసారు. ఇండియా అనే పదం పెట్టుకున్న ప్రతిపక్ష కూటమి ప్రతి అక్షరానికి ఒక్కోచుక్కను పెట్టి తమ విభజన తత్వాన్ని ప్రదర్శించుకున్నాయని అన్నారు. ఇండియాకూటమిలో రెండు ఐ'లు 26 రాజకీయ పార్టీల అహంకారానికి నిదర్శనమని అంతేకాకుండా మరో ఐ అక్షరం కాంగ్రెస్‌పార్టీ అహంకారానికి ప్రతిరూపం అన్నారు. ఎన్డీయేకు రెండు ఐలు జోడించిందని మొత్తంప్రతిపక్ష పార్టీల అహంకారం స్పష్టంచేస్తోందన్నారు. మేం పేరు మార్చుకున్నట్లు వారు ఆలోచిస్తున్నారని, పేరుమార్పుద్వారా భారత్‌ఉ పాలించేస్తామని కలలు కంటున్నారని, వారిపేరు పేదలకు కనిపించవచ్చని, కానీ వారి చేష్టలు కనిపించవని ప్రధాని మోడీ ధ్వజమెత్తారు. విపక్ష కూటమికి ఇండియన్‌నేషనల్ డెవలప్‌మెంట్ ఇంక్లూజివ్ అలయన్స్(ఇండియా) అని పేరుపెట్టిన సంగతి తెలిసిందే. ప్రభుత్వ పథకాలకు వారి సొంతపేర్లుపెట్టుకుని వారి సొంతపథకాలుగా రాణించారని, అంతేకాకుండా వాటిలో అనేక అవినీతి కుంభకోణాలకు పాల్పడ్డారని అన్నారు. ఐ డాట్, ఎన్‌డాట్ డి డాట్ అని పేర్లు మార్చుకున్నప్పటికీ అదేమీ పనిచేయదని మోడీ లోక్‌సభలో పేర్కొన్నారు. 2028లో కూడా మీరు అవిశ్వాస తీర్మానం తీసుకువస్తారని అప్పటికి భారత్‌ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా నిలుస్తుందని ప్రధాని వివరించారు.

అవిశ్వాస తీర్మానంపై లోక్‌సభలోప్రధాని ప్రసంగిస్తున్న సమయంలోనే ప్రతిపక్ష సభ్యులు సభనుంచి వాకౌట్‌చేయడంపై ప్రధాని ఛలోక్తులు విసిరారు. కనీసం వారు సభలో ఉండే ఓపిక కూడా వారికి లేదని కనీసం వారికి ఓర్పు,సహనం వంటివికూడా లేవని విమర్శించారు. గంటన్నరపాటు ప్రసంగించిన మోడీ తన ప్రసంగంలో ఇండియా కూటమిపైనా, కాంగ్రెస్‌పార్టీ నాయకుడు రాహుల్ గాంధీపైనే విమర్శలు ఎక్కుపెట్టారు. ఎంపి రాహుల్ ముందు వెళుతుండగా విపక్ష సభ్యులు ప్లకార్డులుచేతబట్టి, నినాదాలుచేస్తూ లోక్‌సభనుంచి బయటకు వెళ్లిపోయారు. వినేందుకు కూడా ఓపికలేనిప్రతిపక్షాలు అధికారపక్షంప్రభుత్వంపై విమర్శలుచేయడం, దూషించడం ఆపై సభను వీడివెళ్లిపోవడమే వారి సాంప్రదాయమని ఇదే వారి క్రీడ అని దేశం అంతకుమించి వారినుంచి కూడా ఆశించడంలేదని ఎద్దేవాచేసారు.




గురువారం న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి మన్‌సుఖ్ మాండవీయ

# యాసంగిధాన్యం బహిరంగ వేలం

## ఉత్తర్వులు జారీ చేసిన సిఎస్ శాంతికుమారి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగసు10:** రాష్ట్రంలో నిల్వ ఉన్న ధాన్యాన్ని బహిరంగ వేలం ద్వారా విక్రయించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఏడాది వర్షాకాలం, యాసంగి సీజన్లకు సంబంధించి రైస్ మిల్లుల్లో ధాన్యం నిల్వలు భారీగా పేరుకుపోయాయి. సిఎంఆర్ డెలివరీ,ధాన్యం మిల్లింగ్‌పై సమీక్ష అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు. వేలం ప్రక్రియ కోసం రాష్ట్ర స్థాయి కమిటీని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కమిటీ చైర్మన్‌గా ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వ్యవహరించనున్నారు. సభ్యులుగా పరిశ్రమలు,వాణిజ్య శాఖ కార్యదర్శి,సిఎంఓ కార్యదర్శి, టిఎస్ఐఐసీ ఎండీ, పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఉంటారు. రాష్ట్రంలో ఎంత ధాన్యం నిల్వ ఉందో పరిశీలించి రాష్ట్ర స్థాయి కమిటీ ధర నిర్ణయించనుంది. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అభ్యర్థన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. రాష్ట్రంలో గడిచిన రెండు సీజన్లకు సంబంధించి కోటీ టన్నులకు పైగా ధాన్యం నిల్వలు ఉన్నాయి. మరో రెండు నెలల్లో వానాకాలం పంటతో మరో కోటీ టన్నులకు పైగా ధాన్యం వచ్చే అవకాశం ఉంది. ఉన్న ధాన్యాన్ని నిల్వ చేసేందుకే రైస్ మిల్లులో స్థలం లేదు. మర ఆడటంలో జాప్యం కారణంగా ఇప్పటికే కొన్ని మిల్లులో ధాన్యం బస్తాలు బయటే మగ్గుతున్నాయి. మరోవైపు నాణ్యత ప్రమాణాలు లేవంటూ భారత ఆహార సంస్థ(ఎఫ్‌సీఐ) బియ్యాన్ని నిరాకరిస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం యాసంగి ధాన్యాన్ని బహిరంగ వేలంలో విక్రయించాలనే నిర్ణయానికి వచ్చింది. మొత్తంగా రాష్ట్రంలో నిల్వ ఉన్న దాదాపు కోటి టన్నుల ధాన్యం నిల్వలను అమ్మకం పెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇందుకు అనుగుణంగా వాటి తాలూకా టెండర్ల ప్రక్రియపై అధికారులు కసరత్తు చేస్తారు. ధాన్యం నిల్వలకు సంబంధించి టెండర్లు, అమ్మకం ధర తదితర అంశాలపై అధికారులు దృష్టి సారిస్తారు. గత యాసంగి సీజనులో 67 లక్షల టన్నుల ధాన్యం సేకరించగా, వాటిని రైస్ మిల్లులో నిల్వ చేశారు. అంతకు ముందు వానాకాలం సీజనులో కొనుగోలు చేసిన ధాన్యంలో మరో 35 లక్షల టన్నుల మేర నిల్వలు ఉన్నాయి. ఈ బియ్యాని టెండర్లు పిలిచి బహిరంగ మార్కెట్‌లో అమ్మితే ఖజానాకు భారీగా నిధులు సమకూరతాయని అంచనా వేస్తోంది. ఇప్పటికే ధాన్యం టెండర్లకు సంబంధించి అనుమతి ఇవ్వాల్సిందిగా కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసినట్లు సమాచారం. ప్రస్తుత పరిస్థితుల్లో బియాన్ని మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. బాయిల్డ్ రైస్ మార్కెట్‌లో క్వింటాలు 3,600 రూపాయలు ధర పలుకుతుండగా, ధాన్యం ధర క్వింటాలుకు 2,400 రూపాయల నుండి 2,600 రూపాయల వరకూ కొనుగోలు జరుగుతోంది.

## వారం - వర్జ్యం

**11-8-2023 శుక్రవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, అధిక శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తె ఆశ్లేష
దశమి ఉ.07-20; రోహిణి ఉ.07-12
వర్జ్యం మ.01-02 ల 02-42
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** శత్రువుల బాధలు సమసిపోతాయి. రుణాలు తీరుస్తారు.

**వృషభం:** క్రయ-విక్రయాలు సామాన్యం. వివాదాలకు దూరంగా వుంటే మంచిది.

**మిథునం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఆకస్మిక ధన ప్రాప్తి.

**కర్కాటకం:** సంయమనంతో వ్యవహరించండి. విద్యార్థులకు విజయం.

**సింహం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**కన్య:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. వృత్తి వ్యాపారులకు బాగుంటుంది.

**తుల:** వివాదాలకు దూరంగా వుంటే మంచిది. ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి.

**వృశ్చికం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. సమస్యలు తీరుతాయి.

**ధనుస్సు:** క్రయ-విక్రయాలు యథాతథం. శుభ వార్తలు వింటారు.

**మకరం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**కుంభం:** మీ శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. ఖర్చులధికం.

**మీనం:** వృత్తి వ్యాపారులకు బాగుంటుంది. అన్ని వ్యవహారాల్లో మీదే విజయం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## విఆర్‌ఎల సర్దుబాటు నిలిపివేత

### ప్రభుత్వ ఉత్తర్వులను సస్పెండ్ చేసిన హైకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగసు 10:** విఆర్‌ఏల సర్దుబాటును హైకోర్టు నిలిపివేసింది. విఆర్‌ఏలను ఇతర శాఖల్లో సర్దుబాటు చేస్తూ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు సస్పెండ్ చేసింది. జూలై 24న జీవోకు ముందు ఉన్న స్థితిని యథాతథంగా కొనసాగించాలని ఉన్నత న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. విఆర్‌ఏలకు పేస్కేల్ అమలు చేస్తూ ఇతర శాఖల్లోకి బదిలీ చేస్తూ ఇటీవల ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దానికి అనుగుణంగా రెవెన్యూ శాఖ జూలై 24న జీవో 81, ఆర్థిక శాఖ ఆగస్టు 3న జీవో 85 జారీ చేశాయి. ఇతర శాఖల్లోకి నియమిస్తూ ఈనెల 3న సిసిఎల్‌ఏ మార్గదర్శకాలు జారీ చేశారు. వాటి ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా 61 ఏళ్లలోపు వయస్సున 16వేల 758 మంది విఆర్‌ఏలను వారి విద్యార్హతలకు అనుగుణంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో లోయర్ గ్రేడ్ సర్వీస్,రికార్డు అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాల్లో నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఉద్యోగ విరమణ వయసు దాటిన మరో 3,797 మంది వారసులకు (కుమారులు లేదా కుమార్తెలకు) కారుణ్య నియామకాలు చేపట్టాలని నిర్ణయించారు. అయితే చట్టాలు,సర్వీసు నిబంధనలకు విరుద్దంగా సర్దుబాటు ప్రక్రియ జరిగిందని, తమకు రెవెన్యూ శాఖలోనే కొనసాగించాలని పలువురు విఆర్‌ఏలు దాఖలు చేసిన పిటీషన్‌పై గురువారంనాడు హైకోర్టులో విచారణ జరిగింది. పిటీషనర్ల వాదనతో ప్రాథమికంగా ఏకీభవించిన హైకోర్టు... జీవోలను సస్పెండ్ చేస్తూ... జూలై 24కి ముందు స్థితిని కొనసాగించాలని ఆదేశించింది. పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ తదుపరి విచారణను 4వారాలకు వాయిదా వేసింది.

## 'అవిశ్వాసం'

≫ ప్రవేశపెట్టడంతో సభ ఆమోదించింది. దీనితో స్పీకర్ ఆధిర్‌ను సభనుంచి సస్పెండ్‌చేస్తున్నట్లు ప్రకటించారు. మూజువాణి ఓటుతో ఎన్‌డిఎప్రభుత్వంపై ప్రవేశపెట్టిన తీర్మానం ఓడిపోయినట్లు స్పీకర్‌ప్రకటించారు. ప్రధానిమోడీ తీర్మానంపై జరిగిన చర్చలో సుదీర్ఘప్రసంగంచేస్తుండగానే ప్రతిపక్ష సభ్యులు సభనుంచి వాకౌట్‌చేసారు. ప్రధాని మోడీ తన ప్రసంగంలోమణిపూర్‌లో అల్లర్లపై చర్చించేందుకు కాదనిప్రతిపక్షాల రాజకీయ లబ్ధికోసమే అవిశ్వాసమని ఎండగట్టారు. అవిశ్వాసం ప్రకటించిన ప్రతిసారి తాము మరింత శక్తివంతం అవుతున్నామని, అవిశ్వాసం మాకు కలిసొస్తుందని చెప్పారు.

# గోదావరి ఎగువన వరదనీటి వెలవెల

## మేడిగడ్డ నుంచి నీటి ప్రవాహా గలగల

## నాగార్జునసాగర్‌కు రాని వరద

### జూరాలలో 75శాతం నీరు నిల్వ.. శ్రీశైలం ఇంకా సగమే

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త :** దక్షిణభారతదేశంలోనే ప్రధాన నదులైన గోదావరి,కృష్ణానదులలో వరద వైవిధ్యంగా వుంది. కృష్ణానదిలో ప్రస్తుతం ఎగువన అరకొర వరద వుంటే గోదావరిలో మేడిగడ్డ నుంచి మాత్రమే వరద పోటెత్తుతున్నది. గోదావరి మొన్నటి వరకు మహారాష్ట్రా నాసిక్ నుంచి సముద్రుడి చేరే వరకు ఉప్పొంగి ప్రవాహించింది. ఇపుడు మేడిగడ్డ బ్యారేజ్ ప్రాజెక్టుకు ఎగువన వున్న శ్రీపాద ఎల్లంపల్లి నుంచి మొదలు కొని ఎస్సా రెస్పీవరకు వరద ప్రవాహం గోదావరిలో అరకొరగా అంతంత మాత్రంగానే వుంది. మహారాష్ట్రాలో గోదావరి పై నిర్మించిన ప్రాజెక్టులో వరద రావడంలేదు. కానీ ప్రాణహిత కలిసిన తరువాత మేడిగడ్డ నుంచి వరద గోదావరిలో కొనసాగుతున్నది. మేడిగడ్డ లక్ష్మీబ్యారేజీ వద్ద 16.79 టిఎంసిల నీటిని నిల్వచేస్తూనే కిందకు 1,15,540క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి విడుదల చేస్తున్నారు. దిగువన ఉన్న సమ్మక్క బ్యారేజిలోకి 1,35,610 క్యూసెక్కుల నీరు వరద రూపంలో వస్తున్నది. 6.94 టిఎంసిలనీరు సమ్మక్క బ్యారేజిలో నీటి నిల్వను నిర్వహిస్తూనే 1,35,611 వరదను కిందికి వదులుతున్నారు. సీతమ్మ బ్యారేజ్‌వద్ద 36.570 ఫీట్స్ ఎత్తులో నీటిని నిలిపి వుంచే సామర్థ్యంకు మించి 49.50 ఫీట్ల నీరు నిల్వ వుంది. సీతమ్మ బ్యారేజిలోకి 1,83,540 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తున్నది. భద్రాచలం వద్ద 38.81ఫీట్ల ఎత్తుతో గోదా వరి గురువారం ప్రవహిస్తూనే వుంది. అక్కడినుంచి గోదావరిలోకి 1,68941 క్యూసెక్కుల నీటిని విడిచి పెడుతున్నారు.



ఎస్సా రెస్పీలో 90.30 టిఎంసి గరిష్టనీటినిల్వకుగాను గురువారం సాయంత్రం85.36 టిఎంసిల నీరు నిల్వవుంది. ఎస్సా రెస్పీలోకి 13285 క్యూసెక్కుల వరద వస్తున్నది. దిగువకు నీటి వరద విడుద చేసే స్థాయిలో లేదు. కడెంలో 7.6టిఎంసిల గరిష్ట నీటినిల్వస్థాయికి గాను 5.28 టిఎంసిల నీరు నిల్వ వుంది. శ్రీపాద ఎల్లంపల్లిలో 20.175 టిఎంసిల గరిష్ట నీటి నిల్వకు గాను 19.07 టిఎంసిల నీరు ప్రాజెక్టులో వుంది ఇక్కడ నుంచి కూడా దిగువకు నీటి విడుదల చేసే స్థాయిలో వరద ప్రాజెక్టులోకి రావడంలేదు.కానీ మేడిగడ్డ నుంచి లక్షల క్యూసెక్కుల ప్రవాహం రావడంతో గోదావరిలో వరద మొదలైంది.కృష్ణా నదిపై కర్నాటకలో నిర్మించిన లాల్ బహదూర్ శాస్త్రీ ఆలమట్టి ప్రాజెక్టులోకి 25 వేల క్యూసెక్కుల నీరు వరద వస్తున్నది. ఇక్కడ గరిష్టంగా 129.72 నీటి నిల్వ సామర్థ్యంకు గాను 127.29 టిఎంసిల నీరు వచ్చిచేరింది. ఇక్కడి నుంచి దిగువకు 25వేల నీటిని కిందికి వదలుతున్నారు. నారాయణపూర్‌లో 37.64 టిఎంసి నీరు గరిష్టంగా నీటిని నిలిపే సామర్థ్యం ఉండగా ఇక్కడ 36.8 టిఎంసిల నీరు నిలిచి వుంది. అయితే కిందికి 6వేల క్యూసెక్కుల నీరు వదులుతున్నారు. జూరాలలో 9.66 టిఎంసిల నీటి నిల్వ చేసే సామర్థ్యంకాగా 7.22 టిఎంసిల నీరు ప్రాజెక్టులో నిలిచి వుంది. ఇక్కడ నుంచి 15వేల క్యూసెక్కుల నీరు దిగువకు కృష్ణానదిలోకి వదులు తున్నారు. తుంగభద్రలో 89టిఎంసిలు నీరునిల్వఉంది. తుంగభద్రకు 22370 క్యూసెక్ల నీరు వరద వస్తున్నది. శ్రీశైలంలోకి 35734 క్యూసెక్కుల నీరు వరద వస్తున్నది. ఇక్కడ 215.81క్యూసెక్కుల గరిష్ట నీటి నిల్వకు గాను 122.12 టిఎంసి నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరింది. నాగార్జునసాగర్‌కు వరద రావడంలేదు. 312 టిఎంసిల గరిష్ట పరిమాణం నీటిని నిలుపుకునే సామర్థ్యం వున్న ఈ ప్రాజెక్టులో 141.73 టిఎంసిల నీరు మాత్రమే వుంది. పులిచింతలో 45.77 టిఎంసిల గరిష్ట నీటి నిలువకు గాను 32.17 టిఎంసిల నీరు వుంది. 8800 క్యూసెక్కుల నీరు వదర వస్తుంది కానీ కిందకు వదిలే అంతగా లేదు.

# జలగాన్ విలేకరిపై ఎమ్మెల్యే అనుచరుల దాష్టీకం

**ముంబయి, ఆగస్టు 10:** ఎనిమిదేళ్ల బాలికపై హ త్యాచారం కేసులో ఒక పాత్రికేయుడు ఎమ్మె ల్యే ను ప్రశ్నించారన్న కార ణంతో ఆతడి అనుచ రులు రెచ్చిపోయారు. స్కూటర్‌పై వెళుతున్న ఆతడి చొక్కాపట్టుకుని కిందపడేశారు. దుర్భాషాలుడతూ ఇష్టమొచ్చినట్లుగా కాళ్లతో తన్నారు. ఆతడు అచేతనంగా కిందపడిపోయినా వదల్లేదు. కొడుతూనే ఉన్నారు. ఇంతలో ఎవరో వ్యక్తివచ్చి వాళ్లని చెదరగొట్టాడు. ఈ ఘటన మహారాష్ట్రలోని జలగాన్‌జిల్లా పచోరాలో చోటుచేసుకుంది.



వివరాల్లోకి వెళితే ఎనిమిదేళ్ల బాలికపై హత్యాచారంకేసులో ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే వర్గానికి చెందిన ఎమ్మెల్యే కిషోర్‌పాటిల్‌ను ఇటీవల ఒక సమావేశంలో ఆ విలేకరి కోరారు. అంతే కాకుండా ఈకేసుకు సంబంధించి కొన్ని ప్రశ్నలు వేస్తూ సీఎం షిండే కూడా ఇందులో జోక్యంచేసుకోవాలన్నారు. సమావేశం తర్వాత ఎమ్మెల్యే కిషోర్ పాటిల్ ఆ విలేకరికి ఫోన్‌చేసి దుర్భాషలాడినట్లు తెలుస్తోంది. తమ నాయకుడినిప్రశ్నించారని కక్ష పెంచుకున్న ఆతడి అనుచరులు కొందరు గురువారం ఉదయం విలేకరి రోడ్డుపై వెళుతుండగా ఆతడిపై దాడికి పాల్పడ్డారు.

# జిహెచ్‌ఎంసి పరిధిలో భారీగా మద్యం దరఖాస్తులు

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త :** మద్యం దుకాణాల కేటాయింపుకోసం గ్రేటర్ హైదరబాద్‌లో పోటీ పడి దరఖాస్తులు అధికసంఖ్యలో దాఖలవుతున్నాయి. రాష్ట్రప్రభుత్వం మద్యం దరఖాస్తులదారుల నుంచి కనీసం రెండువేల కోట్ల రూపాయల ఆదాయం సంపాదించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నది. గురువారం ఒక్కరోజే వైన్‌షాపుల కోసం 2000 మంది ఔత్సాహికుల నుంచి దరఖాస్తులు వచ్చినాయి. ఇప్పటి వరకు 5వేల దరఖాస్తులు వచ్చాయి. సుమారు 13వేల వరకుదరఖాస్తులు రావచ్చని భావిస్తున్నారు.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
జిల్లా (R&B) అధికారి, సంగారెడ్డి

నిట్ నం.EE(R&B)/SRD/AB/T1/PA to EE/05/2023-24, తేది: 09.08.2023

సంగారెడ్డి జిల్లాలో కవేలి-కోహీర్-తురమామిడి రోడ్‌పై కిమీ 6/2-4 వద్ద 2 v యొక్క 1.0m డయా హ్యూమ్ పైప్ కల్వర్ట్ యొక్క పునర్నిర్మాణానికి FDR. రూ.6.51 లక్షలు. ఫోన్ నం.9440818095/6305975127. తదుపరి వివరాలు www.tender.telangana.gov.in వద్ద.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B)

DIPR.No.1275-DP/CL/Advt/1/2023-24, తేది: 10.08.2023

# రాష్ట్రంలో మళ్లీ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

## అత్యధికంగా నల్లగొండలో 37.5 డిగ్రీలు

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త :** వర్షాలు తగ్గుముఖం పట్టడంతో తెలంగాణలో పగటి పూట ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఎండ వేడి, ఉక్కపోతతో ప్రజలు మళ్లీ ఇబ్బందులు పడుతున్నారు. మొన్నటి వరకూ 15 రోజుల పాటు వర్షాలు, తక్కువ ఉష్ణోగ్రత, చలి వాతావరణం ఉండి ఇప్పుడు ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు పెరగడంతో ప్రజలు అవస్థలను ఎదుర్కొంటున్నారు. రాష్ట్రంలో 31 డిగ్రీలు పైబడి 38 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి. గడచిన 24 గంటల్లో రాష్ట్రంలోని నల్లగొండలో అత్యధికంగా గరిష్టంగా 37.5 డిగ్రీలు, కనిష్టంగా 24 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అలాగే ఆదిలాబాద్‌లో గరిష్టంగా 32.8 డిగ్రీలు, కనిష్టంగా 25.2 డిగ్రీలు, భద్రాచలంలో 33.6 నుండి 27 డిగ్రీలు, హకీంపేట్‌లో 29.8 నుండి 22.6 డిగ్రీలు, దుండిగల్‌లో 30.8 నుండి 23.7 డిగ్రీలు, హన్మకొండలో 32.5 నుండి 25.5 డిగ్రీలు, హైదరాబాద్‌లో 31.7 నుండి 24.1 డిగ్రీలు, ఖమ్మంలో 34.2 నుండి 26.6 డిగ్రీలు, మహబూబ్‌నగర్‌లో 30 నుండి 24.5 డిగ్రీలు, మెదక్‌లో 32 నుండి 22.3 డిగ్రీలు, నిజామాబాద్‌లో 32.1 నుండి 24.9 డిగ్రీలు, రామగుండంలో గరిష్టంగా 33 డిగ్రీలు, కనిష్టంగా 26.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇదే పరిస్థితి ఈ నెల 20వ తేదీ వరకూ ఈ పరిస్థితి తప్పకపోవచ్చని వాతావరణ శాఖ అంచనా వేసింది. వర్షాలు తగ్గడంతోనే ఎండల పెరుగుదలకు కారణమైయాయని పేర్కొంది. 31 డిగ్రీలకు పైబడి ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తోంది. కాగా వేడి గాలుల ప్రభావం ఉన్నప్పటికీ తెలంగాణలోని పలు జిల్లాల్లో తేలిక పాటి వర్షాలు అక్కడక్కడా కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ నెల 11వ తేదీ వరకూ పలు చోట్ల భారీ వర్షాలు సైతం కురిసే వీలుందని అంచనా వేస్తున్నట్లు తెలిపింది.

# ఏదైనా పథకం పొందితే రూ.లక్ష నిల్

- 14వ తేదీ వరకూ దరఖాస్తుల స్వీకరణ
- ఒక కుటుంబంలో ఒక్కరికే అవకాశం
- తొలివిడతలో 10 వేల మంది ఎంపిక
- మైనారిటీల రూ.లక్ష సాయానికి మార్గదర్శకాలు

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త :** తెలంగాణలో కుల వృత్తిదార్లకు అందిస్తున్న తరహాలో మైనార్టీలకు లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించనున్నట్లు ఇప్పటిక రాష్ట్ర సర్కార్ ప్రకటించింది. దీనికి సంబంధించిన మార్గదర్శకాలు, నిబంధనలను గురువారం అధికారులు విడుదల చేశారు. ఒక కుటుంబంలో ఒకరికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. అది కూడా ఇతర ఏదేని సంక్షేమ పథకాన్ని పొంది ఉండకూడదని స్పష్టం చేసింది. మొదటి విడతలో రాష్ట్రం మొత్తం మీద 10 వేల మందిని ఎంపిక చేయనున్నారు. దశల వారీగా ఈ పథకాన్ని నిరంతరం కొనసాగించనుంది. జిల్లా కలెక్టర్ నేతృత్వంలోని జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ ఈ పథకం లబ్దిదార్లను ఎంపిక చేస్తుంది. లబ్దిదారుల జాబితా జిల్లా కలెక్టర్లు, సంబంధిత జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆమోదం పొందాల్సి ఉంటుంది. విడతల వారీగా అర్హులైన లబ్దిదారులకు ఆర్థిక సహాయాన్ని అందచేయనుంది. ఆన్‌లైన్ విధానంలో ఈ పథకానికి దరఖాస్తులు స్వీకరించనున్నారు. మైనార్టీలందరికీ లక్ష రూపాయల పథకానికి సంబంధించిన దరఖాస్తులు జూలై 31వ తేదీ నుండి ఈ నెల 14వ తేదీ వరకూ స్వీకరించనున్నారు. బ్యాంకులతో సంబంధం లేకుండా ఈ పథకానికి సంబంధించిన ఆర్థిక సహాయాన్ని సబ్సిడీ వన్‌టైం గ్రాంట్‌గా అందిస్తామని తెలిపారు. ఈ పథకానికి జూన్ 2వ తేదీ నాటికి 21 నుండి 55 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వారు అర్హులు అవుతారు. అలాగే లబ్దిదారుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో 1.5 లక్షల రూపాయలు, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల రూపాయల కంటే ఎక్కువ ఉండకూడదు. అంతేకాకుండా ఇంతకు ముందు ఏదైనా సంక్షేమ పథకాలను వినియోగించుకున్న మైనార్టీ లబ్దిదారులు అనర్హులని స్పష్టం చేసింది. దరఖాస్తు సమయంలో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పాన్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, బ్యాంక్ అకౌంట్ నంబరు, రెండు ఫొటోలు, బీసీ సీ లేదా బాప్టిజం సర్టిఫికేట్ (క్రిస్టియన్ మైనార్టీలకు) జతపరచాల్సి ఉంటుంది.



ఆందోళన చేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు

# ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరిని క్రమబద్ధీకరించాలి

## ఎఐటియుసి డిమాండ్

**హైదరాబాద్(అఫ్జల్‌గంజ్), ఆగస్టు 10, ప్రభాతవార్త:** నేషనల్ హెల్త్ మిషన్ అండ్, హెచ్‌ఎం స్కీమ్‌లో దాదాపు 15వేల మంది కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ పద్ధతిన వివిధ విభాగాలలో విధులు నిర్వహిస్తున్నారని, గత 20సంవత్సరాలుగా పని చేస్తున్న వారిని వెంటనే పర్మినెంట్ చేయాలని ఏఐటియూసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్, ఉప కార్యదర్శి ఎం.నరసింహా, యూనియన్ ప్రధాన కార్యదర్శి రామా రాజేష్‌ఖన్నాలు డిమాండ్ చేశారు. గురువారం ఎన్.హెచ్.ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆద్వర్యంలో కోఠిలోని కమీషనర్ కార్యాలయం ముందు వందలాది కార్మికులతో మహా ధర్నాను నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అర్బన్‌హెల్త్ సెంటర్‌లో పిహెచ్‌ఎం, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మాసిస్టులు, అకౌంటెంట్స్, సపోర్టింగ్‌స్టాఫ్, ముగ్గురు మెడికల్ అసిస్టెంట్, ఎం.ఎన్.ఓ, వాచ్‌మెన్, స్వీపర్, బస్తీ దవాఖానా స్టాఫ్‌నర్సు, బ్లడ్ బ్యాంకు, డి.ఈ.ఓ బ్లాక్‌లెవెల్, సెక్యూర్టీగార్డులను, టిబి లెప్రసీ వింగ్, ఆల్ సూపర్‌వైజర్స్, ఫార్మాసిస్టులకు తదితర క్యాడర్లకు సమాన పనికి సమాన వేతనం చట్టం ప్రకారం జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల బేసిక్ వేతనం ఈ సిబ్బందికి అమలు చేయాల్సి ఉన్నప్పటికి అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఎన్.హెచ్.ఎం.స్కీమ్‌లో పని చేస్తున్న డాక్టర్లను ఏ విధంగా రెగ్యులరైజ్ చేశారో అదే మాదిరిగా మిగితా క్యాడర్ సిబ్బందిని అందరిని కూడా క్రమబద్ధీకరించాలన్నారు. లేని పక్షంలో రాబోయే రోజులల్లో సమ్మెతో సహా ఆందోళన కార్యక్రమాలను నిర్వహించున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలసుబ్రమణ్యం, బాపుయాదవ్, సుమన్, నరసింహా, రేవతి, మీనాక్షి, నీలం, విజయలక్ష్మి, రజిత, భవాని, సునీత, అనిత, సాగర్, జైపాల్, వరలక్ష్మి, ప్రసన్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

# నెలాఖరు నుండి పెరగనున్న ఉల్లి ధరలు

- కిలో రూ.60 నుండి రూ.70కు చేరే అవకాశం
- ఇప్పటికే నిల్వ చేసిన బడా వ్యాపారులు

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త :** ఇప్పటికే టమాటా, పశ్చిమిర్చి ధరలు పెరగడంతో సామాన్యులు వాటికి దూరంగా ఉన్నారు. వీటితో పనిలేకుండా ఉండే కూరగాయలను వాడుతున్నారు. ఏ కూరలో అయినా ఉల్లిపాయలు మాత్రం కచ్చితంగా ఉండాల్సిందే. అయితే ఇప్పుడు ఉల్లిపాయల ధరలకు రెక్కలు రానున్నట్లు మార్కెట్ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ నెలాఖరు నుండి ఉల్లి ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నాయి. ప్రస్తుతం రిటైల్ మార్కెట్‌లో కిలో ఉల్లిపాయలు 20 నుండి 25 రూపాయల వరకూ పలుకుతున్నాయి. కాగా దేశంలోని ప్రధాన మార్కెట్లలో ఉల్లిపాయల సరఫరా క్రమంగా తగ్గుతుండగా, వాటి ధరలు మెల్లగా పెరుగుతున్నాయి. గత నాలుగు నెలలుగా ఉల్లిపాయల రేట్లు సమాన్యునికి అందుబాటులో ఉన్నాయి. సాధారణంగా ఏటా అగస్టు, సెప్టెంబరు నెలల్లో ఉల్లికి కరవు కాలం లాంటింది. పంట వేయడం, దిగుబడి రావడం మధ్య ఉండే సమయం కావడంతో ఈ రెండు నెలల్లోనూ సరఫరా తగ్గుంది. ఫలితంగా వీటి రేట్లలో కూడా పెరుగుదల చోటు చేసుకుంటుంది. ఉల్లి పంట కోతలు అక్టోబరు నెలలో ప్రారంభంకానున్నాయి. ఆ నెల నుండి మార్కెట్‌లోకి మళ్లీ సరఫరా పెరిగి ఉల్లి ఘాటు తగ్గుతుండటం ఏటా జరుగుతున్న విషయమే. శీతాకాలంలో పండించే ఉల్లి పంట దేశ వ్యాప్తంగా వార్షిక డిమాండ్‌లో 70 శాతంను తీరుస్తుంది. కొన్ని నెలలుగా రేట్లు ఆశాజనకంగా లేకపోవడంతో ఈ ఏడాది ప్రస్తుత ఖరీఫ్ సీజనులో రైతులు ఉల్లి పంట సాగుపై ఆసక్తి కనపరచ లేదు. దీంతో ఈ ఖరీఫ్ సీజనులో ఉల్లి సాగు విస్తీర్ణం 8 శాతం మేర తగ్గింది. ఇందుల్ల దిగుబడి కూడా 5 శాతం తగ్గుతుందని అంచనా. ఈ ఏడాది మొత్తం ఉల్లి ఉత్పత్తి 29 మిలియన్ టన్నులకు చేరవచ్చని వ్యవసాయ మంత్రిత్వ శాఖ అంచనా వేసింది. గత సంవత్సరంలో పోలిస్తే ఈసారి సాగు అంత గొప్పగా లేదని అంటున్నారు. దీనికి తోడు రైతులు నిల్వ చేసిన ఉల్లిపాయలు గత నెలలో కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా పాడైపోయాయి. ఆసియాలో అతి పెద్ద ఉల్లి మార్కెట్ అయిన లాసల్‌గాన్ మార్కెట్‌లోకి సరఫరా తగ్గింది. ముందు ముందు ఉల్లి రేట్లు పెరుగుతాయన్న అంచనాలతో బడా వ్యాపారులు ముందుగానే ఉల్లి కొనుగోలు చేసి పెద్ద ఎత్తున నిల్వ చేసినట్లు చెబుతున్నారు. దీంతో సెప్టెంబరు చివరి వరకూ మార్కెట్‌లో అందుబాటులో ఉండాల్సిన త్వరితగతిన ఖాళీ అయి రబీ నిల్వ కాలం 1 నుండి 2 నెలలకు తగ్గింది. మిగిలి ఉన్న కొద్దిపాటి ఉల్లి నిల్వలు కూడా ఈ నెలాఖరుకు ఖాళీ అయ్యే పరిస్థితి నెలకొందని, ఫలితంగా ఉల్లిపాయల ధరలు కిలోకు 60 నుండి 70 రూపాయల వరకూ పెరుగుతాయని మార్కెట్ వర్గాలు వెల్లడిస్తున్నాయి.



# అసెంబ్లీలో జయలలిత చీర లాగితే..

## డిఎంకె ఎమ్మెల్యేలు నవ్వారు: కేంద్ర ఆర్థికమంత్రి సీతారామన్

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** తమిళనాడు అసెంబ్లీలో మాజీ సిఎం జయలలితకు జరిగిన ఘోర అవమానాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రస్తావించారు. మణిపూర్‌లో మహిళల పట్ల జరిగిన అరాచక ఘటనల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందంటూ కాంగ్రెస్‌తో పాటు దాని మిత్ర పక్షాలు అవిశ్వాసాన్ని ప్రవేశపెట్టడం తెలిసిందే. దీనిపై లోక్ సభలో నిర్వహిస్తున్న చర్చలో భాగంగా మంత్రి సీతారామన్ మాట్లాడారు.' మహిళ అన్ని చోట్లా బాధితురాలిగా ఉంటుందన్న దాన్ని నేను అంగీకరిస్తాను. మణిపూర్, ఢిల్లీ, రాజస్థాన్ ఘటనలను సీరియస్‌గా తీసుకోవాల్సిందే. కానీ రాజకీయాలు చేయకూడదు. తమిళనాడు అసెంబ్లీలో 1989 మార్చి 25న జరిగిన ఒక సంఘటన గురించి నేను ఈ సభ మొత్తానికి గుర్తు చేయాలని అనుకుంటున్నాను. అప్పుడు ఆమె సిఎంగా లేరు. ఆమె సభలో ప్రతిపక్ష నేతగా ఉన్నారు. తమిళనాడు అసెంబ్లీలో జయలలిత చీర లాగారు. డిఎంకే సభ్యులు ఆమె పట్ల హేళనగా నవ్వారు. జయలలితను డిఎంకె మరచిపోయిందా? మీరు ఆమె చీరను లాగేశారు. ఆమెను కించపరిచారు. తాను ముఖ్యమంత్రి అయ్యే వరకు తిరిగి సభకు రాకూడదని ఆమె ఆ రోజు తీర్మానించుకున్నారు. రెండేళ్ల తర్వాత సిఎంగా ఆమె సభలో అడుగుపెట్టారు' అని నిర్మలా సీతారామన్ అవిశ్వాసానికి మద్దతు పలికిన పార్టీల్లో ఒక్కటైన డిఎంకే తీరుని ఏకిపారేశారు. అసెంబ్లీల్లో జయలలితను అవమానిస్తుంటే చూస్తూ ఎలా ఉన్నారంటూ డిఎంకె ఎంపి కనిమొళిని నిలదీశారు.

# సాగులో సంస్కరణలు తప్పనిసరి

- రైతాంగానికి లాభదాయకంగా ఉపాధి
- సవాళ్లను అధిగమించే దిశగా చర్యలు
- ప్రస్తుత నిబంధనల్లో మార్పులు
- వ్యవసాయంలో సులభతర విధానం
- రాష్ట్రాలతో సమన్వయం అవసరం
- కేంద్రానికి నీతిఆయోగ్ సిఫార్సులు

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** ప్రస్తుతం వ్యవసాయ రంగం రెండు వ్యవసాయాన్ని సులభతరం చేయాలని చేసే దిశగా చర్యలు తీసుకోవాలని నీతి ఆయోగ్ సూచించింది. ఇందుకు రైతాంగానికి ప్రోత్సాహన్ని అందించాలని సూచించింది. వ్యవసాయం యొక్క భవిష్యత్తు, పురోగతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రమేయం ఉన్న వివిధ అంశాల్లో సమన్వయం అవసరమని తెలియచేసింది. వ్యవసాయ రంగంలో చోటు చేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి నీతి ఆయోగ్ తాజాగా ఒక కీలకమైన నివేదికను సమర్పించింది. వ్యవసాయ కార్యకలాపాలు, అనుబంధ వ్యాపార సౌలభ్యాన్ని మెరుగుపరచడానికి రాష్ట్రాల మధ్య పోటీని పెంపొందించాలని తెలిపింది. తద్వారా అభివృద్ధి చెందిన దేశంగా భారతదేశం యొక్క ప్రయాణంలో వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తుందని చెప్పింది. అంతేకాకుండా సమ్మిళత అభివృద్ధి, హరిత వృద్ధి మరియు లాభదాయక ఉపాధిని సాధించవచ్చని పేర్కొంది. ఆధునిక, శక్తివంతమైన వ్యవసాయానికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడానికి పాత నిబంధనల్లో మార్పులు తేవాలని ఆ నివేదికలో వెల్లడించింది. ఇదే సమయంలో వ్యవసాయ రంగంలో సరళీకరణ కూడా అత్యవసరమని పేర్కొంది. నివేదికలో వెల్లడించిన మరిన్ని వివరాలను పరిశీలిస్తే 'ప్రస్తుతం వ్యవసాయ రంగం మూడు అతి పెద్ద సవాళ్లను ఎదుర్కొంటోంది. ప్రధానంగా వాతావరణ మార్పు, దోపిడీ మరియు సహజ వనరుల క్షీణత. వ్యవసాయ పద్ధతులు వీటిపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయి. అభివృద్ధి వైపు భారతదేశం చేస్తున్న ప్రయాణంలో కీలక పాత్ర పోషించడానికి వ్యవసాయానికి అవసరమైన రోడ్ మ్యాప్‌ను ఉటం కించింది. రైతుల ఆదాయంలో గణనీయమైన, స్థిరమైన పెరుగుదల, వ్యవసాయ పరివర్తనకు ఈ రంగానికి సంబంధించిన విధానంలో ఒక నమూనా మార్పు అవసరమని' నివేదిక పేర్కొంది. 'అమృత కాల్ సమయంలో ఆధునిక మరియు శక్తివంతమైన వ్యవసాయానికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడానికి పాత నిబంధనల్లో మార్పులు మరియు ఈ రంగంలో సరళీకరణ అవసరం' అని నివేదిక వెల్లడించింది. అలాగే పంట కోతకు ముందుకు, అనంతర దశలలో ప్రైవేట్ రంగానికి మెరుగైన పాత్ర, సరళీకృత అవుట్‌పుట్ మార్కెట్‌లు, చుకుకైన భూమి లీజు వంటి అంశాలపై దృష్టిసారించాలని ఇవి వ్యవసాయంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు సన్నద్ధం చేస్తాయని నివేదికలో స్పష్టం చేసింది. మరోపక్క వ్యవసాయం, దాని అనుబంధ రంగాలు, వ్యాపారాన్ని సులభతరం చేయడానికి రాష్ట్రాల మధ్య పోటీని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. వ్యవసాయ భవిష్యత్, పురోగతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రమేయం ఉన్న అనేక అంశాల్లో చర్యలు అవసరమని తేల్చిచెప్పింది. ఇతర రంగాలతో పాటు, వ్యవసాయాభివృద్ధిలో తదుపరి దశకు వెళ్లేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య చక్కటి సమన్వయం, వ్యూహం అవసరమని నొక్కి చెప్పింది. ఇవే కాకుండా వ్యవసాయంలో ఆధునీకరణ వైపు మళ్లాల్సిన అసరం ఉందని, ఇందుకు ఈ రంగంలో ప్రైవేటు, కార్పొరేట్ రంగ పెట్టుబడులు, ఉత్పత్తిదారుల కొత్త సంస్థలు, సమీకృత ఆహార వ్యవస్థ ఆధారిత యంత్రాంగాలు, ఉత్పత్తిదారులు, వినియోగదారుల మధ్య కొత్త రకాల అనుసంధానాలను కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించింది. సులభతరమైన నియంత్రణ వాతావరణాన్ని, బాధ్యతాయుతమైన ప్రభుత్వ, ప్రవేటు పెట్టుబడులను అందించే రూపంలో వ్యవసాయంలో సరళీకరణ అవసరమని నీతి ఆయోగ్ తన నివేదికలో వెల్లడించింది.

**NMDC Limited**
(A Government of India Enterprise)
Khanij Bhavan, 10-3-311/A, Castle Hills, Masab Tank, Hyderabad – 500 028.
Corporate Identity Number (CIN) : L13100TG1958GOI001674

**Notice of 65th Annual General Meeting and e-voting information**

Notice is hereby given that the 65th Annual General Meeting (AGM) of NMDC Limited (the 'Company') will be held on **Thursday, 7th September, 2023 at 11:30 A.M. IST** through video conferencing (VC)/other audio-visual means (OAVM), to transact the business as set out in the Notice. In compliance with the provisions of the Companies Act, 2013 read with circulars issued by Ministry of Corporate Affairs and SEBI, from time to time, the Notice of 65th AGM and Annual Report containing the financial statements for FY 2022-23, Auditors' Report thereon, Board's Report and other documents, have been sent through e-mails on 10th August 2023, to all the Members, whose e-mail IDs are registered with the Company/Depository Participant (DP). The said documents are also available on the Company's website i.e. www.nmdc.co.in, websites of stock exchanges i.e. www.bseindia.com and www.nseindia.com and on the website of NSDL at www.evoting.nsdl.com.

Further, the Company has engaged National Securities Depository Limited (NSDL) to enable the members of the Company to attend the said AGM through VC/OAVM and to cast votes electronically, in respect of the businesses to be transacted at 65th AGM of the Company. Members of the Company holding shares either in physical form or in dematerialized form as on the Cut–off date i.e. **Thursday, 31st August, 2023** may cast their vote electronically in respect of business to be transacted at the AGM. The remote e-voting platform will be open for voting from **Monday, 4th September, 2023 (09:00 AM) to Wednesday, 6th September, 2023 (05:00 PM).** Remote e-voting module shall be disabled by NSDL for voting thereafter. Those members, who do not cast their vote on the resolutions through remote e-voting during the above period and are otherwise not barred from doing so, shall be eligible to vote through e-voting system during the AGM.

Members who have not registered their email address or who becomes a member of the Company after dispatch of the Notice of AGM and holds shares as on the Cut-Off date, are requested to register the same with the Depository through their Depository Participant(s) in case the shares are held in electronic form and in case of shares held in physical form, with the Company's Registrar and Share Transfer Agent i.e. M/s Aarthi Consultants Pvt. Ltd., Email: ims@nmdc.co.in, info@aarthiconsultants.com. Any person whose e-mail ID is not registered with the Company/DP, may obtain the user Id and password for e-voting by sending a request at evoting@nsdl.co.in. However, if the member is already registered with NSDL / Remote e-voting, he/she can use his/her existing User id and Password for casting the vote. Further, members who have cast their vote by remote e-voting may attend the AGM, but shall not be entitled to vote again at the AGM.

In case of any queries, Members may refer to the Frequently Asked Questions (FAQs) for shareholders and e-voting user manual available at the download section of NSDL website i.e. www.evoting.nsdl.com or refer to the instructions as mentioned in the Notice of 65th AGM or call on toll free nos.: 1800-1020-990 or 1800-22-44-30 or send a request at evoting@nsdl.co.in.

**Book Closure:**

The Board of Directors of the Company in its Meeting held on 23rd May, 2023 had recommended Final Dividend for the financial year 2022-23 @ Rs. 2.85 per share, subject to the approval of shareholders in the ensuing AGM.

Notice is given pursuant to Section 91 of the Companies Act, 2013 and Regulation 42 of SEBI (LODR) Regulations, 2015 that the Register of Members and Share Transfer Books of the company will remain closed from 1st September 2023 to 7th September 2023 (both days inclusive) for the purpose of ensuing 65th AGM of the Company and for determining entitlement of shareholders for payment of said final dividend. Accordingly, the said dividend will be paid within prescribed time, to the shareholders holding shares as at the close of the Record date i.e. 31st August, 2023.

**Applicability of TDS on Dividend:**

Members may note that the Dividends paid by the company, after 1st April 2020, shall be taxable in the hands of members. The company shall therefore be required to deduct Tax at Source (TDS) at the time of making the payment of aforesaid Final Dividend in order to enable us to determine the appropriate TDS rate as applicable, members are requested to submit Form 15G/15H and update their residential status, PAN, Category as per the Income Tax Act, 1961 with their Depository Participant(s) or with the Company's R&TA at the email id info@aarthiconsultants.com. If valid PAN of a member is not available, TDS is required to be deducted @ 20% as per applicable provisions.

**Attending AGM through VC / OAVM:**

Members will be provided with a facility to attend the AGM through VC/OAVM through the NSDL e-Voting system. Members may access by following the steps mentioned for **"Access to NSDL e-Voting system"** in Notes to Notice. After successful login, with login credentials, Member can see link of "VC/OAVM" placed under "Join meeting" menu against Company name. Members are requested to click on VC/OAVM link placed under Join Meeting menu. The link for VC/OAVM will be available in Shareholder/Member login where the EVEN of Company will be displayed.

**Member Speaker Registration:**

Members who would like to express their views/ask questions during the 65th AGM may register themselves as a speaker and may send their request from 1st September 2023 (9.00 a.m. IST) to 3rd September 2023 (5.00 p.m. IST) mentioning their name, DP ID and Client ID /folio number, email id, mobile number at: cs@nmdc.co.in.

***Note:*** *Member(s) are advised to claim unpaid/unclaimed dividend amounts, if any, in respect of interim dividend for FY 2016-17 and thereafter, by sending a request to the Company's RTA i.e. M/s Aarthi Consultants Pvt. Ltd., Email: ims@nmdc.co.in, info@aarthiconsultants.com.*

For the NMDC Limited

A.S. Pardha Saradhi
ED & Company Secretary
Membership No. FCS 10808

Date: 10th August 2023

వార్త

భయం, స్వలాభం అనేవి రెండూ
మనుషులను నడిపిస్తాయి.
-నెపోలియన్

# చేజారుతున్న ధరల నియంత్రణ!


సన్నాయినొక్కులే కానీ సంగీతం లేనట్టుగా ఉంది ధరల విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు. అదుపుఆజ్ఞ లేకుండా పెరిగిపోతున్న ధరలను నియంత్రిస్తాం, నల్ల బజారు వ్యాపారులపై ఉక్కుపాదం మోపుతామని పాలకులు పదేపదేమాటలు చెప్తున్నారే కానీ ఆచరణలోమాత్రం చేయలేకపోతున్నారు. అధికారంలోకి ఎవరు వచ్చినా ఇదే పరిస్థితి. స్వరం మారుతున్నదే తప్ప పాటమాత్రం పాతదన్నట్లుగా ఉంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధరల విషయంలో ఆవేదన, ఆందోళన వ్యక్తంచేసి, రోడ్ల పైకి వచ్చి ఉద్యమాలు చేపట్టిన పెద్దలే అధికారంలోకి రాగానే మారిపోతున్నారేమోననిపిస్తున్నది. ఇటీవల అదుపు లేకుండా పెరిగిపోతున్న నిత్యావసర ధరలతో సామాన్యులు విలవిల్లాడిపోతున్నారు. ప్రజా అవసరాలను ముందుగానే పసిగట్టి కృత్రిమ కొరత సృష్టించి ఇష్టానుసారంగా ధరలు పెంచుకుంటున్నారు. ఒక రోజు ఉన్నధర మరుసటి రోజు ఉండడం లేదు. ఒక పట్టణంలో ఉన్నధర మరొక నగరంలో ఉండడం లేదు. ధరలు ఇలా కొండెక్కడానికి కారకులు ఎవరు?కారణాలు ఏమిటో? ఎవరికి చెప్పుకోవాలో? చర్యలు ఎవరు తీసుకుంటారో దిక్కుతోచక సన్నజనంతోపాటు మధ్యతరగతి కుటుంబాలు కూడా కొట్టుమిట్టాడుతున్నాయి. పోని ఉత్పత్తి చేస్తున్న రైతులకు గిట్టుబాటు ధర వస్తున్నదంటే అదీ లేదు. అక్కడ పెట్టుబడులు పెరుగుతున్నాయి. పండించిన పంటలకు ధరలు తగ్గిపోతున్నాయి. గిట్టుబాటు ధరలురాక అన్నదాతలు అల్లాడిపోతున్నారు. రైతుల వద్ద పంటలు ఉన్నప్పుడు వాటి ధరలు పాతాళాన్ని తాకుతున్నాయి. వారి వద్ద నుంచి ప్రైవేట్ వ్యక్తుల గోదాముల్లోకి చేరుకోగానే అందుకోలేనంతగా ఆకాశానికి పెరిగిపోతున్నాయి. ఇదేదో ఇప్పుడు వచ్చిందని చెప్పడం లేదు. ఎప్పటి నుంచో జరుగుతున్నది. రాను రాను పెరిగిపోతున్నది. ఈ విషయాలన్నీ పాలకులకు తెలియనివి కావు. కొందరు దళారులు కమిషన్ల రూపంలో కోట్లాది రూపాయలు భోంచేస్తున్నారు. చట్టప్రకారం లైసెన్సులు పొందినా నిబంధనలను అతిక్రమించి అటు రైతులను ఇటు వినియోగదారులను దోపిడీ చేస్తున్నారు. ఇలా దోపిడీకి గురికాకుండా నివారించి రైతులకు గిట్టుబాటు ధర ఇప్పించి అటు వినియోగదారులకు సరైన ధరలకు నిత్యావసర వస్తువులను అందించడంలో కీలక పాత్ర వహించాల్సిన మార్కెట్ కమిటీలు ఇటు రైతులకు అటు వినియోగదారులకు భక్షక కంపెనీలుగా రూపాంతరం చెందాయనే ఆరోపణలను తోసిపుచ్చలేం. దళారులను అదుపు చేయలేకపోగా కొన్ని ప్రాంతాల్లో వారితోనే కుమ్మక్కైపోతున్నారు.ఇందుకు ప్రధాన కారణం ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యం అంటూ వేదికలెక్కి అరిచే పెద్దలే మార్కెట్ కమిటీల విషయంలో ఇదే ప్రజాస్వామ్యాన్ని భూస్థాపితం చేశారు. నామినేషన్‌పద్ధతి ఎప్పుడు ఎవరు ప్రవేశపెట్టారో కానీ ఈ మార్కెట్ కమిటీలు రైతుల పాలిట శాపాలుగా పరిణమించాయి. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నిక కావాల్సిన రైతు ప్రతినిధికి బదులు నేతల బంధుమిత్రులకు, తమ అనుచరులను ఈ కమిటీల్లో నియమించుకుంటున్నారు. మార్కెట్ కమిటీలు రాజకీయ పునరావాస కేంద్రాలుగా రూపాంతరం చెందాయి. ఇందులో ప్రజలచే తిరస్కరించబడినవారు, ఎన్నికల్లో పోటీ చేసేసత్తా లేనివారు, ప్రజాసేవ అంటే ఏమిటో తెలియని వారిని సైతం ఈ కమిటీల్లో చొప్పిస్తున్నారు. పాలకుల దయాదాక్షిణ్యాల మీద ఎంపికైన పాలకమండళ్ల ఉనికి నామమాత్రమే కాదు కొన్ని ప్రాంతాల్లో దళారులతో కుమ్మక్కైపోతున్నారు. రైతుల నుంచి వచ్చే సరుకుల ధరలను నియంత్రిస్తున్నారు. అవసరం అనుకుంటే పోటీగా ఇతర ప్రాంతాల నుంచి సరుకులను తెప్పించి స్థానిక రైతులను దెబ్బతీస్తున్నారు. టమోటనే తీసుకుందాం. గతంలో ఎన్నడూలేని విధంగా కిలో రెండువందల రూపాయలకుపైగా ధర పెరిగింది. రెండు,మూడు నెలల క్రితం వరకు యాభై నుంచి డెబ్బై రూపాయల వరకు ఉండేది. రైతులకు ఆశాజనకంగా ఉండడంతో టమోట సాగువైపు మొగ్గుచూపారు. కానీ వారి పంటలు వచ్చేసరికి పొరుగు రాష్ట్రాల నుంచి లారీల కొద్దీ టమోటాలు తెప్పించి పదిరూపాయలకు కిలో అమ్మడం ప్రారంభించారు. ఇది కేవలం రైతులను దెబ్బతీసే కుట్రలో భాగమనే ఆరోపణలు కూడావచ్చాయి.ఒక దశలో కిలో రూపాయివరకు వచ్చేసింది. పంట పెట్టుబడి సంగతి దేవుడెరుగు. కనీసం కోసిన కూళ్లు, రవాణా ఖర్చులు కూడా ఎల్లక రైతులు ట్రాక్టర్లకొద్దీ టమోటాలను రోడ్లపై పోశారు. ఆ నష్టాలను భరించలేక రైతులు టమోట సాగును తగ్గించుకున్నారు. మళ్లీ ఇప్పుడు ఒక్కసారిగా రెండు వందలకుపైగా చేరుకున్నది. టమోటసాగు మళ్లీ ఊపందుకుంది. మరో నెలరోజుల్లో రైతుల టమోట పంట మార్కెట్లోకి వచ్చే అవకాశం ఉంది.ఆ పంట వచ్చేసరికి ఏ ఇరవై,ముప్పై రూపాయలకు చేరుకుంటుందోననే అంచనాలు వెలువడుతున్నాయి. ఈ భాగోతమంతా బహిరంగంగా జరుగుతున్నా అటు రైతులు, ఇటు ప్రజలు అల్లాడుతున్నా అధికార యంత్రాంగం సమీక్షలు, సమావేశాలతో కాలం గడుపుతున్నారే తప్పఏమీ చేయలేకపోతున్నారు. ఒక్క విషయం మాత్రం వాస్తవం. అదుపు లేకుండా పెరిగిపోతున్న ఈ ధరలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. బడుగు, పేదవర్గాలే కాదు మధ్యతరగతి ప్రజలు అల్లాడిపోతున్నారు. పరిమితిలేని ఆదాయం గల వారి గురించిచింతలేదుకానీ రెక్కాడితే కానీ డొక్కాడని ప్రజలు, నెలసరి జీతగాళ్లు, పరిమితి ఆదాయం గలవారి పరిస్థితి అయోమయంగా తయారైంది. రానురాను ఈ వర్గాల్లో అసంతృప్తి పెరిగిపోతున్నది. ఈ ధరల పెరుగుదల సమస్యను ఇలాగే నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో పాలకులు భారీ మూల్యం చెల్లించక తప్పదు.

ఆశ ఉత్తర ధృవం, విధి దక్షిణ ధృవం
ఈ రెండింటి మధ్య ఎగిరిపడే
ప్రహసనమే మానవుడు.



బాలగంగాధర్ తిలక్

ప్రపంచంలో అనేక
అద్భుతాలున్నాయి. కాని మనిషి
కన్నా అద్భుతమైనది ఏమీలేదు.



సాఫోక్లిన్

## ప్రజావాక్కు



### రైతు మెచ్చే పాలన కావాలి

రైతుగా జన్మించినందుకు గర్వపడుతున్నాను అని ప్రజలు అనుకునే స్థాయిలో ఆయాప్రభుత్వాలు ఒక మంచి సుపరిపాలనను అన్నదాతలకు అందించాలి. ఈ దేశానికి, ఈ ప్రపంచానికి తన కష్టార్జితంతో ఎలాంటి మోసాలకు పాల్పడకుండా, నీతి నిజాయితీలతో పట్టెడు అన్నం పెట్టే రైతన్న మన దృష్టిలో నిజమైన పోరాటయోధుడు,ఆత్మాభిమానం గలవాడు. ఎన్ని కష్టనష్టాలూ,ఆటుపోట్లు ఎదురైనా దీటుగా ఎదుర్కొంటాడు.కానీ దేహీ అంటూ ఇతరుల ముందుచేయిచాచడు. తలవంచడు. చివరకు ఎటుపాలుపోనివరిస్థితుల్లో భూమితల్లి తనకు భారమైనప్పుడు ప్రాణత్యాగానికైనా సిద్ధమే గాని అవమాన భారాన్ని మాత్రం ఎలాంటి పరిస్థితుల్లో సహించడు. ఒక విధంగా చెప్పాలంటే రైతు అనేవారు ఈ దేశానికి వెన్నెముక లాంటి వారు. రైతు లేనిదే ఏ రాజ్యం, దేశం మనుగడ సాగించలేదు. రైతు మంచి పాడిపంటలతో పది కాలాలపాటు సుభిక్షంగా ఉంటేనే ఏ దేశమైన, రాష్ట్రమైన, సుఖ, సంతోషాలతో వర్ధిల్లుతుంది.

-బి.మధుపాళి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### వికలాంగులకు రిజర్వేషన్లు కల్పించాలి

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన దళిత బంధు, గృహలక్ష్మి, సంక్షేమ పథకాలలో దళిత వికలాంగులకు రిజర్వేషన్ ప్రకారంగా ప్రతి వంద నియామకాలలో ఐదు శాతం వికలాంగులు, వారి కుటుంబాలు లబ్ధి పొందే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేసే విధంగా ఆదేశాలు జారీ చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

### బెట్టింగ్ మత్తులో యువత

క్రికెట్ క్రీడలో అసామాన్యమయిన క్రీడాకారులను గుర్తించి దేశానికి అందించడమే కాకుండా వారిలోని నైపుణ్యానికి పదును పెట్టి వారి ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచిందని చెప్పడంలో అతిశయోక్తిలేదు. అయితే ఇది నాణానికి ఒకవైపు మాత్రమే. ఫ్రాంచైజ్‌ల తరపున ఆడుతున్న కొంతమంది ఆటగాళ్ల కొన్ని సందర్భాల్లో గెలుపుకోసం ఆరాటంలోఒకరిపై ఒకరు రాగద్వేషాలను ప్రదర్శిస్తూ తమ మధ్య దూరాన్ని పెంచుకుంటున్నారు. దేశం కోసం కలసికట్టుగా ఆడే అంతర్జాతీయ మ్యాచ్‌లలో ఈ పరిస్థితి కొనసాగితే చాలా ప్రమాదం. అంతేకాకుండా మితిమీరిన క్రికెట్ ఆడడం వలన క్రీడాకారులు ఫిట్నెస్ కోల్పోయే ప్రమాదం లేకపోలేదు. ఈ అంశాలను ప్రభుత్వం పరిశీలించవలసిన అవసరం ఉన్నది.

-రత్నాల ప్రకాశరావు, విశాఖపట్నం

### ఫీజుల దందా

కార్పొరేట్ స్కూళ్లలో ఫీజుల దందా శృతిమించి రాగాన పడుతోంది. సాధారణ ఫీజులతోపాటు విహార యాత్రలు, ప్రాజెక్ట్ వర్కులు, కంప్యూటర్ కోర్సుల పేరిట ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నారు. అయితే ఫీజులు ఒకపక్క పెరుగుతుంటే మరొకపక్క విద్యార్థులపై అనవసరపు ఒత్తిడిని ఈ విద్యా సంస్థలు మోపుతున్నాయి.ఫీజుబారెడు, చదువుమూరెడు, హోంవర్కు బండెడు అన్న చందాన నేటి చదువులు సాగుతున్నాయి. ఎంత ఎక్కువ ఫీజు వసూలు చేస్తే, ఎంత ఎక్కువ హోంవర్క్ ఇస్తే అంత ఆ స్కూల్ అత్యుత్తమైనదన్న సిద్ధాంతం నేడు కొనసాగుతోంది. ఫలితంగా ఆభారం విద్యార్థులపై పడుతోంది. విద్యావిధానం మార్పు పేరుతో హద్దుమీరిన హోంవర్క్ నేడు విద్యార్థుల పాలిట శాపంగా మారింది. ఈ హోంవర్క్ కారణంగా విద్యార్థులు మానసిక ఆందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వకేంద్రీయ విద్యాలయాల్లో బయట పాఠశాలలకన్నా విద్యార్థులకు బోధన భిన్నంగా సాగుతూ కేవలం రెండు రోజులు మాత్రమే విద్యార్థులకు హోంవర్కు ఉంటుంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఎస్సీ,ఎస్టీ చట్టాలు

భారత రాజ్యాంగంలోని ఎస్సీ,ఎస్టీ చట్టాలపై పోలీసుశాఖ ఆధ్వర్యంలో ప్రతి నియోజకవర్గంలో మండలకేంద్రాలలో ఎస్సీ,ఎస్టీ ఉన్నత విద్యావంతుల,రచయితల,సామాజిక కార్యకర్తల, దళిత సంఘాల ఆధ్వర్యంలోఎస్సీ,ఎస్టీ చట్టాలపై అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలి. ఎస్సీ,ఎస్టీ అభివృద్ధి కమిటీలను, అట్రాసిటీ నూతన కమిటీలను ఏర్పాటుచేయాలి. వివిధ యూనివర్సిటీలలో డాక్టరేట్ పట్టాపొందిన ఎస్సీఎస్టీ విద్యావంతులను సన్మానించాలి. ఇది ప్రతి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించాలి.

-రాపాక రవీందర్, జనగాం

### హోటళ్లలో నాణ్యతాలోపం

రాష్ట్రంలో చాలా హోటళ్లలో నాణ్యత ఉండటం లేదు. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఆహార పదార్థాల నాణ్యత ఉండేలా చూడాల్సిన అధికారులు నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నారు. పట్టించుకునే నాథుడే లేడనే ధీమాతో హోటల్ యాజమాన్యం యధావిధిగా నాణ్యత పాటించడం లేదు.ప్రభుత్వ నియమం ప్రకారం హోటల్‌యజమానులు వారుఅందించే ఉత్పత్తులుసేవ, మెనూ, ధర ట్యాగ్‌ను పోస్ట్ చేయాలి. అయినప్పటికీ ఇది సక్రమంగా అమలు చేయబడటం లేదు.చాలా మంది ప్రయాణికులు గత్యంతరం లేక హోటళ్లకు వెళుతున్నారు.

-పి.శివసాయి, నల్గొండజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సాంకేతిక నైపుణ్యాలే యువత భవితకు అస్త్రాలు!

**మహిళా విద్యావంతుల్లో ఆధునిక టెక్నాలజీకి సంబంధించిన నైపుణ్యాలు, పటిష్టమైన శిక్షణలు, ఔత్సాహిక వ్యాపారవేత్తలకు మార్కెట్ అనుసంధానం చేయడం, స్టార్టప్‌లకు బాసటగా నిలవడం జరగాలి. కార్పొరేట్, పారిశ్రామిక రంగాలు ఆశిస్తున్న ఆధునిక నైపుణ్యాలకు విశ్వవిద్యాలయాలు బోధిస్తున్న నైపుణ్యాలకు చాలా వ్యత్యాసాలు ఉన్నాయని, వీటి మధ్య గ్యాప్‌ను తగ్గిస్తేనే అధిక శాతం భారతీయ నైపుణ్య యువతకు అర్హతకు తగిన ఉద్యోగాలు దొరుకుతాయని విశ్లేషణలు వివరిస్తున్నాయి. ఈ విషయంలో మన ఉన్నత విద్యాసంస్థలు శ్రద్ధ వహించి అత్యాధునిక అవసర నైపుణ్యాలను బోధిస్తూ యువ భారతాన్ని ప్రపంచ వేదికపై నిలపాలని కోరుతున్నారు.**

డా.బుర్ర మధుసూదన్ రెడ్డి

ఇటీవల మెర్సర్స్ అండ్ మెటిల్ సంస్థ విడుదల చేసిన భారతీయ గ్రాడ్యుయేట్స్ నైపుణ్య సూచిక (ఇండియాస్ గ్రాడ్యుయేట్స్ స్కిల్ ఇండెక్స్) 2033 నివేదికతోపాటు వీబాక్స్ విడుదల చేసిన 'ఇండియా స్కిల్ రిపోర్ట్ -2023 నివేదిక కూడా పలు ఆశాజనక యువనైపుణ్య సామర్థ్య అంశాలకు సంబంధించిన ఆసక్తికర అధ్యయన ఫలితాలను వెల్లడించాయి. భారతీయ గ్రాడ్యుయేట్ యువతలో 45 శాతం మందికి ఆధునిక ఉద్యోగ సాధన నైపుణ్యాలు ఉన్నాయని తాజా నివేదిక స్పష్టం చేస్తున్నది. మెర్సర్స్ సంస్థ నిర్వహించిన అధ్యయనంలో 2,500 క్యాంపస్‌లు, 4,40,000 గ్రాడ్యుయేట్ యువత అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నారు. నాన్-టెక్నికల్ రంగాల్లో 53 శాతం ,టెక్నికల్ రంగాల్లో 44 శాతం మంది యువతకు ఉద్యోగ సాధన నైపుణ్యాలు ఉన్నట్లు తేలింది. భారతీయ గ్రాడ్యుయేట్స్‌లో 48 శాతం యువత ఏఐ (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్) ఎంఎల్ (మెషిన్ లెర్నింగ్) రంగాల్లో ఉద్యోగాలు పొందగల నైపుణ్యాలను సొంతం చేసుకున్నట్లు నివేదిక స్పష్టం చేస్తున్నది. బ్యాకెండ్ డెవలప్‌మెంట్, డాటా సైన్స్, డాటా అనాలిసిస్, క్యూఏ ఆటోమేషన్ రంగాల్లో కూడా 39శాతం యువత నైపుణ్య అర్హతలు కలిగి ఉన్నట్లు తేలింది. అప్లైడ్ మ్యాథమెటిక్స్ రంగ యువతలో అత్యధికంగా 72 శాతం యువత ఆధునిక నైపుణ్యాలను కలిగి ఉద్యోగాలు పొందగలుగుతున్నట్లు స్పష్టం అవుతున్నది. డాటా సైన్స్, మైఎస్‌క్యూఎల్ యువతకు 57 శాతం, ఒరకిల్ ఎస్‌క్యూఎల్ రంగాల యువతకు 54 శాతం, ఎంఎస్ ఆఫీస్‌లో 61 శాతం, అకౌంటింగ్‌లో 60 శాతం, న్యూమారికల్ ఎబిలిటీలో 57 శాతం యువత ఉద్యోగాలు పొందగలుగుతున్నారని వివరించబడిఇంది. యూత్ డెవలపర్స్‌కు 36 శాతం, సాఫ్ట్‌వేర్ టెస్టింగ్ రంగంలో 42 శాతం, ఫ్రంట్ ఎండ్ డెవలపర్స్‌కు 40 శాతం, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ యువతకు కనిష్టంగా 23 శాతం మంది ఉద్యోగాలు పొందగలుగుతున్నారు. నాన్ టెక్నికల్ రంగాల్లో ఫైనాన్సియల్ అనలిస్టులకు 45 శాతం,హుమర్ రిసోర్స్ అసోసియేట్స్‌కు 44 శాతం, బిజినెస్ అనలిస్టులకు 45 శాతం ఉద్యోగాలు పొందగలిగిన నైపుణ్యాలు ఉన్నాయని పేర్కొనబడింది. ఉద్యోగ క్షేత్రాలకు అవసరమైన సమస్యల పరిష్కార నైపుణ్యాలు, సృజనశీల నైపుణ్యాలు నేటి గ్రాడ్యుయేట్ యువతలో గణనీయంగా పెరగడం గమనించారు. భారతీయ కళాశాలలో విద్యనాణ్యత, బోధన, నైపుణ్యవికాస విధానాలను బట్టి టైయర్-1, టైయర్ -2, టైయర్-3 అనబడే మూడు రకాల కళాశాలలుగా విభజించారు. ఉన్నత ప్రమాణాలు కలిగిన టైయర్-1 కళాశాలల యువతలో 46 శాతం, టైయర్-2 కళాశాలల యువతలో 44 శాతం, టైయర్-3 కళాశాలల యువతలో 43 శాతం మంది ఉద్యోగాలు పొందగలుగుతున్నట్లు తేలింది. టెక్నికల్ స్కిల్స్‌తో పోల్చితే నాన్-టెక్నికల్ స్కిల్స్ పొందడంలో యువత ముందున్నారని కూడా తెలుస్తున్నది. ఇండియాస్ గ్రాడ్యుయేట్స్ స్కిల్స్ ఇండెక్స్-2023 ప్రకారం యూపీ, మహారాష్ట్ర, ఢిల్లీ ప్రాంతాల్లో యువతకు నైపుణ్యాలు అధికంగా ఉన్నాయని పేర్కొనబడింది. బిటెక్, ఎంబిఏ, బికామ్ కోర్సులకు



ఉద్యోగ సాధన సులభంగా జరుగుతున్నట్లు తేలింది. అంతేకాకుండా ముంబయి, లక్నో, మంగళూరు నగరాల్లో యువతకు ఉద్యోగ సాధన నైపుణ్యాలు మెండుగా ఉండడం గమనించారు. ఇతర భారతీయ మహానగరాలతో పోల్చితే బెంగళూరు, మంగుళూరు, ఢిల్లీ, చెన్నై మహానగరాల్లో ఉద్యోగాలకు యువత ప్రాధాన్యం ఇస్తున్నారని విశ్లేషించబడింది. 2023-2030 మధ్యకాలంలో రిటైల్, పునరుత్పాదక శక్తి రంగాలు అధిక ప్రాధాన్యాలను పొందుతాయని తేలింది. జీరో కార్బన్ ఎమిషన్, అధికశక్తి తలసరి వినియోగాలు పెరుగుట వలన దేశ సుస్థిరాభివృద్ధి, ఇన్‌క్లూజివ్ గ్రోత్‌లను దృష్టిలో పెట్టుకొని భారీ పెట్టుబడులు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం/ నైపుణ్యాలు కలిగిన యువతకు ఎక్కువ ఉద్యోగ అవకాశాలు కల్పించబడుతున్నాయి. 2030 నాటికి రిటైల్ మార్కెట్ రంగంలో 1.5 బిలియన్ డాలర్ల పెట్టుబడులు,25 మిలియన్ల కొత్త ఉద్యోగాలు కావలసి వస్తుందని అంచనా. మాన్యుఫ్యాక్చరింగ్ రంగంలో 27.3 మిలియన్లు, వ్యవసాయేతర రంగాల్లో 90 మిలియన్లు, హెల్త్‌రంగంలో 12 మిలియన్ల నూతన ఉద్యోగాలు కల్పించబడుతున్నాయి. సిఐఐ, ఎఐసిటిఈ, ఎకనమిక్ టైమ్స్ లాంటి ప్రముఖ సంస్థల సహకారంతో చేసిన వీబాక్స్ అధ్యయనంలో కూడా భారతీయ నైపుణ్య నివేదిక 2023 పేరున విడుదలైన నివేదిక ప్రకారం గత యేడాది 46.2 శాతం యువత ఉద్యోగాలు పొందితే, ఈ యేడాది 50.3 శాతం నైపుణ్యయువత ఉద్యోగాలకు ఎంపిక అవుతున్నట్లు ఆశాజనక అంశాలను వెల్లడించింది. మహిళా యువ విద్యావేత్తల్లో 52.8 శాతం, పురుషుల్లో 47.2 శాతం ఉద్యోగ సాధన నైపుణ్యాలను సొంతం చేసుకున్నట్లు తెలుస్తున్నది. 2047 నాటికి శతవసంతాల స్వతంత్ర భారత ఉత్సవాల వరకు భారతం ప్రపంచానికే నైపుణ్య దారిదీపం కావాలని, ఆ దిశలో ఉన్నత విద్యాసంస్థలు తమ బోధన, శిక్షణాంశాలకు పదును పెట్టాలని కోరుకుందాం. ఇండియా స్కిల్ రిపోర్టు -2023 వెల్లడించిన నివేదికలో భారతీయ గ్రాడ్యుయేట్లలో ఉద్యోగ సాధన నైపుణ్యాల్లో సానుకూల అభివృద్ధి సాధించాయని, మహిళల ఉద్యోగ సాధనలో 52.8 శాతం,పురుషుల్లో 47.2 శాతం సఫలం అవుతున్నారని తేలింది. ఇదే క్రమంలో నైపుణ్య యువత నిర్మించబడినప్పుడు 2030 నాటికి భారత ఆర్థిక వ్యవస్థ గణనీయ వృద్ధి రేటును నమోదు చేసుకొంటుందని వివరించబడింది. మహిళా విద్యావంతుల్లో ఆధునిక టెక్నాలజీకి సంబంధించిన నైపుణ్యాలు, పటిష్టమైన శిక్షణలు, ఔత్సాహిక వ్యాపారవేత్తలకు మార్కెట్ అనుసంధానం చేయడం, స్టార్టప్‌లకు బాసటగా నిలవడం జరగాలి. కార్పొరేట్, పారిశ్రామిక రంగాలు ఆశిస్తున్న ఆధునిక నైపుణ్యాలకు విశ్వవిద్యాలయాలు బోధిస్తున్న నైపుణ్యాలకు చాలా వ్యత్యాసాలు ఉన్నాయని, వీటి మధ్య గ్యాప్‌ను తగ్గిస్తేనే అధిక శాతం భారతీయ నైపుణ్య యువతకు అర్హతకు తగిన ఉద్యోగాలు దొరుకుతాయని విశ్లేషణలు వివరిస్తున్నాయి. ఈ విషయంలో మన ఉన్నత విద్యాసంస్థలు శ్రద్ధ వహించి అత్యాధునిక అవసర నైపుణ్యాలను బోధిస్తూ యువ భారతాన్ని ప్రపంచ వేదికపై నిలపాలని కోరుతున్నారు. టెక్నికల్/నాక్ టెక్నికల్ నైపుణ్యాలను నేర్పకుండా ప్రదానం చేసే డిగ్రీ, పీజీ, పిహెచ్‌డి పట్టాలు నిష్ప్రయోజనం అని మన అనుభవాలు స్పష్టం చేస్తున్నాయి. టైయర్-2, టైయర్-3 కళాశాలల యువతలో కూడా నైపుణ్యాలను పెంచుతూ అన్నింటినీ టైయర్-1 కళాశాలలుగా మార్చడానికి పటిష్టమైన ప్రణాళికలు వేస్తూ అంకితభావంతో అమలులోకి తేవాలని నేటి భారత యువ సమాజం కోరుకుంటున్నది. ●

# ప్రభుత్వ ఉద్యోగులుగా మారిన ఆర్టీసీ కార్మికులు

లకావత్ చిరంజీవి నాయక్

తెలంగాణ రాష్ట్ర రవాణా సంస్థ ఆర్టీసీ కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్ శుభవార్త చెప్పగానే కార్మికులు ఆనందోత్సవాలు, సంబరాలు చేసుకున్నారు. నిత్యం ప్రజలతో మమేకమయ్యే ఆర్టీసీ కార్మికులకు ముఖ్యమంత్రి కెసిఆర్ ఉద్యోగ భద్రత కల్పించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన మొట్టమొదటి తెలంగాణ రాష్ట్ర రవాణా సంస్థ ఆర్టీసీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ సర్కారు నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మక నిర్ణయం. తెలంగాణ ఆవిర్భావం తర్వాత ఆర్టీసీ నష్టాలను పూడ్చుకుంటూ క్రమంగా లాభాల్లోకి తెచ్చే క్రమంలో కరోనా వల్ల ఇబ్బందులు ఎదురయ్యాయి. అయినా కెసిఆర్ వెనుకడుగు వేయలేదు. వేలాది మంది ఉద్యోగుల జీవితాలతో ముడిపడి ఉన్నందున ఆర్టీసీని ఆదుకోవాలని కెసిఆర్ నిర్ణయించారు. లక్షలాది మంది ప్రజలను వారి గమ్యస్థానాలకు చేరుస్తూ జనాల హృదయాల్లో ఆత్మీయ చిరునామాగా నిలిచిన ఆర్టీసీకి అండదండలు అందించారు. తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమంలో ఆర్టీసీ కుటుంబాలు ఎన్ని ఇబ్బందులు పడినా ఉద్యమానికి ఊపిరులుదారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇవ్వని విధంగా ఆర్టీసీ ఉద్యోగులకు 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చి వేతనాలు పెంచారు. ఇతరత్రా సదుపాయాలు కల్పించారు. ఆర్టీసీ మనుగడకు వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించి భరోసా కల్పించారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీని లాభాల్లోకి తీసుకురావడం చిన్న విషయం కాకున్నా కార్మికుల సంక్షేమం కోసం ఏ చిన్న అవకాశం వచ్చినా వదులుకోకుండా ఆర్టీసీకి పునర్వైభవం తీసుకువచ్చేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకున్నది. ఆర్టీసీ సంస్థ, ఉద్యోగుల బాగోగుల పట్ల కెసిఆర్ ఒక నిబద్ధతతో వ్యవహరించారు. ప్రయాణికులను పలు ఆఫర్లతో ఆకట్టుకోవడంతోపాటు మారుమూల గ్రామాలకు కూడా ఆర్టీసీ సేవలు అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఆర్టీసీ ప్రయాణమే సురక్షితమని ప్రచారం చేయడం ద్వారా ప్రయాణికులను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. కొత్త బస్సులను ప్రవేశపెట్టి ప్రయాణికులకు మరింత సుఖవం



తమైన ప్రయాణాన్ని అందిస్తున్నారు. దీంతో ప్రయాణికులకు ఆర్టీసీ పట్ల మరింత నమ్మకం పెరిగింది. ఆర్టీసీలో ప్రస్తుతం 9200 బస్సులున్నాయి. అందులో 2800 అద్దె బస్సులు. కొత్తగా ఏర్పడిన జిల్లా కేంద్రాల్లో ఆధునిక సౌకర్యాలతో బస్టాండ్‌లు, నూతన బస్‌డిపోలు నిర్మించడం ద్వారా ప్రయాణికులకు ఆర్టీసీ మరింత చేరువైంది. అలాంటి ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయడం ద్వారా ఉద్యోగులకు పూర్తిస్థాయిలోభరోసా ఇచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో కెసిఆర్ రవాణాశాఖ మంత్రిగా పని చేసిన సమయంలో ఉద్యోగుల సమస్యలను ప్రత్యక్షంగా చూశారు. తెలంగాణ వచ్చాక ఆర్టీసీ స్థితిగతులను పూర్తిగా అధ్యయనం చేసి సంస్థను ఒక తోవలోపెట్టి ఉద్యోగులకు పూర్తి భరోసా ఇచ్చారు. చాలా క్లిష్టమైన పరిస్థితుల్లో ఉన్న సంస్థను నిలబెట్టి ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించారు.కార్మికులు అనే పదాన్ని తీసివేసి ఉద్యోగులుగా వారిగౌరవాన్ని మరింత పెంచారు.కరోనా సమయంలో కూడా ఆర్టీసీని ఆదుకున్నారు. ఇప్పుడు ఏకంగా ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారు. రాష్ట్ర ఉద్యమ సమ్మె సమయంలో కెసిఆర్ పిలుపు ఇస్తే బస్సులు రోడ్డు మీదకు రాలేదు. ఉద్యమంలో ఆర్టీసీ కార్మికులు ముందు వరసలో ఉండేవారు. ఏ ఒక్కబస్సు కూడా కదలలేదు. సమైక్య రాష్ట్రంలో అరకొర జీతాలతో నెట్టుకొచ్చిన ఆర్టీసీ కార్మి కులకు ఇది తీపి కబురని చెప్పొచ్చు. ఆర్టీసీ సంస్థలో 43,373 మంది కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులుగామారుస్తూ విధివిధానాలను రూపొందించాలని ఒక కమిటీ ఏర్పాటుచేశారు. కానీ నాలుగేళ్ల క్రితం కార్మికులు ఈ డిమాండ్ లేవనెత్తినప్పుడే తెలంగాణ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకొని ఉంటే 47 రోజులపాటు సమ్మె చేయాల్సిన అవసరం ఉండేది కాదు. సుమారు 50 మందికిపైగా కార్మికులు ప్రాణాలు పోకుండా దక్కేవి. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ సిఎం కెసిఆర్ నిర్ణయం తీసుకోవడం ఆనందంగా ఆశ్చర్యంగా ఉంది. ప్రతిపక్షాలు కొన్ని యూనియన్లు ఆర్టీసీని ప్రైవేట్‌పరం చేస్తారని, ఆస్తులు అమ్మేస్తారని ప్రచారం చేశారు.వారి ప్రచారాన్ని పటాపంచలు చేస్తూ సంస్థను ప్రభుత్వపరం చేస్తూ కెసిఆర్ నిర్ణయం తీసుకున్నారు. కార్పొరేషన్ వల్ల ఎన్నో కష్టాలు పడ్డాం, ఈ నిర్ణయం వల్ల మా కష్టాలు తీరాయని కార్మికుల కుటుంబ సభ్యులు, కార్మికులు ఆనందపడ్డారు. గతంలో ఉన్న ఏ నాయకుడు తీసుకోలేని నిర్ణయం కెసిఆర్ తీసుకోవడం అభినందనీయం. ఈ నిర్ణయంతో వేలాది మంది ఉద్యోగులకు దారి చూపి చరిత్రలో నిలిచిపోయారు. ●

# మణిపూర్ కల్లోలానికి అంతం లేదా?

డాక్టర్ సంగని మల్లేశ్వర్

దేశంలో ఏదో ఒకచోట ఏదో ఒక ఆరనిచిచ్చు రగులుకుంటూనే ఉండాలని భావించే వారు పాకిస్థాన్, కాశ్మీర్ సమస్యలతో ఇక లాభం లేదని ఆదివాసీల చిచ్చు రగిలిస్తున్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని తామే అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కూడా హింసను రెచ్చగొడుతున్నారు. మే నెలలో మణిపూర్ మైదాన ప్రాంతంలో మెజారిటీగా ఉండే మైతి జాతికి ఆదివాసీ హోదా కల్పిస్తామన్న హామీ ఇచ్చివారికి, అడవి ప్రాంతాలలో ఉండే కుకీ, నాగా జాతి ఆదివాసీల మధ్య వైష్యమాలను రెచ్చగొట్టారు. అప్పటి నుంచి మణిపూర్‌ని ఆరని జ్వాలలా మండిస్తూనే ఉన్నారు. అక్కడున్న తెగల మధ్య విద్వేషపూరిత ఘర్షణలను పెంచి పోషిస్తున్నారు. భారత రాజ్యాంగంలోని 371 సి, మణిపూర్ భూసంస్కరణల చట్టం 1960లోని సెక్షన్ 158 ప్రకారం గిరిజనులకే చెందుతాయని, మైతీలతోపాటు గిరిజనేతరులకు బదలీ చేయకూడదనే సింగిల్ పాయింట్ అజెండాతో కుకీ తెగ వ్యతిరేకిస్తూ వస్తోంది. మరోవైపు బ్రిటిష్ ప్రభుత్వం 1901 గిరిజనులుగా గుర్తించింది. తిరిగి 1931లో హిందూ గిరిజనులుగా గుర్తించారు. కానీ 1950 నుంచి వాళ్లను గిరిజనులుగా పరిగణించడం లేదు. ఇదే అంశంపై మణిపూర్ హైకోర్టును ఆశ్రయించగా మైతీలను గిరిజనుల్లో చేర్చే అంశాన్ని నాలుగు వారాల్లోగా పరిశీలించాలని, కేంద్రానికి ప్రతిపాదనలు పంపాలని హైకోర్టు ఆదేశించింది. గొడవలకు కారణం అయింది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఇలాగే వుంటే ఈ ఘటనను సుమోటోగా తీసుకుంటామని సుప్రీం కోర్టు తీవ్రంగా వ్యాఖ్యానించింది. గిరిజన బిడ్డలపై జరుగుతున్న అఘాయిత్యాలపై ఆదివాసీ మహిళగా రాష్ట్రపతిగారు మాత్రంఇంకా స్పందించకపోవడం గమనార్హం. మణిపూర్‌లో మహిళలపై సాగుతున్న అఘాయిత్యాలు ఈ ఘటనతో వెలుగులోకి వచ్చాయి. ఈ ఘటనలో ఆ మహిళలపై సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారు. ఆ మహిళల కుటుంబ సభ్యులను హత్యలు చేసినట్లుగా కూడా వార్తలొస్తున్నాయి. భయభ్రాంతులకు గురి చేయడానికి తీసిన వీడియో వెలుగులోకి రాకుండా బాహ్యప్రపంచానికి తెలియకుండా ఇంటర్నెట్, సౌకర్యం తొలగించి జాగ్రత్తలు పడ్డారు. సరిగ్గా రెండు నెలల తర్వాత జుగుప్సాకరమైన అమానవీయమైన సంఘటన వెలుగులోకి వచ్చింది. అందులో కార్గిల్ యుద్ధ సమయంలో ముందు వరుసలో ఉండి పోరాటం చేసినా నా భార్యను రక్షించుకోలేకపోయాయని సైనికుడు ఆర్తనాదాలు అందరిని కలిచివేసింది. రోజుకో మారణహోమం చూస్తుంటే హత్యలు, మానభంగాలు, ఇళ్లకు నిప్పుతో అల్లరిమూకల దుశ్చర్యలు మితిమీరడానికి డబుల్ ఇంజన్ సర్కార్ చేతగాని తనానికి పరాకాష్ఠ. డబుల్ ఇంజన్



సర్కార్‌తో రాష్ట్రాల అభివృద్ధి జరుగుతుందని ప్రభుత్వం పాలిస్తున్నా అన్ని రాష్ట్రాల్లో మతమౌఢ్యంపై ఊరేగుతున్నది. మణిపూర్ మారణకాండ మతమౌఢ్యం ప్రేరేపణ ప్రధాన కారణం అయింది. ఈ మారణహోమంపై ఇన్నాళ్ల స్పందించని ప్రధాని 79వ రోజు ఏం తెలియదన్నట్లుగా నిందితులు దొరికితే ఉరితీయాలంటున్నారు. రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్లు ఉంది. స్వాతంత్య్రం అంటే మహిళలకు అర్ధరాత్రి తిరిగే పరిస్థితి ఏమోకానీ, ఈ రోజుల్లో మహిళలు పట్టపగలు దౌర్జన్యంగా, నగ్నంగా ఊరేగించబడరో అప్పుడే మనకు స్వాతంత్య్రం వచ్చినట్లు అని భావించే పరిస్థితి కోసం ఎదురుచూడాల్సి వస్తుంది. మానవత్వం మంటగలిపే విధంగా మహిళలను నగ్నంగా ఊరేగిస్తున్న క్రమంలో ఒక మహిళ ఈ అమానుషానికి పోలీసులు కారణంగా భావించి పక్కన ఉన్న జవాన్ కర్రలాక్కొని ఆ క్రోశంతో వెంబడిస్తే దిగజారి వక్రీకరించి కుకీ జాతి గిరిజన జాతి మహిళలు నగ్నంగా పోలీసులను రెచ్చగొట్టినట్లు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు. మహిళలను నగ్నంగా ఊరేగించడం ఎంతటి హేయమైన చర్యను ఖండించకుండా భరతమాత తలదించుకునే విధంగా మహిళను పదేపదే చూపెడుతున్నారు. వాస్తవాలను వక్రీకరిస్తూ వాట్సాప్, ఫేస్‌బుక్‌లో అబద్ధపు వార్తలను వైరల్ చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ కనుసన్నుల్లో దర్యాప్తు సంస్థలు, మిల్ట్రీ బలగాలు, పాలనా యంత్రాంగాలు అన్నీ ప్రజల కోసం పనిచేయకుండా విద్వేషాలను రెచ్చగొట్టడానికి లొంగ దీసుకోవడానికి వాడుకుంటున్నారనే విమర్శ ఉంది. మణిపూర్‌లో మతాల మధ్య గొడవలకు ఆజ్యం పోసింది అక్కడి ప్రభుత్వమే. మైతీలకు ప్రభుత్వం దొంగచాటుగా ఆయుధాలు అందచేసింది. మిలిటరీ, పోలీసు బెటాలియన్స్‌ల ఆయుధగారాలను బార్ల తెరిచింది. అక్కడున్న సిబ్బందికి మైతీలు దోచుకునేలా వెసులుబాటు కల్పించాల్సిందిగా ఆదేశాలు వెళ్లాయనే విమర్శ ఉంది. అధికారిక లెక్కల ప్రకారం యాభైవేల తుపాకులు, బస్తాల కొద్దీ బుల్లెట్లు, గ్రానేడ్లు, అత్యాధునిక ఆయుధాలు మైతీల చేతుల్లోకి చేరాయి. ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించుకొని ఉంటే ఈ మారణహోమం మొదటి రెండు రోజుల్లోనే ఆగిపోయేవి. అమాయకుల మానప్రాణాలు క్షేమంగా ఉండేవి. డబుల్ ఇంజన్ చేతగాని తనం కారణంగా ఇప్పటివరకు 200 మందికి పైగా ప్రాణాలు కోల్పోవలసి వచ్చింది. పార్లమెంట్ ప్రారంభమైన నుంచి విపక్షాలు వరుసగా మణిపూర్ అంశంలో లోక్‌సభలో నిలదీసిన అధికార పార్టీ చర్చ చేయకుండా భీష్మించుకుని ప్రతిపక్షాలకు చర్చ జరపడం ఇష్టంలేదని ఎదురుదాడి చేస్తుంది. మణిపూర్‌శాంతి స్థాపనకు డబుల్ ఇంజన్ సర్కార్‌చిత్తశుద్ధి ఏ విధంగా ఉందో తేటతెల్లమవుతుంది. విపక్ష(ఇండియా)అధికార(ఎన్డీయే) పక్షాల పుణ్యమాని కలతచెంది స్పీకర్ సభకు రాలేదంటే అతిశ యోక్తికాదు. మణిపూర్‌లో జరిగిన అమానుష సంఘటనను అత్యంత క్రూరమైన, భయంకరమైన ఘటనగా అగ్రరాజ్యం అమెరికా అభివర్ణించింది. మణిపూర్ ప్రజల మధ్య జాతుల చిచ్చురగిలితే ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు ప్రవర్తించడమే కాకుండా ఇలాంటి సంఘటనలు కోకొల్లలు అంటూ చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా చేస్తున్నాయి. అక్కడి ప్రభుత్వం తన కర్తవ్యాన్ని సరిగ్గా నిర్వర్తించి ఉంటే ఈ రోజు మనం ఈ ఘోరాలను చూసి ఉండేవారం కాదని ప్రజాస్వామ్యవాదులు అభిప్రాయపడ్డారు. ●

# హవాయి ద్వీపంలో కార్చిచ్చు
## 36 మంది మృతి



**వాషింగ్టన్, ఆగస్టు 10:** హవాయి ద్వీపంలో భీకర కార్చిచ్చు వ్యాపించింది. లహైనా రిసార్టు నగరంలో భీభత్సం సృష్టించింది. ఈ విపత్తులో కనీసం 36 మంది ప్రాణాలు కోల్పోయినట్లు మౌయి కౌంటీ వెల్లడించింది. హరికేన్ ప్రభావంతో బలమైన గాలులు వీస్తున్నాయి. దీంతో కార్చిచ్చు వేగంగా వ్యాపిస్తోందని అధికారులు తెలిపారు. మంటల ధాటికి అనేక భవనాలు దెబ్బతిన్నాయి. కార్లు బూడిదయ్యాయి. వీధుల్లో దట్టమైన పొగ అలుముకుంది. నలువైపుల నుంచిమంటలు చుట్టుముట్టడంతో ఈ ద్వీపంలోని పశ్చిమ భాగానికి ఇతర ప్రాంతాలతో దాదాపు సంబంధాలు తెగిపోయాయి. 16 రోడ్లను మూసివేశారు. కేవలం ఒకే ఒక్క హైవే మాత్రమే అందుబాటులో ఉంది. దీంతో ఆ మార్గంలోనే వేలాది మందిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. పొగ, మంటల బారి నుంచి తప్పించుకునేందుకు కొందరు పసిఫిక్ సముద్రంలోకి దూకి పారిపోతున్నారు. ఇప్పటివరకు 217 భవనాలు ధ్వంసమవగా కనీసం 36 మంది మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. అనేక మంది గాయపడ్డారు. ఇంకా పలువురు కార్లు, భవనాల్లో చిక్కుకుని ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో మృతులసంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. మంటలను అదుపుచేసేందుకు సహాయక సిబ్బంది శ్రమిస్తున్నారు.

# ఈశాన్య భారత్‌ను ప్రపంచానికి అనుసంధానం చేసిన మోడీ
## అవిశ్వాసంపై చర్చలో కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా



**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** ప్రధానిమోడీ, ఎన్డీయే ప్రభుత్వంపై అవిశ్వాసం ప్రవేశపెట్టిన ఇండియా కూటమిపై కేంద్ర పౌరవిమానయాన మంత్రి జ్యోతిరాదిత్య సింధియా పార్లమెంటులో ధ్వజమెత్తారు. గురువారం అవిశ్వాసంపై జరిగిన చర్చలో అధికార పార్టీ తరఫున మాట్లాడుతూ ఎవరైతే అవిశ్వాసం ప్రవేశపెట్టారో వారికే ఈ ప్రతిపాదనపై విశ్వాసం లేదని ఎద్దేవాచేసారు. కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ప్రధానిమోడీపై చేసిన వ్యాఖ్యలపట్ల ఆయన మండిపడ్డారు. మణిపూర్ భారత్‌లో భాగం కాదని ప్రధాని భావిస్తారని రాహుల్ అన్నారని, ఈశాన్య భారతాన్ని ప్రపంచానికి అనుసంధానం చేసింది ప్రధాని మోదీ అని ఈశాన్యంతో ఆయనకు మంచి సంబంధాలున్నాయని భారత్‌ను చీల్చాలన్న సిద్ధాంతం మీదేనని మాటకుమాట సింధియా ఘాటుగా జవాబిచ్చారు. ఒకప్పుడు రాహుల్ గాంధీకి అత్యంత సన్నిహితుడిగా మెలిగిన సింధియా బిజెపిలో చేరి కేంద్ర మంత్రి అయిన సంగతి తెలిసిందే. తాను 20 ఏళ్లపాటు పార్లమెంటులో ఉన్నానని, ఇలాంటిపరిస్థితి ఎప్పుడూ చూడలేదన్నారు. 140 కోట్లమంది భారతీయుల మనస్సుల్లో నిలిచిన వ్యక్తిప్రధాని మోడీ అని ఆయన అన్నారు. ఈ వ్యాఖ్యలకు ప్రతిపక్షనేతలు 140 కోట్లమంది భారతీయులకు క్షమాపణలు చెప్పాలని, పార్లమెంటుకు కాదని సింధియా అన్నారు. ఈ అవిశ్వాసం మణిపూర్‌కోసం ప్రవేశపెట్టిందికాదని, ముందస్తు కుట్రతో వారి రాజకీయ లబ్ధికోసం ప్రవేశపెట్టినదని అన్నారు. పార్లమెంటు బయట ప్రధానిమోడీ ఇప్పటికే ప్రకటనచేసారని, విపక్షాలు మాత్రం ఆయన పార్లమెంటులో మాట్లాడాలని అనుచిత వైఖరితో ఉన్నారన్నారు. హోంమంత్రిఅమిత్‌షా ఇప్పటికే పార్లమెంటులో సుదీర్ఘ వివరణ ఇచ్చారని, కానీ ప్రతిపక్షం మాత్రం 17 రోజులుగా పార్లమెంటు సమావేశాలకు అంతరాయం కలిగిస్తూనే ఉందని అన్నారు. ప్రధాన మంత్రులుగా పివినరసింహారావు, డా.మన్మోహన్‌సింగ్‌ల హయాంలో ఎందుకు మౌనంగా ఉన్నారని, 1993, 2011 సంవత్సరాల్లోకూడా భారీ ఎత్తున మణిపూర్‌లో విధ్వంసం జరిగిందని ఆనాడు ఈ ప్రతిపక్షం ఏమయిందని సింధియా ప్రశ్నించారు. ఆర్జేడీ ఎంపి మనోజ్‌కుమార్ రూపైనా ఆయన విమర్శలుచేసారు. ఇండియా కూటమిలో ఒక ప్రొఫెసర్ నైతిక విలువలగురించి మాట్లాడారని, కానీ ఆయన పార్టీ మాత్రం అవినీతితో రికార్డులు సృష్టిస్తోందన్నారు. అది విపక్షనేతల వైఖరి అని ఎద్దేవాచేసారు. ఇదంతా ప్రతిపక్షసభ్యులు వాకౌట్ చేసేందుకు ప్రారంభం అవుతుండగా మళ్లీ సింధియా జోక్యంచేసుకుని దేశ ప్రజలు ఇప్పటికే వారికి బయటికి దారిచూపించారని, ఇపుడు వారు పార్లమెంటునుసైతం విడిచి వెళుతున్నారన్నారు. ఆప్ పార్టీపై మాట్లాడుతూ యుపిఎహయాంలో అవినీతి వ్యతిరేక ఉద్యమం నుంచి పుట్టిన పార్టీ అని ఇపుడు అవినీతి కేసుల్లో చిక్కుకుందన్నారు. లోక్‌సభలో కాంగ్రెస్‌నేత అధీర్ రంజన్ చౌదరిపై మాట్లాడుతూ లోక్‌సభలో టిఎంసిని విమర్శిస్తారని రాజకీయ హింస, అవినీతి అంటూ మాట్లాడతారని, కానీ ఇపుడు కాంగ్రెస్, టిఎంసి, వామపక్షాలు చేతులు కలిపాయని ఇదీ వారి వాస్తవరూపమని ఆయన అన్నారు. నితీశ్‌కుమార్‌జెడియు, ఆర్జేడీలు ఒక్కటికావడంపై మాట్లాడుతూ వారు రాజ్యాంగపరిరక్షణకోసం కలిసామని చెపుతున్నారని, కనీసం వారి సిద్ధాంతాలనయినా పరిరక్షించుకోగలరా లేదా అనేది చెప్పాలని, వారి పార్టీలు కలిసి పనిచేస్తున్నా వారి మనసులు వేరువేరుగానే ఉంటాయని జ్యోతిరాదిత్య సింధియా దెప్పిపొడిచారు.



# తుపాకీ గురిపెట్టి కంపెనీ సిఇఒ కిడ్నాప్

**ముంబై, ఆగస్టు 10:** మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఓ కంపెనీ సిఇఒను పట్టపగలే కిడ్నాప్ చేయడం తీవ్ర కలకలం రేపింది. ఆఫీసులోకి చొరబడిన కొందరు వ్యక్తులు సిఇఒ తుపాకీతో బెదిరించి. బలవంతంగా తీసుకెళ్లారు. సినీ ఫక్కీలో జరిగిన ఈ ఘటనలో పోలీసులు ఛేజ్ చేసి బాధితుడిని రక్షించారు. బుధవారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం, ముంబైలో శివారులోని గోరేగావ్ ప్రాంతంలో గల చింతామణి క్లాసిక్ కాంప్లెక్స్‌లో ఓ మ్యూజిక్ కంపెనీ ఉంది. ఈ కంపెనీ సిఇఒ రాజ్ కుమార్ సింగ్‌కు మరో మ్యూజిక్ కంపెనీ యజమాని మనోజ్ మిశ్రాతో కొంతకాలంగా ఆర్థిక వివాదం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలోనే స్థానిక శివసేన ఎమ్మెల్యే ప్రకాశ్ సుర్వే అండగా రాజ్ కుమార్ సింగ్‌పై మనోజ్ బెదిరింపులకు పాల్పడ్డాడు. ఈ క్రమంలోనే బుధవారం మధ్యాహ్నం రాజ్‌కుమార్‌కు తన ప్రత్యర్థులకు ఫోన్ చేసిన ఎమ్మెల్యే సుర్వే ఆఫీసుకు రావాలని బెదిరించారు. అయితే ఇప్పుడు తనకు కుదరదని, శనివారం వస్తానని రాజ్ చెప్పారు. ఆ తర్వాత కొద్దిసేపటికే 10-12మంది వ్యక్తులు రాజ్ ఆఫీసులోకి చొరబడి అతడిపై దాడిచేశారు. తుపాకీతో బెదిరించి బలవంతంగా కారులో ఎక్కించుకుని తీసుకెళ్లారు. రాజ్ ఆఫీసులో పనిచేసే సిబ్బంది ఒకరు వెంటనే పోలీసులకు ఫోన్ చేసి సమాచారమిచ్చారు. అప్రమత్తమైన పోలీసులు కారు నంబరు ఆధారంగా ట్రాకింగ్ చేపట్టారు. నిందితుల కార్లను గుర్తించి వాటిని వెంబడించి రాజ్‌కుమార్‌ను రక్షించారు. అయితే అప్పటికే నిందితులు అక్కడి నుంచి పారిపోయినట్లు తెలిపారు. దీంతో బాధితుడి నుంచి పోలీసులు వివరాలను సేకరించారు. తనను కిడ్నాప్ చేసి ఎమ్మెల్యే ఆఫీసుకు తీసుకెళ్లినట్లు రాజ్‌కుమార్ సింగ్ తెలిపారు. అక్కడ ఎమ్మెల్యే కుమారుడు రాజ్ సుర్వే తనను బెదిరించి కొన్ని స్టాంప్ పేపర్లపై సంతకాలు చేయించుకున్నారని ఆరోపించారు. మనోజ్ మిశ్రాకు చెందిన ఆదిశక్తి ఫిల్మ్స్‌కు రాజ్‌కుమార్ రూ.8 కోట్లు అప్పుగా ఇచ్చారు. ఆడబ్బు తిరిగి ఇవ్వకుండా ఇలా ఎమ్మెల్యే కుమారుడితో కలిసి తనను అపహరించినట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో ఎమ్మెల్యే కుమారుడు రాజ్ సుర్వే, మనోజ్ మిశ్రాతో పాటు మరో 10 మందికిపై పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

# యూపిఎ ఒక దశాబ్దాన్ని వృధా చేసింది
## లోక్‌సభలో సీతారామన్ వ్యాఖ్య

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** విపక్షాల కూటమి సభ్యులు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ప్రసంగించారు. మూడోరోజు జరుగుతోన్న చర్చలో భాగంగా ఆమె మాట్లాడారు. ఈ క్రమంలో ఆమె తొలుత భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి గురించి ప్రస్తావించారు. అలాగే యూపిఎ ఒక దశాబ్దకాలాన్ని వృధా చేసిందని, అప్పటి సంక్షోభాలన్నీ ఇప్పుడు సంస్కరణలుగా మారాయని ఆమె వ్యాఖ్యానించారు. 2013లో మోర్గాన్ స్టాన్లీ భారత్‌ను అయిదు బలహీన ఆర్థిక వ్యవస్థల జాబితాలో చేర్చింది. భారత్‌ను బలహీన ఆర్థిక వ్యవస్థగా ప్రకటించింది. అదే సంస్థ ఇప్పుడు భారత్ రేటింగ్‌ను పెంచింది. మెరుగైన రేటింగ్‌ను ఇచ్చింది. కొవిడ్‌వంటి అవాంతరాలు వచ్చినప్పటికీ ప్రభుత్వం అనుసరిస్తోన్న విధానాల వల్ల ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతోంది. ఈ రోజు మనం ఆశాజనకంగా ఉండే ఒక అరుదైన స్థితిలో ఉంది అని అన్నారు. అలాగే తమ ప్రభుత్వం సాధించిన విజయాలను ఆమె వివరించారు. అవినీతి, ఆశ్రిత పక్షపాతం కారణంగా యూపిఎ ఒక దశాబ్దకాలాన్ని వృధా చేసింది. కానీ ఇప్పుడు ప్రతి సంక్షోభం ఒక అవకాశంగా, సంస్కరణగా మారింది. 2014, 2019లో ప్రజలు యూపిఎను గుర్తుంచుకున్నారు. 2024లో కూడా ప్రజలు యూపిఎపై విశ్వాసం చూపరు అని విమర్శలు గుప్పించారు. అలాగే ఢిల్లీలోని మొహల్లా క్లినిక్‌ల గురించి మాట్లాడారు. కర్ణాటక ఆరోగ్యమంత్రి ఢిల్లీలోని మొహల్లా క్లినిక్‌లు చూడటానికి వచ్చారు. వాటిని చూసిన మంత్రి అక్కడ ప్రత్యేకత ఏమీ లేదని చెప్పారు అని విమర్శించారు. అలాగే విపక్ష కూటమిలోని పార్టీల భాగస్వామ్యాన్ని ఎద్దేవా చేశారు. పంజాబ్‌లో ఆప్, కాంగ్రెస్‌పోరాడటాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ రెండు పార్టీలు విపక్ష ఇండియా కూటమిలో ఉన్నాయి. సీతారామన్ మాట్లాడుతున్న సమయంలో విపక్ష ఎంపిలు సభ నుంచి వాకౌట్ చేశారు. ఆమె సభను పక్కదోవపట్టిస్తున్నారంటూ ఆరోపించారు.



# మూసేవాలా హత్య కేసు
## అమెరికాలో చిక్కిన నిందితుడు



**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** ప్రముఖ పంజాబీ గాయకుడు, కాంగ్రెస్ నేత సిద్ధూ మూసేవాలా హత్య కేసులో మరో కీలక నిందితుడిని అమెరికాలో అదుపులోకి తీసుకున్నారు. సిద్ధూ హత్యకు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు ధర్మ్‌జోత్ సింగ్ అనే వ్యక్తి ఆయుధాలు సరఫరాచేసినట్లు గుర్తించిన పోలీసులు ప్రత్యేక ఆపరేషన్ ద్వారా నిందితుడిని పట్టుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం, ధర్మ్‌జోత్ సింగ్ కహ్లోన్ అనే వ్యక్తి ఆయుధాలను సరఫరా చేస్తుంటాడు. సిద్ధూను హత్య చేసేందుకు లారెన్స్ గ్యాంగ్‌కి ఆయుధాలను అందించాడు. ఈ హత్య కేసులో మరో కీలక నిందితుడు సచిన్ బిష్ణోయ్‌ను విచారించగా, ధర్మ్‌జోత్ వివరాలు బయటకొచ్చాయి. అతడు అమెరికాలో తలదాచుకున్నాడని తెలుసుకున్న పోలీసులు ఆపరేషన్‌కు ప్లాన్ చేశారు. పంజాబ్, ఢిల్లీ పోలీసు శాఖలు, జాతీయ దర్యాప్తు సంస్థ (ఎఎన్ఐ) సమష్టిగా నిందితుడిని పట్టుకునేందుకు పనిచేశాయి. కాలిఫోర్నియాలో కహ్లోన్‌ను అదుపులోకి తీసుకున్నారు. త్వరలో నిందితుడిని భారత్ తీసుకురానున్నట్లు తెలుస్తోంది. గతేడాది మే 29న సిద్ధూ మూసేవాలా దారుణ హత్యకు గురైన విషయం విదితమే. సిద్ధూ మాన్సా జిల్లాలోని ఇంటి నుంచి బయటకు వచ్చాక, కొందరు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన సిద్ధూ అక్కడికక్కడే మృతి చెందారు. విఐపి సంస్కృతికి తెరదించుతూ రాష్ట్రంలోని ప్రముఖులకు కేటాయించిన పోలీసు భద్రతను రాష్ట్రప్రభుత్వం ఉపసంహరించిన మరుసటి రోజే ఈ హత్య చోటు చేసుకున్న విషయం విదితమే. అతడి హత్య వెనుక గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ హస్తం ఉన్నట్లు పోలీసపులు తెలిపారు. ఈ కేసులో ఇప్పటి వరకు పలువురిని అరెస్టు చేశారు.

# మణిపూర్‌లో మరో దారుణం
## పోలీసులకు ఫిర్యాదుచేసిన మహిళ



**ఇంఫాల్, ఆగస్టు 10:** ఇద్దరు మహిళలను వివస్త్రలుచేసి ఊరేగించినసంఘటనను ప్రపంచం మరిచిపోకముందే మరో గగుర్పొడిచే సంఘటన మణిపూర్‌లో చోటుచేసుకుంది. జాతుల వైరం కాస్తా ఇపుడు మహిళలపై నిరంతర దాడులుగా మారుతోంది. రెండు జాతుల మధ్య రగలిన ఈహింసాకాండ రానురాను మహిళలను సమిధలుగా మార్చేస్తోంది. మేనెలలో జరిగిన సంఘటనపై విడియోలు వైరల్ అయి దేశవ్యాప్త నిరసనలకు దారితీసింది. అదేరోజు జరిగిన మరొక సంఘటనలో బాధితురాలు సహాయశిబిరంలో తలదాచుకుని పోలీసులకు ఫిర్యాదుచేసింది. మరింతగా మహిళలు మణిపూర్‌లో పోలీస్ స్టేషన్లకు వచ్చి ఫిర్యాదులుచేయడం గమనార్హం. అధికారులుసైతం వారు ఎదుర్కొన్న అరాచకాలను చెప్పాలని వారికి అండగా ఉంటామంటూ ప్రోత్సహిస్తున్నారు. తాజా కేసులో 37 ఏళ్ల మణిపూర్‌లోనిచుర్‌చంద్‌పూర్ జిల్లాకు చెందిన ఈమె ఒక గ్రూప్ పురుషులమధ్య చిక్కుకుపోయింది. తగలబడిపోతున్న తన ఇంటినుంచి ఆమె ఇద్దరు కుమారులతోను, మేనకోడలు, వదిలతో కలిసి పారిపోయేందుకు ప్రయత్నిస్తుండగా గడచిన మే 3వ తేదీ తనపై సామూహిక అత్యాచారంచేసారని వెల్లడించారు. ఈసంఘటనపై తాను ధైర్యం కూడగట్టుకుని పోలీసులకు ఫిర్యాదుచేసానని, తనతోటి మహిళలు కూడా తమకు ఎదురైన అనుభవాలుపోలీసులకు చెపుతున్నారని తెలిసి తానుసైతం వెళ్లానన్నారు. తన కుటుంబ గౌరవం కోసం ఈసంఘటనను ఇప్పటివరకూ చెప్పలేదని, సామాజిక మచ్చ పడకూడదనే ఇప్పటివరకూ మౌనంగా ఉన్నానని చెప్పారు. సంఘంలో అవమానం జరుగుతుందన్న భయంతోనే ఇప్పటివరకూ ఫిర్యాదుచేయాలని, తనను తాను అంతంచేసుకోవాలనికూడా భావించానని ఆ మహిళ వాపోయింది. ఆమె ఫిర్యాదును జీరో ఎఫ్ఐఆర్‌గా తీసుకుని బిష్ణుపూర్‌పోలీస్ స్టేషన్‌లో నమోదుచేసారు. నిరాశ్రయులయిన వారికోసం నిర్వహిస్తున్న సహాయ శిబిరాల్లో ఆమె ప్రస్తుతం తలదాచుకుంది. ఐపిసి సెక్షన్ 376డి, 354, 120బి, 34లకింద కేసునమోదుచేసారు. మే 3వ తేదీ దుండగులు ఈ వనిత ఇంటితోపాటు తన పొరుగువాని ఇంటిని కూడా తగులబెట్టారని, దీనితో తన ఇద్దరుకొడుకులు, మేనకోడలు, వదినతోకలిసి పరుగులు తీసినట్లు ఆమె వివరించింది. తనమేనకోడలిని తాను వీపు వెనుక పట్టుకుని పరుగులుతీసానని, తన ఇద్దరు కొడుకులను పట్టుకుని పరుగులు పెట్టానన్నారు. తన వదినకూడా తన వీపున ఒక చిన్న పిల్లను కట్టుకుని పరుగులుతీసిందని, హఠాత్తుగా తాను రోడ్డుపై పడిపోయానని, లేచేందుకు నిస్సత్తువ ఆవహించిందని, తన వదిన కూడా వెనుకనే పరుగులుతీస్తూ తనవద్దకు వచ్చి తన మేనకోడలిని తీసుకుని పరుగులుతీసిందన్నారు. శక్తిని కూడదీసుకుని పైకిలేచానని, ఐదారుగురు దుండగదులు తనన పట్టుకుని దూషిస్తూ, తనను హింసించారన్నారు. తాను ప్రతిఘటిస్తుండటంతో తనన బలవంతంగా కిందికి తోసేసారని, తనపై ఒకరిపైఒకరు అత్యాచారంచేసారని మహిళ వివరించింది. తనపై దాడిచేసి లైంగిక హింసకు పాల్పడిన అల్లరమూకను కఠినంగా శిక్షించాల్సిందేనని ఆ మహిళ వేడుకుంది. సంఘటనలపై పోలీసులు స్పందిస్తూ కేసులు వేలాదిగా నమోదుచేసామని, జీరో ఎఫ్ఐఆర్‌లే అధికంగా ఉన్నాయన్నారు. అరాచకం, దోపిడీ, స్థిరాస్తుల ధ్వంసం, ప్రభుత్వ ఆస్తులకు నష్టంకలుగచేసిన కేసులు అధికంగా ఉన్నాయి. ప్రభుత్వ ఆస్తులకేసులు 584, దోపిడీ 4148,అరాచకానికి సంబంధించి 4454, ఇళ్ల ధ్వంసంకేసులు 4694 ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.

# అమెరికా లాటరీలో రూ.13 వేల కోట్ల జాక్‌పాట్!

**ఫ్లోరిడా, ఆగస్టు 10:** అమెరికాలో ఫ్లోరిడా మెగా మిలియన్స్ లాటరీలో ఓ వ్యక్తి 1.58 బిలియన్ డాలర్ల జాక్‌పాట్ కొట్టాడు. విజేత వివరాలు తెలియలేదు. నెఫ్ట్యూన్ బీచ్‌లోని పబ్లిక్స్ స్టోర్ విక్రేత ఈ టికెట్‌ను విక్రయించారు. లాటరీ నిర్వాహకులు డ్రా తీశారు. అందులో 13,19,20, 32,33,14 నంబరు టికెట్‌కు జాక్‌పాట్ దక్కినట్లు ప్రకటించారు. అమెరికా చరిత్రలో మూడో అతి పెద్ద లాటరీ ప్రైజ్‌మనీ ఇదేనని అక్కడి మీడియా వర్గాలు వెల్లడించాయి. డ్రాలో గెలుపొందిన వ్యక్తికి ఈ 1.58 బిలియన్ డాలర్ల నగదును ఏడాదికి కొంత మొత్తం చొప్పున 30 ఏళ్ల పాటు చెల్లిస్తారు. అలా కాకుండా ఒకేసారి ఈ మొత్తాన్ని పొందాలంటే అతనికి సుమారు 783.3 మిలియన్ డాలర్లుమాత్రమే వస్తాయి.




# రాజ్యాంగపరిధిని అతిక్రమిస్తున్న బెంగాల్ గవర్నర్
## ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ధ్వజం

**బెంగాల్, ఆగస్టు 10:** రాష్ట్ర గవర్నర్ ఆనంద్‌బోస్ రాజ్యాంగపరిమితులను సైతం ఉల్లంఘిస్తున్నారనిముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆరోపించారు. వర్సిటీల్లో వైస్‌ఛాన్సలర్ల నియామకాలకు సంబంధించిన ప్రక్రియకు సంబంధించిన ఫైలుపై గవర్నర్ సంతకం చేయకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తంచేసారు. గవర్నర్ కూడా ముఖ్యమంత్రి తరహాలోనే విధులు నిర్వర్తించాలని భావిస్తున్నారని, అలా అయితే ఆనంద్‌బోస్ ఒక రాజకీయ పార్టీని ఏర్పాటుచేసుకుని ఎన్నికల్లో పోటీచేసి గెలవాలని ఆమె సవాల్‌చేసారు. రాష్ట్రాన్ని పాలించాలన్న భావనే కనుక ఉంటే బిజెపిలో చేరడం మంచిదని ఆమె సలహా ఇచ్చారు. విద్యార్థులకు పిలుపునిచ్చి వారిని అవినీతి, దాడులపట్ల రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. గవర్నర్ పదవి అనేది రాజ్యాంగబద్ధమైనదని, ఆయన పరిధి, విధులు రాజ్యాంగంలో స్పష్టంగా పొందుపరిచారని ఆమె గుర్తుచేసారు. అయితే ప్రస్తుత గవర్నర్ ఆనంద్‌బోస్ తన పరిధిని దాటి వ్యవహరిస్తున్నారని ఆమె విమర్శించారు. కండబలంతో రాష్ట్రాన్ని కొనుగోలు చేయలేరని ఆమె గుర్తుచేసారు. మీరుకనుక ఎన్నికల్లో పోటీచేసి గెలవాలని భావిస్తే రాజకీయ పార్టీ పెట్టుకోండి లేదా బిజెపి టికెట్‌పై పోటీచేయాలని సూచించారు. వందేళ్ల గడిచినా ఆయన విజయవంతం కాలేరని ఆమె పేర్కొన్నారు. మూడుపేర్లు వైస్‌ఛాన్సలర్‌పదవికిసూచించాల్సి ఉందని, మీకు ధైర్యం ఉంటే మీరు అసెంబ్లీలో ఆమోదించిన బిల్లుపై సంతకంచేసి ముఖ్యమంత్రి ఛాన్సలర్‌గా వ్యవహరించేందుకు సానుకూలం కావాలని ఆమె సూచించారు. బ్రిటిష్‌కాలంలో కేవలం మూడే మూడు యూనివర్సిటీలున్నాయని, ఇపుడు మనకు 44నుంచి 45 యూనివర్సిటీలు వచ్చాయన్నారు. గవర్నర్ స్వయంగా ఈవర్సిటీలన్నింటికీ వైస్‌ఛాన్సలర్లను నియమిస్తారా అని బెనర్జీ ప్రశ్నించారు. ఇటీవలికాలంలో గవర్నర్‌ఆనందబోస్ వివిధయూనివర్సిటీలకు వైస్‌ఛాన్సలర్లుగా పలువురిని ఎంపిక చేయడంపై ఆమె ధ్వజమెత్తారు. ఝూర్‌గ్రామ్ వర్సిటీ ఏర్పాటయిందని, కానీ ఇప్పటివరకూ రిజిస్ట్రారు, వైస్ ఛాన్సలర్లు లేరని ఆమె పేర్కొన్నారు. మేం ఎవరిపేరును పంపించినా వారిని కాదని ఆయన బిజెపి సానుభూతిపరులను నియమిస్తున్నారని, తమ ప్రధాన కార్యదర్శికి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలిస్తామని, ఈ కార్యక్రమం అంతా ఉన్నత విద్యాశాఖ పరిధిలోనిదని, రిజిస్ట్రార్‌ను సత్వరమే నియమించాల్సి ఉందని ఆమె సూచించారు. ప్రస్తుత గవర్నర్ బిజెపి కనుసన్నల్లోనే నడుస్తున్నారని ఆవైఖరిని ఎంతమాత్రం సహించబోమని ఆమె వెల్లడించారు. కేరళనుంచి రప్పించి వారిని విసిలుగా నియమిస్తున్నారని, మాస్నేహితులు కూడా కేరళనుంచి వచ్చి ఇక్కడ ఉంటున్నారని, పదేళ్ల బోధనానుభవం ఖచ్చితంగా ఉండాలని, అయితే ఆలియా వర్సిటీకి కేరళకు చెందిన విద్యాశాఖలో ఎలాంటి సంబంధంలేని ఒక ఐపిఎస్‌ను నియమించారని మమతా బెనర్జీ ఆరోపించారు.



# సిఇసి,ఇసి నియామక ప్యానెల్ నుంచి చీఫ్‌జస్టిస్ మినహాయింపు
## కొత్త బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టిన కేంద్రం

**న్యూఢిల్లీ,ఆగస్టు 10:** దేశ అత్యున్నతస్థాయి ఎన్నికల సంఘంలో కమిషనర్ల నియామక ప్రక్రియలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని మినహాయించే చట్టాన్ని కేంద్రం తీసుకువచ్చింది. ఈ కొత్త బిల్లుతో ఇపుడు ప్రభుత్వం, న్యాయవ్యవస్థలమధ్య మరింతగా అగాధం పెరిగిపోతుంది.ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామకం, సేవల నిబంధనలు, కాలపరిమితికి సంబంధించిన 2023 బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టారు. ఉన్నతస్థాయి ఎన్నికల సంఘం అధికారులను రాష్ట్రపతి నియమిస్తారని, ఇందుకు సంబంధించి ఒక ప్యానెల్ ఉంటుందని, అందులోప్రధానమంత్రి, ప్రతిపక్షనేత, కేంద్ర కేబినెట్ మంత్రులు మాత్రమే సభ్యులుగా ఉంటారన్నారు. సుప్రీంకోర్టు 2023 మార్చినెలలో ఇచ్చి, తీర్పును నిస్తేజపరిచేవిదంగా ఈ బిల్లు ఉందని న్యాయనిపుణులు చెపుతున్నారు. ఇప్పటివరకూ ప్యానెల్‌లో ప్రధానమంత్రి, లోక్‌సభలో ప్రతిపక్షనేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులు సభ్యులుగా ఉండేవారు. ఒక స్పష్టమైన చట్టం వచ్చేంతవరకూ ఈ తీర్పు అమలులో ఉంటుందని కూడా ఆనాడు సుప్రీంతీర్పులో ప్రస్తావించింది. ఇపుడు ప్రవేశపెట్టిన బిల్లులో సెర్చికమిటీ ఐదుగురి పేర్లను పరిశీలిస్తుందని, ప్రధాని ఆధ్వర్యంలోని ప్యానెల్‌లో కేబినెట్ కార్యదర్శి, మరో ఇద్దరు కేంద్ర కార్యదర్శులు ఉంటారన్నారు. చీఫ్ ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్లకు సంబంధించి అర్హతలు వారు కేంద్ర సర్వీసుల్లో సెక్రటరీ స్థాయిలోపనిచేసి ఉండాలి. ఆసక్తికరమైన అంశం ఏమిటంటే ఢిల్లీ స్పెషల్‌పోలీస్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం కూడా ఇదేవిధంగా సుప్రీంకోర్టు రూలింగ్ ఇచ్చింది. 2014లో ఇచ్చిన ఈరూలింగ్‌లో సిబిఐ డైరెక్టర్ నియామకానికి సంబంధించి సుప్రీంకోర్టు చీఫ్‌జస్టిస్ ప్యానెల్‌లో కొనసాగాలని సూచించింది. ఇపుడు కేంద్రం సుప్రీం చీఫ్‌జస్టిస్‌ను మినహాయిస్తూ తెచ్చిన బిల్లువల్ల మరో వివాదం చెలరేగనున్నది. జడ్జిల నియామకాలనుంచి వివాదాస్పద చట్టాలు ఢిల్లీ సేవల చట్టంపరంగా కేంద్రం, సుప్రీంకోర్టులమధ్య వివాదం నడుస్తూనే ఉంది. రాజ్యాంగానికి ఒక మౌలిక ప్రాథమిక పరిధి ఉందని, ఆ పరిధిని పార్లమెంటు కూడా మార్చడానికి వీలులేదని సుప్రీం న్యాయవ్యవస్థ భావిస్తోంది.

# యుద్ధానికి సిద్ధంకండి.. సైన్యానికి కిమ్ ఆదేశాలు!



**ప్యాంగ్యాంగ్, ఆగస్టు 10:** ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ సైన్యాన్ని యుద్ధానికి సిద్ధం చేస్తున్నట్లు ఆ దేశం వెల్లడించింది. ఇందులో భాగంగా ప్రస్తుతం ఉన్న ఓ కీలక సైనిక జనరల్‌ను తొలగించి ఆయన స్థానంలో కొత్త వ్యక్తిని నియమించినట్లు వెల్లడించింది. అలాగే ఆయుధాల ఉత్పత్తిని పెంచాలని, సైనిక సన్నాహాలను వేగవంతం చేయాలని సూచించినట్లు తెలిపింది. గురువారం జరిగిన సెంట్రల్ మిలిటరీ కమిషన్ సమావేశంలో పాల్గొన్న కిమ్, శత్రువులపై దాడి చేసేందుకు సిద్ధంగా ఉండాలని సైనికాధికారులను ఆదేశించినట్లు సమాచారం. ప్రస్తుతం సైనిక జనరల్‌గా ఉన్న పాక్-సు-ఇల్ స్థానంలో కొత్త జనరల్‌గా రి యాంగ్ గిల్‌ను నియమిస్తున్నట్లు ప్రకటించారు. ఈ నెల 21 వరకు అమెరికా, దక్షిణ కొరియా చేపట్టబోయే సంయుక్త సైనిక విన్యాసాలపై కిమ్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు ఆ దేశ మీడియా పేర్కొంది. అమెరికా, దక్షిణ కొరియా సైనిక విన్యాసాలకు ప్రతిగా ఉత్తరకొరియాలో తయారైన కొత్త ఆయుధాలతో యుద్ధ విన్యాసాలు చేపట్టాలని, దళాలను సిద్ధం చేయాలని సైన్యాన్ని ఆదేశించినట్లు తెలిపింది. గత వారం ఆయుధ కర్మాగారాలను సందర్శించిన కిమ్ క్రూజ్ క్షిపణి ఇంజిన్లు, మానవరహిత గగనతల వాహనాల నిర్మాణాలను త్వరితం చేయాలని అధికారులకు సూచించారు. అలాగే భారీ దాడులకు ఉపయోగించే రాకెట్లను, కొత్తగా అందుబాటులోకి తెచ్చిన ఖండాంతర బాలిస్టిక్ క్షిపణినీ ఆయన పరిశీలించారు. వాటితోపాటు ఆయుధ కర్మాగారాల్లో రైఫిళ్ల పనితీరును కిమ్ స్వయంగా పరిశీలించిన ఫోటోలను ఆ దేశ మీడియా విడుదల చేసింది. మరోవైపు ఉక్రెయిన్‌పై దాడికి రష్యాకు ఉత్తర కొరియా ఆయుధాలు, సరఫరాలు చేస్తోందని అమెరికా ఆరోపించింది. ఈ ఆరోపణలను రష్యా, ఉత్తర కొరియాలు కొట్టిపారేశాయి. రష్యాతో ఆయుధ సహకార ఒప్పందాల కోసమే కిమ్ ఆయుధ కర్మాగారాలను సందర్శించారని నిపుణులు చెబుతున్నారు.

# పాకిస్థాన్ పార్లమెంటు రద్దుకు షరీఫ్‌ప్రభుత్వం సిఫారసు
## ఆపద్ధర్మ ప్రభుత్వం ఏర్పాటుకు రాష్ట్రపతి ఆదేశం



**ఇస్లామాబాద్, ఆగస్టు 10:** పాకిస్థాన్‌లో ముదిరిన రాజకీయ సంక్షోభంలో ప్రస్తుత షెహబాజ్‌షరీఫ్‌ప్రభుత్వం పార్లమెంటును రద్దుచేసింది. నేషనల్ అసెంబ్లీగా పిలిచే పార్లమెంట్‌ను రద్దుచేసి ఆపద్ధర్మ ప్రభుత్వ ఏర్పాటుకు కసరత్తులుచేస్తోంది. సార్వత్రిక ఎన్నికలకోసమే ప్రధాని షరీఫ్ పార్లమెటు రద్దుకు సిఫారసుచేసినట్లుప్రకటించారు. అప్పటివరకూ కేర్‌టేకర్ ప్రభుత్వం ఏర్పాటవుతుంది. అయితే వచ్చే ఎన్నికల్లో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ పోటీచేసేందుకు అర్హత కోల్పోయారు. అయనపై ఐదేళ్లపాటు నిషేధం విధిస్తూ ఎన్నికల సంఘంప్రకటించింది. ఖాన్‌ను అవినీతికి సంబంధించిన కేసులో జైలుకు పంపించిన సంగతి తెలిసిందే. 2022నుంచి ఆయన పదవీచ్యుతి జరిగిన తర్వాత ఆయనపై 141 కేసులు నమోదయ్యాయి. ఇక సార్వత్రిక ఎన్నికలకోసం సిద్ధం అవుతున్న పాక్‌లో రానున్న 90 రోజులకుగాను తాత్కాలికప్రధానిని నియమించేందుకు పాకిస్థాన్ అధ్యక్షుడు ప్రస్తుత ప్రభుత్వానికి గడువు ఇచ్చారు. అయితే ప్రభుత్వం మాత్రం పై ఏదైనకారణం ఎన్నికలు జాప్యం జరుగుతుందని చెపుతోంది. పాకిస్థాన్‌ప్రభుత్వం ఎన్నికలు వాయిదాకే ప్రాధాన్యతనిస్తోంది. భద్రత, రాజకీయ సవాళ్లు, ఆర్థిక సంక్షోభం వంటివి ప్రభుత్వాన్ని మరింత నిర్వీర్యంచేసాయని వాదిస్తోంది. పాకిస్థాన్‌లో నెలకొన్న ఈ అనిశ్చితి అగ్రరాజ్యం అమెరికాను అప్రమత్తంచేసింది. పాకిస్థాన్‌లో సత్సంబంధాలున్నాయని, ప్రస్తుత అనిశ్చితి ఎంతమాత్రం ఉపేక్షించకూడదని, రెండుదేశాలమధ్య ఉగ్రవాదంపై పోరాటంలో భావసారూప్యత ఉన్నదని శ్వేతసౌధం అధికారి జాన్‌కిర్బీ పేర్కొన్నారు. కాగా 2018లో ఎక్కువ సీట్లను గెలిచిన పాకిస్థాన్‌తెహ్రీక్ ఇనాస్ఫ్ పార్టీ ఈసారి ఎన్నికల్లో అదృశ్యం అవుతుందని అధికార పార్టీ చెపుతోంది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మరోవైపు మిలిటరీ కూడా తన కార్యాచరణను అమలుసిద్ధం అవుతున్నట్లు సమాచారం. 1947లో స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాతనుంచి పాకిస్థాన్‌లో మూడుసార్లు ఆర్మీతిరుగుబాటుజరిగింది. మరోసారి దేశంపై ఈ తిరుగుబాటుజరిగే ప్రమాదం ఉందన్నారు.

# బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికి పాటుపడేది బిజెపియే



గురువారం మహాధర్నాలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్

- పేదలందరికీ డబుల్ బెడ్ఇళ్లు అందజేయాలి
- భూములమ్మి ప్రభుత్వాన్ని నడుపుతున్న కెసిఆర్
- గృహలక్ష్మి పథకం కింద రూ. 5 లక్షలు ఇవ్వాలి
- పార్టీ రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్

**మెదక్ రూరల్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడేది బీజేపీ పార్టీయే అని, అర్హులైన పేదలందరికీ రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇండ్లు అందజేయాలని, గృహలక్ష్మి పథకం కింద 5 లక్షల రూపాయలు ఇవ్వాలని బీజేపీ రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. అర్హులైన నిరు పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని గురువారం జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలో నిర్వహించిన మహాధర్నాలో ఈటల రాజేందర్ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా పిల్లికొట్టాల్‌లో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లు వద్దకు వేలాది మంది కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రాందాస్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన మహా ధర్నాలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల పేదలకు డబుల్‌బెడ్ ఇండ్లు అందించకుండా కేసీఆర్ ప్రభుత్వం కాల యాపన చేస్తుందని, తెలంగాణ వస్తే ఇంటికో ఉద్యోగం, అర్హులైన పేద లందరికీ ఇళ్లు, నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదాలతో ఎంతో మంది ప్రాణ త్యాగాలతో వచ్చిన తెలంగాణలో గద్దెనెక్కిన కేసీఆర్ హామీలు అన్నింటినీ తుంగలో తొక్కి ప్రజలను మోసం చేశారన్నారు. ఇప్పుడు భారతదేశానికి ప్రధాన మంత్రి అవుతానని ప్రజలను మభ్య పెడుతూ పలు రాష్ట్రాల్లో రైతులకు ఎక్స్‌గ్రేషియా పేరిట తెలంగాణ ప్రజల డబ్బును పంచిపెడుతున్నారని, అంత ప్రేమే ఉంటే తెలంగాణ రైతాంగానికి ఎరువులు ఉచితంగా ఇవ్వాలన్నారు.

తెలంగాణలో రైతు ఆత్మహత్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని, ఈ పదేండ్లలో ఏ సామాజిక వర్గానికి 10 శాతం న్యాయం కూడా జరగలేదని, రానున్న ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో సంపదకు కొదవ లేదని చెబుతూనే ప్రతి నెలా ప్రభుత్వ ఉద్యోగుల జీతాలకు ఏదో ఒక స్కీం పేరుతో ప్రభుత్వ భూములు అమ్ముతూ అరకొరగా జీతాలు చెల్లిస్తూ కాలం నెట్టుకొస్తున్నారన్నారు. సిద్ధిపేట, గజ్వేల్, సిరిసిల్ల నియోజకవర్గాల్లోనే అభివృద్ధి చూపిస్తూ రాష్ట్రం మొత్తం అభివృద్ధి చెందిందని గప్పాలు కొడుతున్నారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు కూడా రైతులు ఇంత దీన స్థితిలో లేరన్నారు. 2018లో మొదలుపెట్టిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం ఇప్పటి వరకు పూర్తి కాలేదన్నారు. పూర్తయిన వాటిలో ప్రజలకు అందజేసింది 10 శాతమే అన్నారు. ఆ నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లు శిథిలావస్థకు చేరాయన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ దేశ వ్యాప్తంగా 3 లక్షల 50 వేల ఇండ్ల నిర్మాణాలకు సహాయం అందిస్తే, కేసీఆర్ రాష్ట్రంలో 30 వేల ఇండ్లు కూడా పూర్తి చేయలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో లిక్కర్ దందా ఏరులై పారుతుందన్నారు.

ప్రజలందరూ ఈ విషయాలన్నింటినీ గమనిస్తున్నారని, గత పది నెలల నుండి రేషన్ దుఖానాల్లో కేంద్రం పంపిణీ చేసిన బియ్యమే ప్రజలకు అందుతున్నాయన్నారు. కేసీఆర్ కిట్‌లో 6 వేల రూపాయలు కేంద్ర ప్రభుత్వం వాటా ఉన్న కేసీఆర్ కిట్‌పై రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తున్నట్లుగా ప్రచారం చేసుకుంటున్నారన్నారు. ఆసరా పింఛన్లలో 1800 రూపాయలు అందిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్నారన్నారు. కోకాపేట, మోకిల తదితర ప్రాంతాల్లోని భూములను అమ్ముతూ రైతుబంధు, రైతుభీమా ఇస్తుందన్నారు.

ఈ తొమ్మిదేండ్లలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోని లెక్కలన్నీ శ్వేతపత్రంపై విడుదలచేయాలన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ మహాధర్నాలో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, అధికార ప్రతినిధి నందు జనార్ధన్‌రెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర ఆర్థికమంత్రి సీతారామన్‌తో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ భేటీ

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్ మర్యాద పూర్వకంగా కలిసారు. గురువారం రాజ్యసభలో కేంద్ర మంత్రి కార్యాలయంలో జి.మనోహర్‌రెడ్డితో కలిసారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, ప్రభుత్వం అనుసరిస్తున్న తప్పుడు ఆర్థిక విధానాలపై, ఆదాయ వనరులు పెంచుకోవడం కోసం పూర్తిగా మద్యం అమ్మకాలు, భూముల అమ్మకాలపైను దృష్టిసారించినట్లు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లారు. స్థానిక సంస్థల అభివృద్ధి కోసం కేంద్ర ఆర్థిక సంఘం ద్వారా అందిస్తునటువంటి నిధులను పూర్తిగా పక్కదారి పట్టాయని కేంద్ర మంత్రికి దృష్టికి తీసుకుని వెళ్లారు. స్థానిక సంస్థల అభివృద్ధికై కేంద్ర ఆర్థిక సంగం ద్వారా అందిస్తున్నటువంటి నిధులన్ని పూర్తిగా పక్కదాని పట్టాయని, పంచాయతీల జీతభత్యం కోసం విద్యుత్ బిల్లుల కోసం ట్రాక్టర్ల వాయిదాలు చెల్లించేందుకు దారి మళ్లిస్తున్నారన్నారు. అభివృద్ధిని అడ్డుకుంటున్న విషయాన్ని వివరించారు. ఆవాస్ యోజన, సడక్ యోజన, స్మార్ట్ సిటీ పనులు నిధులు కదూగ అదేవిధంగా జరుగుతన్న విషయాన్ని తెలియజేశారు. కేంద్ర ప్రాయోజిత కార్యక్రమాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వాటా విడుదల చేయక విద్యా, వైద్య, ఉపాధి రంగంలో మునిగిపోతున్నాయని ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్ వివరించారు. ఎఫ్‌ఆర్‌బిఎం పెంచుకుంటూ పోతే మరింత దివాలా కోరు పరిస్థితి దాపరించే అవకాశం ఉందని, వారి దృష్టికి తీసుకెళ్లారు. ఖజానా ఖాళీ అవ్వడంతో మద్యం అమ్మకాలనీ కూడా ముందస్తుగా అప్లికేషన్, టెండర్లు తీసుకొచ్చి నిధులు సమకూర్చుకోవడం కోసం ప్రభుత్వం జరగుతున్నాయి. ధనిక రాష్ట్రమైన తెలంగాణలో స్థిరాస్తులు తగ్గిపోతున్నాయని, తెలంగాణ ప్రజలకు, ఉద్యగులకు విద్యార్థులకు ఇది అర్థమైందని ఆర్థిక పరిస్థితి గాడిలో పెట్టడం కోసం ఆర్థికపరమైన సమీక్ష నిర్వహించాలని కేంద్ర మంత్రిని కోరారు. ప్రభుత్వ శాఖల పరమైన సమీక్షలు ఇప్పటికే ప్రారంభమయ్యాయని, ఇవి కొనసాగుతాయని కేంద్రద మంత్రి తెలిపారన్నారు.

## దమ్ముంటే కెసిఆర్ నిజామాబాద్ నుంచి పోటీ చేయాలి: ఎంపి అరవింద్

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** మంత్రి కెటిఆర్‌కు దమ్ముంటే వచ్చే లోకసభ ఎన్నికల్లో సిఎం కెసిఆర్‌ని నిజామాబాద్ నుంచి పోటీ చేయించాలని ఎంపి ధర్మపురి అరవింద్ సవాల్ విసిరారు. ఎవరికి ఎన్నిక ఓట్లు వస్తాయో తెలుస్తుందన్నారు. గురువారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మంత్రి కెటిఆర్ అర్హత కెసిఆర్ కొడుకు మాత్రమే అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓడిపోతే కనీసం కుటుంబంలో గౌరవం కూడా ఆయనకు దక్కదన్నారు. ఆయన దగ్గర తాను సంస్కారం నేర్చుకోవాలా అంటూ ప్రశ్నించారు. అడ్డిమారిగుడ్డి దెబ్బల గెలిచింది కెటిఆర్ అని తాను కాదన్నారు. కెటిఆర్ నిజామాబాద్‌లో మోసపూరిత వాగ్దానాలు చేశాడన్నారు. నిన్న నీ సభకు రాలేదని నన్ను అడుగుతున్నారని, కానీ ఎమ్మెల్సీ కవిత ఎందుకు రాలేదో కెటిఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. కెటిఆర్ ముఖం చూడటం ఇష్టం లేకనే కవిత రాలేదన్నారు. కవిత ముఖం చూడలేకనే ఆమెను ఇందరూ ప్రజలు తిప్పికొట్టారన్నారు. పార్లమెంటులో విప్ జారీ చేయడం వల్లనే నిన్నటి కెటిఆర్ సభకు వెళ్లలేదన్నారు. గృహలక్ష్మి పథకం కింద రూ.12వేల కోట్లు కేటాయిస్తామని చెప్పి ఒక్క రూపాయి ఖర్చు లేదన్నారు. కెటిఆర్ ఇంటికి వెళ్లేందుకు సిద్దంగా ఉన్నానని, 2022-23 బడ్జెట్‌పై చర్చకు సిద్దమా అంటూ ప్రశ్నించారు. మద్యం టెండర్లకు 15 రోజుల సమయం ఇచ్చారు. గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి మాత్రమే మూడు రోజుల సమయం ఇస్తారా అంటూ ప్రశ్నించారు. కెటిఆర్ నాస్తికుడు ఆయన హిందువులను అంటే మేము పడా అంటూ ప్రశ్నించారు. బిజెపి అంటే బ్రిటీష్ పార్టీ అంటూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాట్లాడటం దారుణం అన్నారు. అసలు బ్రిటీష్ వాళ్లు పెట్టిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. రేవంత్ ఏం మాట్లాడినా నిర్ణయించేదే వాళ్లు అన్నారు.

## ఎల్ఐసి త్రైమాసిక లాభం రూ.9543.71 కోట్లు

**హైదరాబాద్, ఆగస్టు 10,ప్రభాతవార్త :** జీవిత బీమా సంస్థ (ఎల్ఐసి) జూన్ 30తో ముగిసిన త్రైమాసిక సంవత్సరంలో పన్ను చెల్లింపుల తరువాత రూ.9543.71 కోట్ల లాభం ఆర్జించింది ఎల్ఐసి చైర్మన్ సిద్దార్థ మెహంతి తెలిపారు . బోర్డు మీటింగ్‌ల ఇది రూ.7491.53 కోట్ల నికర పన్నుకు సంబందించిది. అందుబాటులో వున్న వాటాఖాతాదారుల సాల్వేన్సీ మార్జిన్‌పై అక్రెషన్ నాన్‌పార్‌ఫండ్ నుంచ బదిలీ చేయబడినది.2022 జూన్30తో ముగిసిన త్రైమాసికంలో పన్ను చెల్లింపు తరువాత లాభం 682.88 రూపాయల కోట్లు. ఇందులో నికర పన్ను రూ.4148.77 కోట్లువుంది.ఈ మొత్తంలో సాల్వెన్సీ మార్జిన్‌లో చేర్చబడలేదు. 202 సెప్టెంబర్ 30లో నాన్ పార్ ఫండ్ నుంచి షేర్‌హోల్డర్ల ఖాతాకు రూ.4831.65 కోట్లు లాభం కలిగింది. లైఫ్ ఇన్సూరెన్సూ కార్పొరేషన్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు ఆమోదింతచి దాని ప్రకారం 2022తో పోల్చితే 65.42శాతం లాభం లభించింది. ప్రీమియం ఆదాయం రూ.98363కోట్లు వచ్చినాయి. ఇందులో కొత్తగా చేరినవారితో ప్రిమియం ఆదాయం రూ.10462 కోట్లు ఎల్ ఐసికి ఆదాయం లభించింది.

వ్యక్తిగత రిన్యూవల్ ఆదాయ ప్రిమియం 52311 కోట్లు సంపాదించింది. గ్రూప్ బిజినెస్ రూ. 35590ఆదాయం లభించింది. 2023 నాటికి రూ 62773 కోటకు ఆదాయం పెరిగింది,గత ఏడాది రూ. 60007 కోట్లు మాత్రమే వుంది.వార్షిక ప్రిమియం మొత్తం రూ.9532కోట్ల రూపాయలు ఉంది. ఎల్ఐసి చైర్మన్ సిద్దార్థ మెహంతి మాట్లాడుతూ 2047 నాటికి అందరికి బీమా ప్రయోజకం కలిగించి జీవనోపాధులు కలిపిస్తామని తెలిపారు.

## కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీకి మహిళలంటే చిన్నచూపు ఎందుకు?

### బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ



**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** పార్లమెంటులో కాంగ్రెస్‌ఎంపి రాహుల్‌గాంధీ వ్యవహరించిన తీరు బాగా లేదని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ మండి పడ్డారు. మహిళల పట్ల చిన్నచూపుకు ఇది నిదర్శనం అన్నారు. రాహుల్‌గాంధీ వ్యవహా రించిన తీరుపై ఒక ప్రకటనలో మండిపడ్డారు. ప్రజాస్వామ్యానికి దేవాలయం లాంటి పార్లమెంటులో రాహుల్ గాంధీ అసభ్య సంజ్ఞలతో మహిళా పార్లమెంటు సభ్యుల పట్ల చిల్లరగా ప్రవర్తించడం అతని సంస్కారానికి నిదర్శనం అన్నారు. రాహుల్‌గాంధీ వ్యవహారం చూసి సభ్య సమాజం తలదించుకుంటుందన్నారు. రాహుల్‌గాంధీ వ్యవహారం గురించి కాంగ్రెస్ నాయకులు సిగ్గు లేకుండా సమర్థించుకోవడం, మహిళల పట్ల ఆ పార్టీ విదానాలకు నిదర్శనం అన్నారు. పార్లమెంటులో ఇష్టం వచ్చినట్లుగా ఆరోపణలు చేయడం, సంస్కారం లేకుండా ప్రవర్తించడం రాహుల్‌గాంధీకి అలవాటుగా మారిందన్నారు. వెంటనే రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ పార్టీ, దేశ ప్రజలకు, మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## మంత్రి హారీశ్‌రావు హామీతో రవాణా వాహనాల బంద్ తాత్కాలిక వాయిదా

**హైదరాబాద్(సైఫాబాద్), ఆగస్టు 10, ప్రభాతవార్త:** రవాణా రంగ కార్మికుల సమస్యలు పరిష్కారిస్తామని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి టి.హారీశ్‌రావు హామీ ఇవ్వడంతో 10వ తేదీ అర్ధరాత్రి నుంచి నిర్వహించ తలపెట్టిన రవాణా రంగ వాహనాల బంద్‌ను తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని తెలంగాణ రవాణా రంగ కార్మికుల ఐక్య కార్యాచరణ సమితి (జెఎసి) ప్రకటించింది. ఈ మేరకు గురువారం నాడిక్కడ జెఎసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జెఎసి కన్వీనర్ ఎస్.దయానంద్, కో-కన్వీనర్ రుద్రాక్ష మల్లేష్ తదితరులు మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కారించాలని ఈ నెల 5వ తేదీన అసెంబ్లీ ముట్టడి, 8వ తేదీన రవాణా శాఖ కార్యాలయం ముట్టడి చేపట్టామని అయినప్పటికి ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో రవాణా రంగ వాహనాల బంద్‌ను ప్రకటించడం జరిగిందన్నారు. బంద్‌కు పిలుపు నిచ్చిన నేపద్యంలో రాష్ట్ర మంత్రి హారీష్‌రావు శుక్రవారం జెఎసి నాయకులతో చర్చలు జరిపారని తమ సమస్యలపై సిఎం కెసిఆర్‌తో 15 రోజుల్లోగా చర్చించి పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారని, దీంతో ప్రస్తుతానికి బంద్‌ను వాయిదా వేయడం జరిగిందన్నారు. 15 రోజుల్లోగా తమ సమస్యలను పరిష్కారించకపోతే తిరిగి బంద్ చేపడతామని వారు హెచ్చరించారు. మంత్రిని కలిసిన వారిలో రామకృష్ణారెడ్డి, సంపత్‌రెడ్డి, మల్లేష్‌గౌడ్, శివకుమార్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రి హారీశ్‌రావుతో చర్చలు జరుపుతున్న జెఎసి నాయకులు

## జనగణన కులాల లెక్కలు తేల్చండి

### పదోన్నతుల్లో ఒబిసిలకు ప్రత్యేక రిజర్వేషన్

### పిసిసి మాజీ అధ్యక్షుడు వి. హనుమంతరావు

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** దేశంలోని వెనుకబడిన కులాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే కులాల వారిగా జనగణన చేపట్టాలని అపుడే వారి జనభా నిష్పత్తికి అనుగుణంగా ప్రణాళికలు తయారించవచ్చని మాజి పిసిసి అధ్యక్షుడు, మాజీఎంపి విహనుమంతరావు అన్నారు. గురువారం ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో ఒబిసి ఆల్ ఇండియా ఎంప్లాయిస్ ఫెడరేషన్ చేపట్టిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా ఎంత గొప్పగా వున్న చిన్న కులాల వారికి సాంఘికంగా సమానత్వం ఇంకా రాలేదని క్రిమిలేయర్ మొత్తానికే ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. పబ్లిక్ రంగ సంస్థలు ప్రైవేటు చేయడం మానివేయలని ఆయన డిమండ్ చేశారు.

ఒబిసిలకు ప్రత్యేకంగా మంత్రిత్వశాఖ పెట్టాలని ఒబిసిలకు ప్రమోషన్‌లలో కూడా రిజంర్వేషన్ కలిపించాలని, 50శాతం రిజర్వేషన్ గరిష్టపరిమితి ఎత్తివేయలని మండల్ కమీషన్ రికమండేషన్ ప్రకారం వెనుకబడిన తరగతులకు న్యాయం కలిపించాలని ఆయన కోరారు. ఒబిసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ ధర్నాలో మాజీ ఎంపిఆనంద్‌భాస్కర్, ఆల్‌ఇండియా ఫెడరేషన్ బ్యాకవర్డ్ క్లాస్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రటరీ కరుణానిధి టిపిసిసి వైస్ ప్రసిడెంట్ జగదీశ్వర్‌రావు, లాల్‌కృష్ణ, భాగ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.




గద్దర్, జహిర్‌అలీఖాన్ సంతాప సభలో పాల్గొన్న నేతలు

## ప్రపంచానికి జానపదాన్ని అందించిన గొప్ప నేత గద్దర్

**హైదరాబాద్(సైఫాబాద్), ఆగస్టు 10, ప్రభాతవార్త:** ప్రజా యుద్ధనౌక గద్దర్ ప్రపంచానికి జానపదాన్ని అందించిన మహాగొప్ప నేత అని పలువురు వక్తలు కొనియాడారు. గద్దర్ జీవించి లేకపోయినప్పటికి ఆయన రచనలు, సాహిత్యం, ఆట పాటలు ప్రజల హృదయాలలో చెరని ముద్రగా నిలిచిపోతాయని కొనియాడారు. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సూర్యలోక్ కాంప్లెక్స్‌లోని పిఇటి హాల్‌లో జరిగిన గద్దర్, సీనియర్ జర్నలిస్టు జహిర్ ఆలీ ఖాన్‌ల సంతాపసభలో దళిత సేన జాతీయ అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్టు జె.బి.రాజు, ఆర్‌పిఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బి.మహేష్‌బాబు, ఎస్‌టిఆర్‌ఎస్ అధ్యక్షుడు పోకల కిరణ్‌కుమార్, ఎస్‌జెఎస్ ప్రచారకులు మహ్మద్ ఇక్బాల్, బిసి, ఎస్సీ, ఎస్టీ, ఈడబ్ల్యూఎస్, మైనార్టి, ప్రజా సంఘాల జెఎసి ఛైర్మన్ గోల్లపల్లి దయానందరావు పీపుల్స్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ సి.హెచ్.బాలకృష్ణ తదితరులు ప్రసంగించారు. గద్దర్ అంతిమ యాత్రలో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా జహిర్‌ఆలీఖాన్ పాల్గొని ప్రాణాలను కోల్పోవడం దురదృష్టకరమన్నారు. హైదరాబాద్ నగరంలో గద్దర్ స్మారక చిహ్నాం ప్రాజెక్టును పది ఎకరాల్లో చేపట్టాలని, ఆయన విగ్రహాన్ని నెలకోల్పాలని, జానపద విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసి ఆయన పేరు పెట్టాలని, గద్దర్ పేరుమీద జానపద కళాకారులకు ప్రతి ఏడాది అవార్డులను ప్రదానం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కె.బి.శ్రీధర్, సుజీ ఓగిరాల తదితరుల పాల్గొన్నారు.

## బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి

### ఆల్ ఇండియా ఒబిసి ఉద్యోగుల ధర్నాలో ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** కేంద్రం-రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలల్లో బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రం ఖాళీగా ఉన్న 16లక్ష ఉద్యోగాలు భర్తీ చేయాలని పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం ఆల్‌ఇండియా ఓబిసి ఉద్యోగుల సంఘం అధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద భారీ ధర్నా నిర్వహించారు. దీనికి ఎంపి.ఆర్.కృష్ణయ్య, మాజీ ఎంపిలు విహెచ్, రాపోలు ఆనందభాస్కర్‌లు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టడానికి, చట్టబద్దమైన, రాజ్యాంగ పరమైన అవరోధాలు అడ్డంకులు ఏమీ లేవన్నారు. గతంలో పాలించిన కేంద్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేపోవడం, చిత్తశుద్ధి వ్యతిరేఖ వైఖరి అవలంభించడం మూలంగానే ప్రమోషన్లలో రిజర్వేషన్లు ఆగాయన్నారు. రాజ్యాంగబద్దమైన మండల్ కమిషన్ సైతం బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సుచేసిందని .. ఇటీవల సుప్రీంకోర్టు ఉత్తరప్రదేశ్ రిజర్వేషన్లు కేసు సందర్భంగా జనాభా ప్రకారం ఉద్యోగుల సంఖ్య లేకపోతే ఎస్సీ,ఎస్టీ రిజర్వే షన్లు పెట్టాలని తీర్పు చెప్పిందన్నారు. ఇలా అన్ని వైపుల నుంచి రిజర్వేషన్లు పెట్టాలని సిపార్సులు ఉన్నా కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తుందని విమర్శించారు. దీనిపై అన్ని పార్టీలతో తాము చర్చిస్తున్నామని పార్లమెంట్‌లో బిల్లుపెట్టి ఉద్యోగులకు న్యాయం జరిగే వరకు తాము ఉద్యమిస్తామని ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి కరుణానిధి, దానకర్ణాచారి, లాల్‌కృష్ణ, ప్రసాద్, మల్లేశం, క్రి వేణుమాధవ్, అనంతయ్య, భూమన్నయాదవ్, పాండు, శ్రీనివాస్‌గౌడ్, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వంలో ఆర్టీసి విలీనం.. ఉద్యోగులకు ఎన్నో ప్రయోజనాలు

### సమగ్ర అధ్యయనం కోసం ఎపికి టిఎస్‌ఆర్టీసి టిఎంయు బృందం



ఎపిఆర్టీసి ఎండి ద్వారకా తిరుమలరావును కలిసిన ఆర్టీసి తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎఆర్.రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.థామస్‌రెడ్డి, వర్కింగ్‌ప్రెసిడెంట్ కమలాకర్‌గౌడ్ తదితరులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 10, ప్రభాతవార్త:** ఆర్టీసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు కలుగు తాయని ఆర్టీసి తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏఆర్.రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.థామస్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కమలాకర్‌గౌడ్ వెల్లడించారు. ఇందులో భాగంగా విలీనం లాభ నష్టాలపై ఎపిలో అధ్యయనం చేసేందుకు టిఎస్‌ఆర్‌టిసి తెలంగాణ మజ్దూర్ యూనియన్ ప్రతినిధులు అక్కడి ఆర్టీసి హౌజ్‌లో ఆ సంస్థ ఎండి ద్వారకా తిరుమలరావు, ఈడీలలను కలిసి విలీనం విధివిధానాలపై సమాచారం సేకరించిన అనంతరం విలలీనం వల్ల ఆర్టీసి ఉద్యోగులకు సంబంధించి ఉత్పన్న మైన సమస్యలు ఏమైనా ఉన్నాయా అన్న విషయాలపై ఏపిజేఏసీ లమరావతి స్టేట్ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్, ఎపిపిటిడి(ఆర్టీసి) ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వలిశెట్టి దామోదర్‌రావులతో చర్చించారు. ఈ సందర్భంగా టిఎంయు రాష్ట్ర నాయకులు బొప్పరాజు దామోదర్ రావులను సత్కరించారు. అనంతరం ఆర్టీసి ఎండిని కలిశారు. ఉద్యోగులకు ఎపిలో హెల్త్‌స్కీం వల్ల ఉన్న ఇబ్బందులపైన, ఆర్టీసి హాస్పిటల్ ద్వారా పాతపద్దతిలో జరిగిన ట్రీట్‌మెంట్ పైన వివరాలు సేకరిం చారు. అనంతరం ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో దామోదర్‌రావుతో పాటు కోశాధికారి ఎండి సిద్దిక్, ఎం.శంకరావు తదితర ఈయు బృందంతో కలిసి విలీన సమయంలో తీసుకున్న చర్యలపై, అనంతరం వచ్చిన సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపైన, యూనియన్ నిర్మాణంలో తీసుకున్న మార్పులపైన యూనియన్ రిజిస్ట్రేషన్ మార్చుకున్న విధానంపై చర్చించారు. పూర్తి వివరాలు అధ్యయనం చేసి సమగ్రమైన నివేదికను తయారు చేసి ఆర్టీసి యాజమాన్యానికి, ప్రభుత్వానికి ఇస్తామని థామస్‌రెడ్డి వివరించారు.

## తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు వేద పాఠశాలల, పండితుల దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్ (నాంపల్లి), ఆగస్టు 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు వేద పాఠశాలలకు ఇచ్చే గ్రాంటు, వేద పండితులకు నెలవారీ గౌరవ భృతికి సంబంధించి ఆన్‌లైన్ పద్ధతిలో దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. ఈ నెల 17 గురువారం నుండి వీటికి సంబంధించిన దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. వార్షిక గ్రాంటు గానీ, గౌరవ భృతికి గాని అర్హులైన బ్రాహ్మణులు తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు వెబ్‌సైట్ హెచ్‌టిటిపిఎస్:// బ్రాహ్మిణ్‌పరిషత్.తెలంగాణ.జీఓవి.ఇన్ ను సందర్శించి అందులో పేర్కొన్న మార్గదర్శకాలను క్షుణ్ణంగా చదివి సంబంధిత పోర్టల్ తెరిచి సరైన యోగ్యతా, ధృవపత్రాలను జతచేసి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన వేద పాఠశాలల నిర్వాహకులు, 60ఏళ్ల వయస్సు పైబడిన వేద, శాస్త్ర పండితులు సరైన ధృవ, యోగ్యతాపత్రాలను జతచేసి ఈ అవ కాశా న్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కెసిఆర్, కెటిఆర్ 'కరోనా'గా మారితే రేవంత్ వ్యాక్సిన్ అయ్యారు

### జిహెచ్‌ఎంసి ఫ్లోర్ లీడర్



**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** రాష్ట్రానికి కెసిఆర్, కెటిఆర్ కరోనా లా మారితే రేవంత్‌రెడ్డి వాక్సిన్ అయ్యారని జిహెచ్‌ఎంసి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ దుయ్యబట్టారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ట్విట్టర్ మంత్రి కెటిఆర్ స్పందన ఖండిస్తున్నామని అన్నారు. సోనియాగాంధీ తెలంగాణ ఇవ్వకపోతే దర్గాదగ్గర మీరు అడుక్కొనేవారని ఆయన అన్నారు. కెటిఆర్ నువ్వు రాజకీయాల్లో మాకంటే జూనియర్ వి, కాళేశ్వరం కట్టి కోట్లు దోచుకున్నారు. మమ్మల్ని కరెంటు గెలిపిస్తుందని చెబుతున్న కెసిఆర్ ఆనాడు చంద్రబాబుతో ఎలా కరెంటు ఇవ్వొచ్చో ఎందుకు చెప్పలేదని ఆయన నిందించారు.

## నిరుద్యోగులకు 'అగ్నిపరీక్ష'

### ట్విట్టర్‌లో టిపిపిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** తెలంగాణ పాలకులు గత తొమ్మిదేళ్ళుగా ఉద్యోగాల నియమాకం చేపట్టకుండా ఎన్నికల ముందు ఓట్లు సీట్లే లక్ష్యంగా నిరుద్యోగులకు అగ్ని పరీక్ష పెడుతున్నారని ట్వీట్టర్‌లో ఎక్‌లో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. గ్రూప్-2 పరీక్షల వాయిదాకు లక్షలాది మంది చేస్తొన్నడిమాండ్‌పై సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.తొమ్మిదేళ్ళు నీరోలా నిరుద్యోగుల డిమాండ్‌ను పెడచెవినపెట్టి ఇపుడు హడావిడి చేయడం నీ స్వార్థరాజకీయాలకు యువతను బలిచేయకని సలహా ఇచ్చారు. గ్రూప్ -2పరీక్షకు ఆగస్టు29,30 తేదిలను ఖరారు చేశారు. కానీ ఆగస్టు1 నుంచి 23 వరకు గురుకుల బోర్డుకు సంబంధించిన పరీక్ష తేదిలు ఉన్నాయని అభ్యర్థులు గ్రూప్ -2 వాయిదా కోరుతున్నారు. వీటి సెలబస్ కూడా వేరువేరుగా వుండటంతో ప్రిపరేషన్ ఇబ్బందిగా మారింది. గ్రూప్-2లో ఆర్థికశాస్త్రం సిలబస్ గతం కంటే 70శాతం ఎక్కువ చేశారు. గ్రూప్ -2 పరీక్షను మూడు నెలలు వాయిదా వేయాలని మానవత దృక్పథంతో నిరు ద్యోగుల సమస్య అర్థం చేసుకొని వెసులుబాటు కలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# రాహుల్‌గాంధీ ఫ్లయింగ్ కిస్ వివాదం

## మీకొచ్చిన ఇబ్బంది ఏమిటి?: ప్రియాంకా చతుర్వేది



**ముంబయి, ఆగస్టు 10:** మోడీ ప్రభుత్వంపై అవిశ్వాసంపై చర్చ సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అధికార పక్ష సభ్యులకు ఫ్లయింగ్ కిస్ ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే కేంద్ర మంత్రి స్మృతి ఇరానీకి రాహుల్ కిస్ ఇచ్చారంటూ ఎన్డీయే సభ్యులునిరసన వ్యక్తం చేశారు. మరోవైపు ఈ అంశంపై ఉద్ధవ్ థాకరేకు చెందిన శివసేన పార్టీ ఎంపి ప్రియాంకా చతుర్వేది ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాహుల్ ఫ్లయింగ్ కిస్‌లో తప్పేమీ లేదని, ఆయన చర్యలో ఆత్మీయతకనిపిస్తోందని చెప్పారు.సభలో రాహుల్ మాట్లాడుతుండగా కేంద్ర మంత్రులంతా నిలబడి ఉన్నారని, రాహుల్ ప్రసంగాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారని ప్రియాంక విమర్శించారు. అయినప్పటికీ రాహుల్ ఆగ్రహానికి గురి కాకుండా ఆత్మీయతను పంచేలా వ్యవహరించారన్నారు. రాహుల్ చర్య వల్ల మీకొచ్చిన ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు. ఇతరులపై అంతులేని ద్వేషాన్ని కక్కడానికి మీరు అలవాటు పడిపోయారని ప్రేమ, ఆత్మీయతను పంచడాన్ని మీరు అర్థం చేసుకోలేరని అధికార పక్ష నేతలను దుయ్యబట్టారు. రాహుల్ గాంధీ ఎంపి పదవిపై వేటు వేశారని, అధికారిక బంగ్లా నుంచివెళ్లగొట్టారని అయినా కోర్టులో కేసు గెలిచి ఆయన పార్లమెం టులో మళ్లీ అడుగుపెట్టారని ప్రియాంక అన్నారు. ఇంతచేసినా మీమీద రాహుల్ ద్వేషాన్ని ప్రదర్శించలేదని, ప్రమనే వ్యక్తం చేశారని చెప్పారు. మీకు ఏదైనా సమస్య ఉంటే అదిమీ సమస్యే తప్ప ఇతరుల సమస్య కాదని అన్నారు.

### కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్రం నిధులు ఇవ్వలేదు..

# నిరూపిస్తే రాజీనామా చేస్తాం

## లోక్‌సభలో బిఆర్ఎస్ పక్ష నేత నామా నాగేశ్వరరావు, నిషికాంత్ దూబేపై ప్రివిలేజ్ నోటీసు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 10:** కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్రం ఒక్క పైసా కూడా ఇవ్వలేదని బిఆర్ఎస్ లోక్‌సభా పక్ష నేత నామా నాగేశ్వరరావు లోక్‌సభలో వెల్లడించారు. కేంద్రం నిధులు ఇచ్చినట్లు నిరూపిస్తే బిఆర్ఎస్ ఎంపీలంతా రాజీనామా చేస్తామన్నారు. అవిశ్వాస తీర్మానంపై చర్చలో భాగంగా మాట్లాడిన నామా... బిజెపి ఎంపీలు అబద్ధం చెప్పారన్నారు. సభను తప్పుదోవ పట్టించారని విమర్శించారు. ఈ మేరకు బిజెపి ఎంపీ నిషికాంత్ దూబేపై బిఆర్ఎస్ ఎంపీలు ప్రివిలేజ్ నోటీస్ ఇచ్చారు. తొమ్మిదేళ్లుగా తెలంగాణకు కేంద్రం తీవ్ర అన్యాయం చేస్తోందని, విభజన చట్టం ప్రకారం తెలంగాణలో ఉక్కు కర్మాగారం, కోచ్ ఫ్యాక్టరీ, ఐఐఎం ఏర్పాటు చేయాల్సి ఉన్నా పట్టించుకోలేదన్నారు. పైగా మహారాష్ట్ర,గుజరాత్‌లలో కోచ్ ఫ్యాక్టరీలు ఏర్పాటు చేశారన్నారు.ప్రగతిబాటలో పయనిస్తున్న తెలంగాణకు కేంద్రం ఇప్పటికైనా బాసటగా నిలిస్తే మరింత అభివృద్ధి చెందుతాం అని అన్నారు. అయితే, నామా తప్పుడు సమాచారం చెబుతున్నారంటూ బిజెపి ఎంపీ నిషికాంత్ దూబె పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు భారత ప్రభుత్వం రూ.86వేల కోట్లు ఇచ్చిందన్నారు. ఈ క్రమంలో ఎంపీ నిషికాంత్‌పై గురువారం బిఆర్ఎస్ ఎంపీలు ప్రివిలేజ్ నోటీస్ ఇచ్చారు. కాగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన జరిగి తొమ్మిదేళ్లు అవుతున్నా... విభజన చట్టంలోని ఇంకా కొన్ని హామీలను కేంద్రం నెరవేర్చలేదని ఎంపీ నామా గుర్తు చేశారు. కాజీపేటకు రైల్వేకోచ్ ఫ్యాక్టరీని మంజూరు చేయాలని... ఆ విషయం విభజన చట్టంలో కూడా ఉందని ఎన్నిసార్లు అడిగిన ఉలుకుపలుకు లేదని దుయ్యబట్టారు. ఆ కోచ్ ఫ్యాక్టరీలను మహారాష్ట్ర గుజరాత్‌కు తరలించి.. తెలంగాణకు కోచ్ రిపేర్ ఫ్యాక్టరీని ఇచ్చారని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని ఎప్పటి నుంచో అడుడుతున్నామని, రాష్ట్రానికి మెడికల్ కాలేజీలు, నవోదయ విద్యా సంస్థలు ఇవ్వట్లేదని నామా విమర్శలు చేశారు. వీటి కోసం ఎన్నిసార్లు లేఖలు రాసినా స్పందన లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత యుపిఏ ప్రభుత్వం హయాంలో మంజూరు చేసిన ఐటీఐఆర్ ప్రాజెక్టును కేంద్రం రద్దు చేసిందని గుర్తు చేశారు. అసలు రాష్ట్రంపై మోడీ ప్రభుత్వం ఎందుకంత వివక్ష చూపిస్తోందని ధ్వజమెత్తారు. తెలంగాణ కూడా దేశంలో భాగమే కదా అని ఎంపీ నామా పేర్కొన్నారు.

# ప్రభుత్వాస్పత్రుల్లో రికార్డు స్థాయిలో 72.8 శాతం ప్రసవాలు

## వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు హర్షం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 10:** ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పుల సంఖ్య గణనీయంగా పెరగడం పట్ల వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు హర్షం వ్యక్తం చేశారు. జూలై నెలలో రాష్ట్ర వ్యాప్తంగా రికార్డు స్థాయిలో 72.8 శాతం ప్రసవాలు... ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరిగాయని చెప్పారు. వైద్యారోగ్యశాఖ పరిధిలోని వివిధ ఆరోగ్య కార్యక్రమాల అమలు, పనితీరుపై ఆయన అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు కేవలం 30శాతం ప్రసవాలు మాత్రమే జరిగేవని గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పడ్డాక అత్యధికంగా నారాయణపేట జిల్లాలో 86.9శాతం,మెదక్ జిల్లాలో 83.5శాతం జోగులాంబ గద్వాల జిల్లాలో 81.1 శాతం ప్రసవాలు నమోదయ్యాయని వివరించారు.మరోవైపు వరంగల్, హనుమకొండ,సూర్యపేట,నిర్మల్ జిల్లాల్లో అత్యధికంగా ప్రైవేట్‌లో ప్రసవాలు అవుతున్నాయని హరీశ్‌రావు తెలిపారు. ఈ మేరకు ఆయా ప్రాంతాల్లో వైద్యాధికారులు మరింత మెరుగుపడేలా పనిచేయాలని ఆదేశించారు. వైద్యారోగ్య రంగంలో అన్ని విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న జోగులాంబ గద్వాల,మెదక్,నాగర్‌కర్నూల్ జిల్లాలను మంత్రి అభినందించారు. గర్భిణుల కోసం ప్రత్యేకంగా అందుబాటులోకి తెచ్చిన టీఫా స్కాన్‌ల ద్వారా ఇప్పటి వరకు 32,000 పరీక్షలు చేసినట్లు ప్రకటించారు. నవజాత శిశువుల సంరక్షణ కోసం నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఎన్‌సియూలను పది రోజుల్లోపు ప్రారంభించాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ సమీక్షలో హెల్త్ సెక్రటరీ రిజ్వి, సిఎం ఓఎస్డీ గంగాధర్, టిఎస్ఎంఐడిసి ఎండీ చంద్రశేఖర్‌రెడ్డి అన్ని జిల్లాల వైద్యాధికారులు,ప్రోగ్రాం ఆఫీసర్లు పాల్గొన్నారు.

**పాలమూరు-రంగారెడ్డికి పర్యావరణ అనుమతులు మంజూరు**

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు మంజూరయ్యాయని ఆర్థిక మంత్రి హరీశ్‌రావు తెలిపారు. కుట్రలను ఛేదించి, కేసులను అధిగమించి... దశాబ్దాలుగా అన్యాయానికి,వివక్షకు గురైన పాలమూరుకు కృష్ణమ్మ పరుగు పరుగున రానుందని తెలిపారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు సాధించడం సిఎం కెసిఆర్ సాధించిన మరో అపూర్వ చారిత్రాత్మక విజయం అని పేర్కొన్నారు.

# మెట్రోతో కాలుష్యం, రద్దీ నియంత్రణ

**వ్యవస్థీకృత ప్రజారవాణా బలోపేతంతోనే విశ్వనగరం**

**ఎంజిబిఎస్ నుంచి ఎయిర్‌పోర్టు వరకు మెట్రో పొడిగింపు పరిశీలన**

**లక్డీకాపూల్-బిహెచ్ఇఎల్, నాగోల్-ఎల్‌బినగర్ కోసం రూ.9,100 కోట్ల ప్రతిపాదన**

**మెట్రో విస్తరణపై పురపాలక మంత్రి కెటిఆర్ ఉన్నతస్థాయి సమావేశం**



గురువారం హైదరాబాద్ మెట్రో రైల్‌భవన్‌లో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో మెట్రో రైలుమార్గం మాస్టర్ ప్లాన్‌పై సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త :** హైదరబాద్ విశ్వనగరంగా ఎదగాలంటే వ్యవస్థీకృతంగా బలమైన ప్రజారవాణా వ్యవస్థ వుండాలని పురపాలకశాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. గురువారం హైదరాబాద్ మెట్రో రైల్ భవన్‌లో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో మెట్రో రైలుమార్గం మాస్టర్ ప్లాన్ పై పురపాలక శాఖ మంత్రి తారక రామారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సమీక్ష సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ భవిష్యత్ కోసం భారీగా మెట్రో విస్తరణ అవసరమని రామారావు చెప్పారు. మెట్రో డిపో కోసం అవసరమైన 48 ఎకరాల భూమిని అప్పగించాలని జి ఎం ఆర్ వర్గాలకు ఆదేశం ఇచ్చారు. ఇప్పటికే కెసిఆర్ చొరవతో హైదరాబాద్‌లో ప్రజారవాణా వ్యవస్థ భారీగా విస్తరిస్తున్నది. హైదరాబాద్ అంతకంతకు విస్తరిస్తుండటంతో నగరంలో ట్రాఫిక్, రద్దీ కాలుష్యం పెరుగు తున్నదని దీనిని తగ్గిం చాలంటే మెట్రో విస్తరణ పనులు వేగిరతరం చేయాల్సిన అవసరం వుందని మంత్రి కెటిఆర్ అన్నారు. భారీ పెట్టుబడులు వస్తేనే హైదర రాబాద్ విశ్వ నగరంగా ఎదుగుతుందని అందుకే ప్రజారవాణ వ్యవస్తను బలోపేతం చేయడానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని ఆయన అన్నారు. మెట్రో ప్రస్తుతం కార్యకలాపాలు నిర్వహిస్తున్న కారిడార్లలో మరిన్ని కోచ్‌లను పెంచాలని ఆయన సూచించారు. మెట్రో లాస్ట్ మైల్ కనెక్టివిటి పైన దృష్టి కేంద్రీకరి మరిన్ని ఫీడర్ సర్వీస్‌లను ప్రారంభిస్తే ప్రస్తుతం ఐదులక్షల మంది ప్రయాణిస్తున్న మెట్రో సామర్థ్యాన్ని రెట్టింపు చేసేందుకు అవకాశాలు ఉన్నాయన్నారు.లకిడికాపూల్ నుంచి బిహెచ్ ఇఎల్, ఎల్బీనగర్ నుంచి నాగోల్ వరకు మెట్రో మార్గం విస్తరించడానికి 9100కోట్లతో ప్రతిపాదన కేంద్రప్రభుత్వంకు చేయగా ఉన్నతాధికారులలో సమన్వయం చేసుకోవాలని సూచించారని కెటిఆర్ ప్రకటించారు. తాజాగా మెట్రోలైన్‌ని భారీగా విస్తరించాలన్న ప్రభుత్వనిర్ణయం మేరకు ఆయ మార్గాలలో వెంటనే సర్వేలను చేపట్టి ప్రాథమిక నివేదిక రూపొందించాలని ఆయన సూచించారు. అనంతరం అభ్యంతారాలు స్వీకరించి డిటైల్డ్ రిపోర్టును కూడా తయారించాలని మెట్రో అధికారులను ఆయన కోరారు. మెట్రో విస్తరణ కోసం నిధులు సేకరణకు అవకాశాలు కూడా పరిశీలించాలని ఆయన సూచించారు. హైదరబాద్, మేడ్చల్, సంగారెడ్డి, జిల్లాల కలెక్టర్లు మెట్రో స్టేషన్‌ల నిర్మాణంకు కార్, ద్విచక్రవాహనాల పార్కింగ్ కోసం ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఖాళీ జాగలు గుర్తించాలని ఆయన ఆదేశించారు. ఉన్నతస్థాయి సమీక్షలో మెట్రో ఎండి ఎన్వీఎస్ రెడ్డి ఎయిర్పోర్ట్ మెట్రో ఎక్స్ప్రెస్ వే తోపాటు ప్రభుత్వం ప్రకటించిన మెట్రోరైల్ మాస్టర్ ప్లాన్‌పైన తమ వద్ద ఉన్న ప్రణాళికలపైన సవివరమై నివేదిక అందజేశారు. హైదరాబాద్ మొదటి దశ మెట్రో రైల్ నిర్మాణం సమయంలో అనేక సవాళ్ళు ఎదుర్కొని విజయవంతగా పనిచేస్తున్నదని ఆయన తెలిపారు. రెండోదశలో తలెత్తే సవాళ్ళను కూడా అంచనా వేసుకొని వాటిని కూడా పరిష్కరించుకుంటూ ఎలా వెళ్ళాలో ఆయన వివరించారు. ఎమ్ ఐ ఎం శాసనసభ పక్షనేత అక్బరుద్దీన్ ఓవైసి మంత్రితి కెటిఆర్‌తో సమావేశమైనారు. పాతబస్తీ మెట్రో కారిడార్ పనులను వేగంగా ముందుకు తీసుకెళ్ళాలని మంత్రి కెటిఆర్‌కు ఆయన విజ్ఞప్తి చేశారు. కెటిఆర్ స్పందిస్తూ పాతబస్తీలో మెట్రో కారిడార్‌కు అవసరమైన భూసేకరణ పూర్తి అయితే నిర్మాణపు పనులు ప్రారంభం అవుతాయని ఆయన తెలిపారు. మహాత్మాగాంధీ బస్‌స్టేషన్ నుంచి ఫలక్నుమా వరకు ఉన్న మార్గం శంషాబాద్ ఏయిర్పోర్ట్ వరకు పొడిగించేందుకు ఉన్న అవకాశాలు పరిశీలించాలని కెటిఆర్ అధికారులను కోరారు.

# చంద్రయాన్-3కు పోటీగా రష్యా లూనా-25!



**మాస్కో, ఆగస్టు 10:** చంద్రుని దక్షిణ ధ్రువ ప్రాంతాన్ని ముందుగా చేరుకోవడానికి భారత్‌తో రష్యా పోటీ పడుతోంది. రష్యా దాదాపు ఐదు దశాబ్దాల తర్వాత ఆగస్టు 11న తన మొదటి చంద్ర ల్యాండింగ్ మిషన్‌ను ప్రారంభించనుంది. జులై 14న శ్రీహరికోట నుంచి భారత్ చంద్రయాన్-3 ప్రయోగించింది. చంద్రయాన్-3 ఆగస్టు 23న చంద్రుడిపై ల్యాండ్ కానుంది. భారత్ ప్రయోగం చేసిన 28 రోజుల తర్వాత రష్యా లూనా-25 అంతరిక్ష నౌకను శుక్రవారం ప్రయోగించ నుంది. రష్యా లూనా-25, చంద్రయాన్-3 ఒకే సమయంలో చంద్రుడిపై దిగనున్నాయి. రష్యా అంతరిక్ష సంస్థ రోస్కోస్మోస్ తన లూనా-25 వ్యోమనౌక చంద్రునిపైకి వెళ్లడానికి ఐదు రోజులు పడుతుందని, ఆపై ధ్రువానికి సమీపంలో ఉన్న మూడు సాధ్యమైన ల్యాండింగ్ సైట్‌లలో ఒకదానిపైకి దిగడానికి ముందు చంద్ర కక్ష్యలో 5-7 రోజులు గడుపుతుందని రష్యా స్పేస్ సెంటర్ రోస్కోస్మోస్ తెలిపింది. దాదాపు ఒకే ల్యాండింగ్ షెడ్యూల్ ఉన్నప్పటికీ, రెండు ల్యాండింగ్ మిషన్‌లు వేర్వేరు ల్యాండింగ్ ప్రాంతాల్లో ల్యాండ్ అవుతాయని పేర్కొంది. అవి ఒకదానికొకటి ఢీకొనే ప్రమాదం లేదని స్పష్టం చేసింది. చంద్రునిపై ప్రతి ఒకక్కరికీ తగినంత స్థలం ఉందని చెప్పింది. చంద్రయాన్-3 ల్యాండర్ 1,752 కిలోల బరువుతో పోలిస్తే, నాలుగు కాళ్ల రష్యన్ ల్యాండర్ 800 కిలోల బరువు ఉంటుంది. ల్యాండింగ్ విజయవంతమైతే, చంద్రయాన్-3 ల్యాండర్, రోవర్ తమ ప్రయోగాలను 14 ఎర్త్ డేస్ పాటు నిర్వహిస్తుండగా, లూనా-25 ఒక సంవత్సరం పాటు చంద్రునిపై పని చేస్తుంది. 1.8 టన్నుల బరువుతో, 31 కిలోల శాస్త్రీయ పరికరాలను మోసుకెళ్లే లూనా-25 మానవ జీవితానికి తోడ్పడే ఘనీభవించిన నీటి ఉనికిని పరీక్షించడానికి 15 సెంటీమీటర్ల లోతు నుంచి రాతి నమూనాలను తీయడానికి ఒక స్కూప్‌ను ఉపయోగిస్తుంది. లూనా-25 సాఫ్ట్-ల్యాండింగ్‌ను ప్రాక్టీస్ చేయాలి, మట్టి నమూనాలను తీసుకొని విశ్లేషించాలి, దీర్ఘకాలిక శాస్త్రీయ పరిశోధనలు చేయాలి' అని రష్యా అంతరిక్ష సంస్థ ప్రకటనలో తెలిపింది. లూనా-25 ప్రయోగం కోసం రష్యా ఫార్ ఈస్ట్‌లోని వోస్టోచ్నీ కాస్మోడ్రోమ్‌లో సోయుజ్ రాకెట్‌ను ఏర్పాటు చేసినట్లు రోస్కోస్మోస్ తెలిపారు. వాస్తవానికి అక్టోబర్ 2021కి ప్లాన్ చేసిన ఈ ప్రయోగం దాదాపు రెండేళ్లపాటు వాయిదా పడింది. యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ తన పైలట్-డి నావిగేషన్ కెమెరాను లూనా-25కి జోడించడం ద్వారా పరీక్షించాలని ప్లాన్‌చేసింది. అయితే గత యేడాది ఫిబ్రవరిలో రష్యా ఉక్రెయిన్‌పై దాడి చేసిన తర్వాత ప్రాజెక్ట్‌తో దాని సంబంధాలను తెంచుకుంది.



రాంపల్లి చౌరస్తాలో ఆజాదికా అమృత్ మహోత్సవంలో పాల్గొని ప్రమిదలతో నాయకులను ప్రమాణం చేయిస్తున్న బిజెపి రాష్ట్ర ఇన్‌చార్జి తరుణ్‌చుగ్, జిల్లా అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి తదితరులు

# సంస్థాగతంగా బిజెపిని మరింత బలోపేతం చేయాలి

## బిజెపి రాష్ట్ర ఇన్‌చార్జి తరుణ్‌చుగ్

**కీసర (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), ఆగస్టు 10, ప్రభాతవార్త:** బిజెపిని సంస్థాగతంగ మరింత బలోపేతం చేయాలని, ఎన్నికలు సమీపిస్తున్నందున నాయకులు ప్రజల్లో ఉండాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర బిజెపి ఇన్‌చార్జి తరుణ్‌చుగ్ సూచించారు. గురువారం సాయంత్రం మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాల్టీలోని రాంపల్లి చౌరస్తా వద్ద 75సంవత్సరాల స్వాతంత్ర్య ఉత్సవాల సందర్భంగ ఆజాది కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అదే విధంగ మేడ్చల్ జిల్లా బిజెపి కార్యవర్గ సమావేశం జిల్లా బిజెపి అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. రాంపల్లి చౌరస్తా రెస్టో హాల్‌లో ఆ సమావేశం జరిగింది. స్వాతంత్ర్య ఉత్సవాల ఆజాది కా మహోత్సవ కార్యక్రమంలో బిజెపి ఇన్‌చార్జి తరుణ్‌చుగ్ పార్టీ శ్రేణులతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర బిజెపి ఇన్‌చార్జి తరుణ్‌చుగ్ మాట్లాడుతూ బిజెపి నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకోవాలన్నారు. వాటిని పరిష్కరించే దిశలో నాయకులు పనిచేయాలన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నందున ప్రజాక్షేత్రంలో నాయకులు ఉండి ప్రజల సమస్యలు తెలుసుకోవాలన్నారు. ఆ తరువాత జ్యోతి ప్రమిదలతో పార్టీ నాయకులతో మేరీ మాటి-మేరీ దేశ్ అనే నినాదంతో ప్రమాణం చేయించారు. ఎంతో మంది సైనికుల ప్రాణత్యాగాలు గుర్తు చేస్తూ భారతదేశ సార్వభౌమత్వాన్ని ఐక్యతను పెంపొందించుకుని మరోసారి అందరం కలిసికట్టుగా ఉండి భారతదేశాన్ని విశ్వగురు స్థానంలో ఉంచటంతో మనందరం కలిసికట్టుగా ఉండాలని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్ఫూర్తితో ఇంకా ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కొంపల్లి మోహన్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి వేముల నరేందర్‌రావు, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు బుద్ది శ్రీనివాస్, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శులు జిల్లాల తిరుమలరెడ్డి, కూరపాటి విజయ్, విగ్నేశ్వర్, జిల్లా కార్యదర్శి శ్యామ్‌సుందర్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

# అరవింద్ ఎక్కడకు వెళ్తే అక్కడ పోటీ చేసి ఓడిస్తా

## ఆయన నోటీకి అదుపులేకుండా పోతోంది: ఎమ్మెల్సీ కవిత



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 10:** నిజామాబాద్ బిజెపి ఎంపీ ధర్మపురి అరవింద్‌పై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత నిప్పులు చెరిగారు. అరవింద్ ఎక్కడ పోటీ చేసినా.... వెంటపడి ఓడిస్తానని కవిత హెచ్చరించారు. నేను ఎక్కడ పోను బిడ్డా... నిజామాబాదే అని ఆమె తేల్చి చెప్పారు. గురువారంనాడు బిఆరెస్ఎల్పీ కార్యాలయంలో కవిత మీడియాతో మాట్లాడారు. నిజామాబాద్ ఎంపీ ఏదో రకరకాలుగా మాట్లాడుతున్నారని కవిత ధ్వజమెత్తారు. నేనే ఇది వరకే చెప్పాను. అందరి సాక్షిగానే చెప్పాను. అరవింద్ నీవు ఎక్కడ నిలబడ్డా.. వచ్చి నీ వెంటబడి ఓడిస్తా అని కవిత పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని ఆయన చెబుతున్నాడట. ఎంపీకి పోను... ఎమ్మెల్యేగానే కోరుట్లలో పోటీ చేస్తానని అరవింద్ అంటుండట... నేను ఎక్కడ పోను బిడ్డా... నిజామాబాద్ పార్లమెంట్‌కు వస్తా... కచ్చితంగా గెలుస్తా.. నాది నిజామాబాద్... నా సొంతూరు నా అత్తగారి ఊరు అని కవిత తెలిపారు. నేను ఇంతకు ముందే చెప్పిన... బతికున్నా చనిపోయినా... రేపు నా కట్టే కాలేది కూడా నిజామాబాద్‌లోనే అని కవిత అన్నారు. కచ్చితంగా నిజామాబాద్ నుంచే పార్లమెంట్ పోటీ చేస్తా... నేను పారిపోయేది లేదు. నువ్వే కోరుట్ల పోతా... అక్కడ పోతా... ఇక్కడ పోతా అని అంటున్నవట.కోరుట్లకు పో.. అక్కడకు కూడా వచ్చి నిన్ను ఓడిస్తా... నువ్వు ఎక్కడన్న పో... సర్పంచ్‌గా,ఎంపీటీసీ,ఎమ్మెల్యేగా పోటీ చేస్తవ.. నిన్ను వదిలిపెట్ట... ఫస్ట్ వాగడం తగ్గించుకో, తెలంగాణకు పార్లమెంట్‌లో ఏం అడగాలనేది నేర్చుకోండి. కొంచెం మర్యాదలు నేర్చుకోండి. మహేశ్‌కుమార్ గౌడ్ ఇష్టమొచ్చినట్లు మాట్లాడు తున్నాడు. బిజెపి, కాంగ్రెస్ నాయకులు ఎన్ని మాట్లాడినా కెసిఆర్‌ను ఆశీర్వదిస్తారు అని కవిత పేర్కొన్నారు. అరవింద్ అన్‌పార్లమెంటరీ లాంగ్వేజ్ మాట్లాడుతున్నారని ఆమె ధ్వజమెత్తారు. గ్రామీణ ప్రాంతాల పిల్లలకు ఐటీ జాబ్స్ వస్తే ఎందుకంత అక్కసు,కడుపుమంట అని ప్రతిపక్షాలను ఆమె నిలదీశారు. నిజామాబాద్ జిల్లాలో ఐటీ టవర్ ప్రారంభించి మంచి మంచి కంపెనీలను తీసుకొచ్చామని తెలిపారు. ఆ కంపెనీల్లో స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించామబని, మొత్తం కెపాసిటీ 750 ఉంటే..ఇప్పటికే దాదాపు 280 మందికి కాల్ లెటర్స్ ఇచ్చి ఉద్యోగాల్లో చేర్పించి, వారి సమక్షంలోనే ఐటీ టవర్‌ను ప్రారంభించుకున్నామన్నారు. అది చూసి ప్రతిపక్షాలు ఉలిక్కి పడ్డాయని, బిజెపి కావొచ్చు, కాంగ్రెస్ కావొచ్చు అని పేర్కొన్నారు.

# 24 గంటల కరెంట్ ఇస్తున్నట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తా

## లోక్‌సభలో తెలుగులో బిజెపి ఎంపి బండి సంజయ్ ప్రసంగం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 10:** తెలంగాణలో 24 గంటల కరెంట్ ఇస్తున్నట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తానని కరీంనగర్ బిజెపి ఎంపీ బండి సంజయ్ సవాల్ విసిరారు. లోక్‌సభలో అవిశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ... కాంగ్రెస్,బిఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. అవిశ్వాసం ఎందుకు ప్రవేశపెట్టారో వారికే క్లారిటీ లేదని, ప్రతిపక్ష పార్టీ నాయకుడి వ్యవహారం చూసిన తర్వాత ప్రపంచమంతా నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ముద్దులు పెడతారని, ఫ్లయింగ్ కిస్‌లు ఇస్తున్నారని, మరోసారి కౌగలించుకుంటారు. ఒకసారి కన్ను కొడతారు. ఆయన వ్యవహార శైలి చూస్తే గజనీ గుర్తొస్తాడు అని రాహుల్‌గాంధీపై విమర్శలు చేశారు. ప్రజల విశ్వాసం కోల్పోయిన వారే అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడితే ప్రజలు సహించే స్థితి లేరన్నారు. ఏ కాంగీ, బెంగాల్ కా దీదీ, ఢిల్లీ కా కేజీ,బిహార్ కా జేడీ, తెలంగాణ కా కేడీ,వీళ్లతోని ఏమీ కాదు, ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం శక్తివంతమైందని, భారత దేశ నిర్మాణం కోసం కృషి చేస్తోందన్నారు. నా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టిన దేవాలయం ఈ పార్లమెంట్, నీళ్లు,నిధులు,నియామకాలు, మా పాలన మాకు కావాలని 1400 మంది బలిదానం అయని తర్వాత సాధించుకున్న రాష్ట్రం తెలంగాణ, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలోనే తెలంగాణ కోసం 1400 మంది అమరులయ్యారు. రివాల్వర్‌తో కాల్చుకున్నారు. రైలు వస్తుంటే, జై తెలంగాణ అని ఎదురెళ్లి ఆత్మ బలిదానం చేసుకున్నారు. అయినా, కాంగ్రెస్.. తెలంగాణ ఇవ్వలేదన్నారు. ఇదే లోక్‌సభ వేదికగా తెలంగాణ చిన్నమ్మ స్వర్గీయ సుష్మాస్వరాజ్... తెలంగాణ యువకులారా ఆత్మహత్యలు చేసుకోవద్దని పిలుపునిచ్చారు. మీరు కోరుకున్న తెలంగాణ ఇవ్వడానికి మేం సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. మీరు తెలంగాణ ఇస్తారా? లేదంటే మేం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇస్తాం అని కాంగ్రెస్‌ను హెచ్చరించారు. ఆ తర్వాత కాంగ్రెస్ బిల్లు పెడితే బిజెపి మద్దతుతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని చిన్న రాష్ట్రాలకు బిజెపి అనుకూలం, 1997లో చిన్న రాష్ట్రాలకు అనుకూలంగా బిజెపి తీర్మానం చేసిందని వివరించారు. పిఎంఎవై పథకం కింద ఇంటి నిర్మాణం కోసం రూ.2.50 లక్షల చొప్పున నరేంద్రమోడీ ప్రభుత్వం ఇస్తే.. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో మోసం చేశారన్నారు. జల్ జీవన్ మిషన్ కింద కేంద్రం ఇచ్చే నిధులను దోచుకున్నారు. గరీబ్ కళ్యాణ్‌యోజన పథకం కింద పేదలకు కేంద్ర ప్రభుత్వం బియ్యం ఇస్తే లబ్దిదారుల నుంచి బిఆర్ఎస్ నేతలు దబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ రైతులు,యువత ఆర్టీసి కార్మికులు , ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్య చేసుకుంటే సిఎం వెళ్లలేదని, ఒకటో తేదికి జీతాలు ఇవ్వట్లేదన్నారు.

# ఆరు విడతల్లో డబుల్‌బెడ్ ఇళ్ల కేటాయింపు

## హైకోర్టుకు నివేదిక సమర్పించిన ప్రభుత్వం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 10:** డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్దిదారులకు కేటాయించడం లేదంటూ బిజెపి నేత ఎన్.ఇంద్రసేనారెడ్డి 2021లో దాఖలు చేసిన పిల్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా రెండు పడకగదుల ఇళ్ల కేటాయింపుపై రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు నివేదిక సమర్పించింది. రాష్ట్ర వ్యాప్తంగా 1.43,544 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం పూర్తయిందని తెలిపింది. ఇప్పటి వరకు 65,538 ఇళ్లు లబ్దిదారులకు కేటాయించామని, జిహెచ్ఎంసీ పరిధిలో 65,458 ఇళ్లను దశలవారీగా కేటాయిస్తామని ప్రభుత్వం వెల్లడించింది. జిహెచ్ఎంసీ పరిధిలో సెప్టెంబర్ మొదటి వారం నాటికి 12,275 ఇళ్లు కేటాయిస్తామని పేర్కొంది. ఆరు విడతల్లో జిహెచ్ఎంసీ పరిధిలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయిస్తామని, నవంబర్ మొదటి వారం నాటికి ఇళ్లన్నీ లబ్దిదారులకు కేటాయిస్తామని స్పష్టం చేసింది. ఇళ్ల నిర్మాణం పురోగతిపై నివేదిక సమర్పించేందుకు మరికొంత సమయం ఇవ్వాలని ప్రభుత్వ న్యాయవాది కోరారు. దీంతో పిల్‌పై విచారణను హైకోర్టు మూడు వారాలకు వాయిదా వేసింది.

# పాతబస్తీలో నకిలీనోట్ల చెలామణికి యత్నించిన నలుగురు అరెస్ట్

## 69 లక్షల నకిలీ రెండు వేల రూపాయల నోట్లను స్వాధీనం చేసుకున్న కాలాపత్థర్ పోలీసులు



డిసిపి పి.సాయి చైతన్య కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడిస్తున్న దృశ్యం

**హైదరాబాద్ (చార్మినార్), ఆగస్టు 10, ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీలో నకిలీ రెండు వేల రూపాయల నోట్లను చెలామణి చేయటానికి ప్రయత్నించిన నలుగురు వ్యక్తులను కాలాఫత_ర్ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు.వారి వద్ద నుంచి 69 లక్షల 4000 వేల నకిలీ రెండు వేల రూపాయల నోట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.దక్షిణ మండలం డిసిపి పి.సాయి చైతన్య గురువారం విలేకర్ల సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.పాతబస్తీ తలాబ్‌కట్ట ప్రాంతనానికి చెందిన జహీద్ ఖాన్ (45),తాడ్‌బన్‌కు చెందిన రయీస్ ఉద్దీన్ (46),కాలాఫత్తర్‌కు చెందిన మహ్మద్ అన్వర్ (36),చాంద్రాయణగుట్ట అల్‌జుబేల్ కాలనీకి చెందిన మహ్మద్ మునీర్ అలీలు కలిసి ఈ నెల 9వ తేదీ బుధవారం మధ్యాహ్నం కాలాఫత్తర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మోచీ కాలనీ వద్ద అనుమానస్పదంగా తచ్చాడుతున్నారు.అదే సమయంలో అక్కడ తనిఖీలు చేస్తున్న పోలీసులకు అనుమానం వచ్చి నలుగురిని అదుపులోకి తీసుకు న్నారు.కాగా జహీద్ ఖాన్ వద్ద నుంచి 69 లక్షల 4 వేల నకిలీ రెండు వేల రూపాయల నోట్లు దొరికాయి.ఈ నకిలీ రెండు వేల రూపాయల నోట్లను ఒరిజినల్ రెండు వేల నోట్ల రూపాయల మధ్య పెట్టి పాతబస్తీలో చెలామణి చేయాలని నలుగురు నింధితులు పథకం వేశారు. గుజరాత్‌కు చెందిన ఖాజా నవీద్ ఉద్దీన్ కుత్బుల్లాపూర్ పరిధిలోని చి ంతల్‌లో నివాసం ఉంటున్నాడు.ఖాజా నవీదుద్దీన్ నిమాజా బాద్‌కు చెందిన షిండే ద్వారా పాతబస్తీకి చెందిన నలుగురికి నకిలీ రెండు వేల రూపాయల నోట్లను పంపించాడు.ఈ కేసులో నింధితులైన జహీద్‌ఖాన్, రయిస్ ఉద్దీన్,మహ్మద్ అన్వర్, మహ్మద్ మునీ ర్‌లను పోలీసులు గురువారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. జహీద్‌ఖాన్ నుంచి 69 లక్షల 4 వేల రూపాయలను స్వాధీనం చేస్తున్నారు.పరారీలో ఉన్న ఖాజా నవీదుద్దీన్,షిండేల కోసం పోలీసులు గాలిస్తున్నారు.ఈ విలేకర్ల సమావేశంలో దక్షిణ మండలం అడిషనల్ డిసిపి షేక్ జహంగీర్,ఫలక్‌నుమా ఎసిపి సుధాకర్,కాలాఫత్తర్ ఇన్‌స్పెక్టర్ పి.దాలినాయుడు పాల్గొన్నారు.

# 'జైలర్' యునానిమస్ బ్లాక్‌బస్టర్

## -సక్సెస్ మీట్‌లో నిర్మాత దిల్‌రాజు, సునీల్ నారంగ్

సూపర్‌స్టార్ రజనీకాంత్ తాజా చిత్రం జైలర్.. నెల్సన్ దర్శకత్వంలో సన్ పిక్చర్స్‌పై కళానిధి మారన్ ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈచిత్రాన్ని తెలుగులో ఏషియన్ మల్టీప్లెక్స్ ప్రై.లి., శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ గ్రాండ్‌గా విడుదల చేశాయి.. ఆగస్టు 10న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈచిత్రం అన్నివర్గాల ప్రేక్షకులను అలరించి బ్లాక్‌బస్టర్ విజయం అందుకుంది.



ఈసందర్భంగా మేకర్స్ సక్సెస్‌మీట్ నిర్వహించారు. నిర్మాత దిల్‌రాజు మాట్లాడుతూ, జైలర్ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాలోల మేం ఏషియన్ మల్టీప్లెక్స్ కలిసి విడుదల చేయటం జరిగిందన్నారు. చాలా ఆనందంగా ఉందన్నారు. థియేటర్ల నుంచి వస్తున్న స్పందన చూసి ఆంధ్రాలో చాలా సెంటర్లలో మాట్నీ నుంచి అదనంగా థియేటర్లు యాడ్ అవుతున్నాయని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా యునానిమస్‌గా బ్లాక్‌బస్టర్ టాక్ వచ్చిందన్నారు. నిర్మాత సునీల్ నారంగ్ మాట్లాడుతూ, ఈచిత్రం రైట్స్‌ను ఇచ్చిన సన్‌పిక్చర్స్, కళానిధి మారన్ గారికి ధన్యవాదాలు అన్నారు. జైలర్ చాలా పెద్ద హిట్ అయ్యిందన్నారు. సన్‌పిక్చర్స్‌కు మరోసారి కృతజ్ఞతలు అని తెలిపారు. భవిష్యత్తులో కూడ వారితో కలిసి పనిచేయాలని కోరుకుంటున్నామని అన్నారు. ఇంత పెద్ద విజయాన్ని అందించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు అని తెలిపారు.

# సిద్ధు జొన్నలగడ్డ కొత్తచిత్రం ప్రారంభం

డీజే టిల్లు వంటి బ్లాక్‌బస్టర్‌తో తనదైన గుర్తింపు సంపాదించుకున్న వెర్సటైల్ హీరో సిద్ధు జొన్నలగడ్డ హీరోగా ప్రముఖ నిర్మాణ సంస్థ, ఎస్‌వీసీసీ బ్యానర్‌పై రూపొందుతున్న 37వ చిత్రం గురువారం లాంఛనంగా ప్రారంభమైంది.. బాపినీడు.బి. సమర్పణలో బొమ్మరిల్లు భాస్కర్ దర్శకుడిగా ఈసినిమాను సీనియర్ నిర్మాత బివిఎస్ఎన్‌ప్రసాద్ నిర్మిస్తున్నారు. ముహూర్తపు సన్నివేశానికి ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ క్లాప్ ఇచ్చారు. స్టార్ ప్రొడ్యూసర్ దిల్‌రాజు కెమెరా



స్విచ్ఛాన్ చేశారు. ఈ కార్యక్రమానికి మైత్రీ మూవీ మేకర్స్ రవిశంకర్, యూవీ క్రియేషన్స్ వంశీ దామోదరప్రసాద్, నందినీరెడ్డి, రాధామోహన్, కార్తీకర్ వర్మ, సుబ్బు, నిర్మాత రవీందర్‌రెడ్డి, కోన వెంకట్, నీరజ కోన తదితరులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా నిర్మాత బివిఎస్ఎన్‌ప్రసాద్ మాట్లాడారు.. భాస్కర్ డైరెక్షన్‌లో సిద్ధ జొన్నలగడ్డతో మా బ్యానర్‌తో సినిమా చేయటం ఎంతో హ్యాపీగా ఉందన్నారు. అన్నివర్గాలప్రేక్షకులను మెప్పించేలా సినిమా ఉంటుందన్నారు. హీరోయిన్ సహా ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో తెలియజేస్తామన్నారు.






# 'గాండీవధారి అర్జున'లో మంచి యాక్షన్, ఎమోషన్స్

మెగాప్రిన్స్ వరుణతేజ్ హీరోగా నటిస్తున్న యాక్షన్ ఎమోషనల్ థ్రిల్లర్ 'గాండీవధారి అర్జున'.. స్టైలిష్ మేకర్ ప్రవీణ్‌సత్తారు దర్శ కత్వం వహిస్తున్నారు. సాక్షి వైద్య హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఆగస్టు 25న భారీరేంజ్‌లో విడుదల చేస్తున్నారు.. గురువారం ఈసినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు..వరుణ్‌తేజ్ మాట్లాడుతూ, గాండీవ దారి అర్జున ట్రైలర్ అందరికీ నచ్చేలా ఉంటుందన్నారు. ప్రవీణ్ సత్తారు ఫోన్‌చేసి కథ చెప్పినపుడు బాగా నచ్చేసిందనానరు.

### ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌లో 'మెగాప్రిన్స్' వరుణ్‌తేజ్



2023లో జరిగిన ఓ ప్రాబ్లమ్ గురించి సినిమా తీస్తున్నపుడు ఓ నటుడిగా అలాంటి సినిమా చేయటం నా బాధ్యతగా అన్పించిందన్నారు. అందుకే ఈ కథను ఓకే చేశానని అన్నారు. సినిమా ట్రైలర్ చూసి యాక్షన్ మాత్రమే ఉంటుందని అనుకోవద్దని, దానికి మించి సినిమాలో చాలానే ఉన్నాయన్నారు.. మంచి ఎమోషన్స్ ఉంటాయన్నారు. దేశానికి వచ్చే సవస్య ఏంటనేది చూపించామని అన్నారు. ఆగస్టు 25న ఈచిత్రం థియేటర్లలో రిలీజ్ అవుతుందని అన్నారు. సినిమా అందరికీ నచ్చేలా ఉంటుం దన్నారు. ఎక్కువ భాగం విదేశాల్లో షూటింగ్ చేశామని, కథ డిమాండ్ మేరకు అలా చేయాల్సి వచ్చిందన్నారు. పూర్తిభిన్నమైన కథతో చేస్తున్న సినిమా అన్నారు. నిర్మాత ప్రసాద్ మాట్లా డుతూ, ఈసినిమాలో మంచి సోషల్ మెసేజ్ ఉంటుందన్నారు. యూరప్, అమెరికాలో షూటింగ్ చేశామన్నారు. సినిమా చాలా బాగా వచ్చిందన్నారు. ప్రేక్షకు లందరికీ నచ్చుతుందని అన్నారు. వరుణ్‌తేజ్‌తో మేం చేసిన తొలి సినిమా తొలిప్రేమ మంచి హిట్ అయ్యిందని తెలిపారు. కార్య క్రమంలో దర్శకుడు ప్రవీణ్ సత్తారు, నటుడు నరైన్, హీరోయిన్ సాక్షి వైద్య, ఆర్ట్ డైరెక్టర్ కామేష్ తదితరులు మాట్లాడారు.





# గోపీచంద్‌తో 'భీమా' భామలు వీరే!

టాలీవుడ్ హీరో గోపీచంద్, కన్నడ దర్శకుడు ఎ.హర్షతో యాక్షన్‌డ్రామా 'భీమా' కోసం చేతు లు కలిపారు. ముఖ్యమైన చిత్రీకరణ దశను పూర్తిచేసిన తర్వాత ఈచిత్రం మళ్లీప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ప్రముఖ బ్యానర్ శ్రీసత్య సాయి ఆర్ట్స్‌పై కెకె రాధామోహన్ ఈ చిత్రాన్నినప్రతి ష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. గోపీచంద్ పుట్టినరోజు సందర్భంగా ఇదివరకే ఈచిత్రం టైటిల్ లుక్‌ను విడుదల చేశారు. గోపీచంద్ పోలీస్‌గా రగ్గడ్ లుక్‌లో కన్పించారు. తాజాగా మేకర్స్ గురువారం హీరోయిన్స్‌ను అనౌన్స్‌చేశారు. గోపీచంద్‌కు జోడీగా ప్రియ భవానీశంకర్, మాళవిక శర్మ హీరోయిన్లుగా నటిస్తున్నారు. సినిమాలో హీరోయిన్స్ ఇద్దరికీ సమానమైన ప్రాధాన్యత ఉంటుంది. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈసినిమా







షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది. కుటుంబ భావోద్వేగఆలు, ఇతర అంశాలతో కూడిన భారీయాక్షన్ ఎంటర్‌టైనర్‌గా భీమా రూపొందు తున్న ఈచిత్రంలో అగ్రశ్రేణి సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. కాగా బస్రూర్ సంగీతం అందిస్తున్నారు.

# 'మిస్టర్ ప్రెగ్నెంట్' నైజాం హక్కులు మైత్రీ మూవీస్‌కు

సోహైల్ రియన్, రూపా కొడనాయర్ జంటగా నటిస్తున్న మిస్టర్ ప్రెగ్నెంట్ సినిమా అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఈనె 18న రిలీజ్‌కు రెడీ అవు తోంది. ప్రముఖ పంపిణీ సంస్థ మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ ద్వారా ఈసినిమా నైజాంలో విడుదల కాబోతోంది. ఈసినిమా నైజాం హక్కులను మంచి రేట్‌కు మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ సొంతం చేసుకుంది. ఇలాంటి ఫేమస్ సంస్థ ద్వారా తమ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుండటం మిస్టర్ ప్రెగ్నెంట్ టీమ్‌లో సంతో షాన్ని కల్గిస్తోంది.. మైక్ మూవీస్ బ్యానర్‌లో అప్పిరెడ్డి, రవీందర్‌రెడ్డి సజ్జల, వెంకట్ అన్నపరెడ్డి నిర్మిస్తున్న ఈచిత్రాన్నినూతన దర్శకుడు శ్రీనివాస్ వింజనం పాటి రూపొందిస్తున్నారు. ఇటీవల కింగ్ నాగార్జున చేతులమీదుగా రిలీజ్ చేసిన ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.. టీజర్, ట్రైలర్, పాటలకు మంచి స్పందన వస్తోంది.. పర్ఫెక్ట్ రిలీజ్‌తో అన్ని సెంటర్స్ ఆడియెన్స్‌కు రీచ్ కాబోతోందీ చిత్రం.



# 10 మిలియన్ వ్యూస్



టాలీవుడ్ యంగ్ హీరో విజయ్ దేవరకొండ, స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రల్లో నటించి చిత్రం ఖుషి. దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కిస్తున్నారు. రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది. ఈచిత్రానికి సంబంధించిన ట్రైలర్‌ను తాజాగా మేకర్స్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. తెలుగుతోపాటు భారతీయప్రధాన భాషల్లో రిలీజ్ చేశారు. ఈట్రైలర్‌కు ఆడియెన్స్ నుంచి మంచి స్పందన వస్తోంది. తెలుగులో ట్రైలర్ 10 మిలియన్స్‌కు పైగా వ్యూస్‌ను సొంతం చేసుకుంది.. ప్రస్తుతం యూ ట్యూబ్‌లో టాప్‌లో ట్రెండ్ అవుతోంది.. జాయరామ్, సచిన్ ఖేడేఖర్, మురళిశర్మ, లక్ష్మీ, ఆలీ, రోహిణి, వెన్నెల కిశోర్, రాహుల్ రామకృష్ణ, శ్రీకాంత్ అయ్యంగార్ నటిస్తున్నారు. హేషం అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నారు. ఈఏడాది సెప్టెంబర్ 1న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.


# 'సీతా కళ్యాణ వైభోగమే'

సుమన్, గరీమ చౌహాన్ హీరో హీరోయన్లుగా పరిచయం అవుతున్న సినిమా సీతా కళ్యాణ వైభోగమే.. డ్రీమ్ గేట్ ప్రొడక్షన్స్ పతాకంపై సతీష్ పరమవేద దర్శకత్వంలో రాచాల యుగంధర్ నిర్మిస్తున్నారు. ప్రముఖ నిర్మాత దిల్‌రాజు క్లాప్ ఇచ్చిన ఈసినిమాను భారీ యాక్షన్ ఎపిసోడ్స్‌తోపాటు మంచి ఫ్యామిలీ ఎమోషన్స్ తో తెరకెక్కిస్తున్నారు. టైటిల్‌లో పాజిటివ్ వైబ్రేషన్స్ ఉన్నాయి.. ఇటీవలే గోవాలో ప్రముఖ కొరియోగ్రాఫర్ భాను మాస్టర్ నేతృత్వంలో దాదాపు 250 మంది డ్యాన్సరలతో ఒక పాటనుచిత్రీకరించారు. చక్కటి ఫ్యామిలీ ఫిల్మ్‌గా తెలంగాణ వైభవానికి అద్దంపట్టేలా ప్రొడ్యూసర్ రాచాల యుగంధర్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈసినిమా చివరి షెడ్యూల్ పోచంపల్లి పరిసర ప్రాంతాల్లో మొదలైంది.. నల్లమల అటవీ ప్రాంతంలో ప్రముఖ ఫైట్‌మాస్టర్ డ్రాగన్ నేతృత్వంలో 100 మంది ఫైటర్లతో భారీ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. శరవేగంగా షూటింగ్ జరుగుతోంది. ఈసినిమా దసరాకు రిలీజ్ చేస్తున్నట్టు యూనిట్ పేర్కొంది.



# పవర్‌ఫుల్ యాక్షన్ .. 'కింగ్ ఆఫ్ కోతా'

దుల్కర్ సల్మాన్, ఐశ్వర్య లక్ష్మి ప్రధానపాత్రల్లో నటించిన కోలీవుడ్ చిత్రం 'కింగ్ ఆఫ్ కోతా'.. ఈ ఓనం సందర్భంగా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధంగా ఉంది.. అభిలాష్ జోషి దర్శకత్వం వహించారు. థియేట్రికల్ ట్రైలర్‌ను గురువారం ఆవిష్కరించారు. ట్రైలర్ పవర్‌పుల్‌గా సాగింది.. అనేక యాక్షన్ సన్నివేశాలతో రూపొందించారు. సినిమాపై ప్రేక్షకుల్లో ఉత్కంఠను రేకెత్తించేలా ట్రైలర్‌ను



కట్ చేశారు. బ్యాగ్రౌండ్ స్కోర్, కచ్చితమైన యాక్షన్ కట్‌ల కలియిక ట్రైలర్‌పై అంచనాలను పెంచేసింది.. దుల్కర్ సల్మాన్ ఫ్యాన్స్‌కు ఇది పెద్ద ట్రీట్ గా నిలవనుంది.. దుల్కర్, ఐశ్వర్యలక్ష్మితో పాటు కింగ్ ఆఫ్ కోతాలో చెంటన్ వినోద్, షబీర్ , నైలా ఉష, షమ్మీ తిలకన్, శాంతికృష్ణ, ప్రసన్న, గోకుల్ సురేష్, అనిఖా సురేంద్రన్, శరణ్ శక్తి తదితరులు నటిస్తున్నారు. జీస్టూడియోస్ సహకారంతో వేఫేరర్‌ఫిల్మ్స్ ఈసినిమాను నిర్మిస్తోంది.. దీనికి రెహమాన్,జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నారు.



# జీన్స్‌తో నిద్రపోతే ఈ సమస్యలు తప్పవు

ఆఫీస్‌కైనా, సరదాగా అలా బయటికి వెళ్లినా.. జీన్స్ వేసుకోవడం ఈ కాలపు అమ్మాయిలకు అలవాటైపోయింది. అయినా ఇంటికొచ్చాక ఈ దుస్తులు మార్చుకొని వదులుగా, సౌకర్యవంతంగా ఉండే నైట్‌వేర్ ధరిస్తుంటాం. కానీ ఒక్కోసారి అనుకోకుండా స్నేహితుల ఇంటికి వెళ్లినా లేదంటే పనిమీద బయటికి వెళ్లాల్సి వచ్చినా అదే జీన్స్‌లో నిద్రపోవాల్సి రావచ్చు. దీనివల్ల అసౌకర్యమే కాదు.. ఆరోగ్యపరంగా పలు సమస్యలూ తప్పవంటున్నారు నిపుణులు. ముఖ్యంగా ప్రత్యుత్పత్తి వ్యవస్థపై ఇది ( పతికూల ప్రభావం చూపుతుందని హెచ్చరిస్తున్నారు. మరి, అదెలాగో తెలుసుకుందాం ...

**ఫంగల్ ఇన్ఫెక్షన్లు....** జీన్స్ డెనిమ్ ఫ్యాబ్రిక్‌తో తయారువుతుంది. ఇది గాలి చొరబడనంత చిక్కగా ఉంటుంది. అంతేకాదు.. చెమటను పీల్చుకునే స్వభావం కూడా ఈ మెటీరియల్‌కు ఉండదు. ఫలితంగా జననేంద్రియాల వద్ద చెమట అలాగే ఉండిపోతుంది. ఈ తేమతోనే గంటల తరబడి ఉండిపోవడం వల్ల అక్కడ బ్యాక్టీరియా ఫంగస్, వంటివి వృద్ధి చెందుతాయి. ఫలితంగా ఫంగస్ వంటివి వృద్ధి చెందుతాయి. ఫలితంగా ఫంగల్ ఇన్ఫెక్షన్లకు దారితీస్తుంది. ఇది క్రమంగా ప్రత్యుత్పత్తి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. కాబట్టి సాధ్యమైనంత తక్కువ సమయం జీన్స్ ధరించేలా చూసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. ముఖ్యంగా కాలంతో సంబంధం లేకుండా చెమట ఎక్కువగా వచ్చేవారు ఈ విషయంలో మరింత అలర్ట్‌గా ఉండడం మంచిదంటున్నారు.

**నిద్రకు అంతరాయం....** సాధారణంగా మనం నిద్రలోకి జారుకున్న కొన్ని గంటలకు శరీర ఉష్ణోగ్రత క్రమంగా తగ్గుతూ వస్తుంది. అయితే జీన్స్ ధరించి నిద్రపోయినప్పుడు గాలి ప్రసరణ సరిగ్గా జరగక శరీర ఉష్ణోగ్రత మరింత పెరుగుతుంది. తద్వారా నిద్రకు అంతరాయం ఏర్పడుతుందని ఓ అధ్యయనంలో తేలింది. అంతేకాదు. జీన్స్ వంటి బిగుతైన దుస్తులు ధరించి పడుకోవడం వల్ల అసౌకర్యంగానూ అనిపిస్తుంటుంది. ఇది కూడా సుఖనిద్రను దూరం చేస్తుందని చెబుతున్నారు నిపుణులు.

**నెలసరి నొప్పి తీవ్రంగా...** జీన్స్ వంటి బిగుతైన దుస్తులు ధరించి నిద్ర పోవడం వల్ల గర్భాశయం, పొత్తి కడుపు, జననేంద్రియాలపై ఒత్తిడి పడుతుంది. అలాగే ఆయా భాగాలకు రక్తప్రసరణ కూడా సాఫీగా సాగదు. వీటన్నింటి మూలంగా నెలసరి సమయంలో నొప్పి మరింత తీవ్రమవుతుంది. మరోవైపు ఇలాంటి బిగుతైన దుస్తుల వల్ల నడుంనొప్పి, కడుపుబ్బరం.. వంటి సమస్యలూ వచ్చే అవకాశాలు ఎక్కువంటున్నారు నిపుణులు.

**ఇవి కూడా...**

- బిగుతైన దుస్తుల వల్ల ఆయా శరీర భాగాలకు గాలి ప్రసరణ సరిగ్గా జరగక.. అక్కడి చర్మంపై దద్దుర్లు, ఎరుపెక్కడం, దురద, వంటి సమస్యలొస్తాయి.
- జీన్స్ వంటివి ధరించి నిద్రపోవడం వల్ల శరీరాన్ని ఫ్లెక్సిబుల్ కదిలించలేం. ఫలితంగా ఎక్కువ సేపు ఒకే భంగిమలో పడుకోవాల్సి రావచ్చు. తద్వారా కండరాలు, కీళ్లు బిగుసుకుపోతాయి.
- అలాగే బిగుతైన దుస్తుల వల్ల నరాలపైనా ప్రతికూల ప్రభావం పడుతుంది. ఫలితంగా అలసట, నీరసం, మైకం కమ్మడం.. వంటి సమస్యలొచ్చే అవకాశాలు ఎక్కువంటున్నారు నిపుణులు.

కాబట్టి పడుకునేటప్పుడైనా, ఇతర సమయాల్లోనూ సాధ్యమైనంత వరకు వదులుగా ఉండే కాటన్ దుస్తులకు ప్రాధాన్యమివ్వడం మంచిది. ఒకవేళ ఆయా సమస్యలు తీవ్రమైతే మాత్రం ఆలస్యం చేయకుండా నిపుణుల్ని సంప్రదించి చికిత్స తీసుకోవడం ఉత్తమం. ❑

# విద్యార్థులకు పలు నైపుణ్యాలను నేర్పుతూ..

అక్కడ అడుగు పెట్టినప్పుడు స్కూల్‌లా అని పించదు. పిల్లలను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దే ఓ మంచి కుటుంబంలా ఉంటుంది. ఆ స్కూల్ డైరెక్టర్‌ను చూస్తే..చిన్నరులకు నైపుణ్యాలను అందించే తల్లిలా అనిపిస్తారు. వ్యవసాయాన్ని పరిచయం చేసి విద్యార్థులకు చదువుతో పాటు పలు నైపుణ్యాలనూ పరిచయం చేస్తున్నారీమె. బెంగళూరులోని విశ్వ విద్యపీఠ్ పాఠశాల నిర్వహణతో విద్యార్థులను నవ సమాజాన్ని నిర్మించే వ్యక్తులుగా తీర్చిదిద్దడంలో ప్రముఖ పాత్ర వహిస్తున్న సుశీల సంతోష్ స్ఫూర్తి తెలుసుకుందాం.



బాల్యంలో నేర్చుకున్న నైపుణ్యాలు, క్రమశిక్షణ వంటివే. విద్యార్థుల భవిష్యత్తుని తీర్చిదిద్దడంలో అతి ముఖ్యమైన పాత్ర వహిస్తాయంటారు సుశీల. జీవితాన్ని గెలవాలంటే చదువొక్కటే సరిపోదు. మిగతా నైపుణ్యాలనూ జత చేస్తేనే వారిలో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. ఎదుటివారితో మాట్లాడటం, బాగా నడుచుకోవడం వంటి వాటినీ పిల్లలు నేర్చుకుంటారు. కొవిడ్ సమయంలో లాక్‌డౌన్‌తో స్కూల్ ప్రాంగణమంతా ఖాళీగా ఉండటంతో నాన్ టీచింగ్ స్టాఫ్ సహకారంతో పాఠశాల వెనుకవైపు కూరగాయల పెంపకాన్ని చేపట్టాం. మూడునెలల్లోపే స్కూల్ ప్రాంగణంలో ఖాళీ ప్రదేశమంటూ లేకుండా మొత్తం మొక్కలతో నింపేశాం. చుట్టుపక్కల ఐసోలేషన్‌లో ఉండే కొవిడ్ పేషెంట్లకు ఇక్కడి కూరగాయలను అతి తక్కువ ఖరీదుకు పంపిణీ చేయడం మొదలుపెట్టాం అంటూ గతాన్ని గుర్తుచేసుకుంటారామె.


**కొత్త విషయాలు నేర్చుకుంటూ....** స్కూల్ తెరిచే సమయానికి ప్రాంగణమంతా పచ్చదనంతో నిండిపోయింది. ఇక్కడ పండిన వాటిని సిబ్బందికి, విద్యార్థులకూ వంతుల బారీగా అందించడం మొదలుపెట్టారు. పిల్లలూ వాటిని ఆశ్చర్యంగా చూడటం, వాటి గురించి తెలుసుకోవాలనుకోవడం వంటివి గమనించాక.. వారికి మొక్కల పెంపకంపై ఆసక్తి పెంచాలనుకున్నారు సుశీల. 'పాఠశాల సమయం తర్వాత ప్రతి ఒక్కరూ తోటపనిలో పాల్గొనాలనే నియమం అప్పటి నుంచే అమలు చేశాం. వారందరికీ ఎవరెవరు ఏయే పనులు చేయాలో ఓ ప్రణాళికా ఇచ్చాం. కలసి పనిచేయడం, తమ స్వహస్తాలతో ఆకుకూరల్నీ, కాయగూరల్నీ పెంచడం వంటివన్నీ వారిలో రెట్టించిన ఉత్సాహాన్ని తెచ్చాయి. క్రమంగా కూరగాయలూ, పండ్ల సాగు మా విద్యావిధానంలో భాగమైంది. ఈ పనిలో భాగంగా సహజ ఎరువుల తయారీ, వర్షపునీటి నిల్వ, వృథా నీటిని మొక్కలకు మళ్లించడం వంటి కొత్త విషయాలెన్నో నేర్చుకుంటూ వ్యవసాయం చేస్తున్న రైతుల్లా మారారు.



పంట చేతికొచ్చినప్పుడు వారి సంతోషాన్ని మాటల్లో వర్ణించలేం. ఒత్తిడికి దూరంగా ఉండటానికీ ఈ కార్యక్రమం ఎంతో సాయం చేస్తోంది. ఇప్పుడు నెలకు దాదాపు 40 నుంచి 50 కేజీల కూరగాయలు సహా చాలా రకాల పండ్లు పండుతున్నాయిక్కడ. 200కుపైగా అరటి చెట్లున్నాయి. స్కూల్‌లోని 1400 మంది పిల్లలతో పాటు ఉపాధ్యాయులు, సిబ్బంది మొత్తానికి ఉచితంగా పంపిణీ చేయగలుగుతున్నాం. ఇప్పుడు వారికి ఏ ఫలితమైనా సరైన శ్రమతోనే సాధ్యమని అర్థమవుతోంది. పర్యావరణానికీ, ప్రపంచానికీ మొక్కల పెంపకం ఎంత అవసరమో తెలుసుకోగలుగుతున్నారు. ఆయా కూరగాయలూర పండ్లతో వచ్చే పోషక విలువలు, ఆరోగ్య ప్రయోజనాలపైనా అవగాహన పెంచుకుంటున్నారు. ఈ నైపుణ్యాలన్నీ భవిష్యత్తులో వీరికెంతో ఉపయోగపడతాయి అంటోన్న ఈవిడ అమలు చేస్తోన్న విధానాలు ఎంతో స్ఫూర్తిదాయకం. ❑

# మేకప్ లేకున్నా.. అందంగా..

ప్రత్యేకించి వానా కాలంలో మామూలు రోజుల్లో మాదిరిగా ప్రతిసారీ బయటకు వెళ్లేటప్పుడు మేకప్ వేసుకోవడం కుదరక పోవచ్చు. ఫలితంగా అందంగా కనబడమని భావిస్తున్నారా? మరేం ఫర్వాలేదు. మేకప్ లేకుండా కూడా అందంగా కనబడటానికి కొన్ని చిట్కాలున్నాయి.



**సన్‌స్క్రీన్ రాయండి....** మేకప్ డీటాక్స్‌లో భాగంగా ప్రాథమిక చర్మ సంరక్షణ జాగ్రత్తలను మాత్రం మరవకండి. బయటకు వెళ్తారనగా 15 నిమిషాల ముందు సన్‌స్క్రీన్ లోషన్‌ను రాసుకోండి.



**మాయిశ్చరైజర్ వాడండి...** ముఖం చూడడానికి డల్‌గా ఉందని భావిస్తే సాధారణ సమయాల్లో లేత రంగు మాయిశ్చరైజర్‌ను వాడొచ్చు. ప్రత్యేక సందర్భాల్లో మాత్రం హై కవరేజ్ ఫౌండేషన్స్‌ను వాడితే సరిపోతుంది.

**నిమ్మరసం తాగండి..** ఉదయమే గోరు వెచ్చని నీటిలో నిమ్మ రసం కలుపుకొని తాగండి. శరీరంలోని విష పదార్థాలు తొలగిపోతాయి. ఫలితంగా చర్మానికి నిగారింపు వస్తుంది.

**టోనర్ వాడాల్సిందే....** మనం సాధారణంగా టోనర్ వంటివి నిర్లక్ష్యం చేస్తాం. ముఖం కడుక్కున్న తర్వాత టోనర్‌ను వాడాలి. ఇలా చేస్తే ముఖంపై పీహెచ్ స్థాయులు బ్యాలన్స్ అయి చర్మం తాజాగా ఉంటుంది.

**8 గంటల నిద్ర తప్పనిసరి....** చర్మం నిగారింపుకి నిద్ర ఎంతగానో తోడ్పడుతుంది. కనీసం ఎనిమిది గంటలు నిద్ర పోవాలి. ఆ సమయంలో మెలటోనిన్ హార్మోన్ విడుదలవుతుంది. వెల్లకిలా పడుకోవడం వల్ల చర్మంపై ముడతలను నివారించొచ్చు.

**నీళ్లు తాగుతున్నారా? ...** చర్మం మృదువుగా, ఆరోగ్యంగా ఉండాలంటే శరీరంలో కావలసినంత తేమ ఉండాలి. కాబట్టి రోజూ తగినంత మొత్తంలో నీరు తాగండి. ఇలా చేయడం వల్ల చర్మం మృదువుగా ఉండటమే గాక వయసు పైబడిన ఛాయలు దరిచేరవు.



**దంతాలు శుభ్రంగా...** ముఖంపై చెరగని చిరునవ్వు అందాన్ని రెట్టింపు చేస్తుంది. కాబట్టి దంతాలు శుభ్రంగా ఉంచుకోవాలి. రోజుకు రెండుసార్లు బ్రష్ చేయడం మరవద్దు.

**లిప్‌బామ్ వాడుతున్నారా?** పెదవులకు కూడా మాయిశ్చరైజింగ్, ఎక్స్‌ఫోలియేషన్ అవసరమే. లిప్‌బామ్ వాడుతూ ఉండండి. ఆలివ్ ఆయిల్ వంటి సహజ నూనెలను కూడా పెదాలపై వాడొచ్చు. వారానికి ఒకసారైనా పెదాలను చేతి వేళ్లతో మసాజ్ చేయండి. మసాజ్‌కు ముందు పెదాలకు తడి చేయడం మరవద్దు. ❑



# తరచుగా కాళ్ల నొప్పులా..

మనలో చాలామందికి తరచుగా కాళ్ల నొప్పులు వస్తుంటాయి. అందుకు బలహీనత, అధిక శ్రమ, ఎక్కువసేపు నిలబడి పనులు చేయడం లాంటివి కారణాలని మనకి మనమే సర్దిచెప్పుకొంటాం. ఎముకలు దృఢంగా లేకపోవడం, కీళ్ల అరగడం కూడా కారణం అయ్యుండొచ్చు. ఈ సమస్యకు గొప్ప పరిష్కారం సంతులాసనం. చాలా తేలికైన ఈ ఆసనాన్ని ప్రయతించి చూడండి..

ఇది నిలబడి చేసే ఆసనం. రెండు కాళ్లే దగ్గరగా పెట్టుకుని తిన్నగా నిలబడాలి. కుడి కాలిని వెనక్కి మడిచి చీలమండను కుడిచేత్తో పట్టుకోవాలి. ఇలా మడిచినప్పుడు రెండు మెకాళ్లూ పక్కపక్కనే ఉండాలి ఒకటి ముందుకూ, ఒకటి వెనక్కూ ఉండకూడదు. ఎడమచేతిని పైకి చాపి ముందుకు చూడాలి. వెన్ను వద్ద కాస్తా కూడా వంగకుండా నిటారుగా నిలబడాలి. ఒక కాలిమీద శరీరాన్ని బ్యాలెన్స్ చేస్తాం. కనుక దీన్ని బ్యాలెన్సింగ్ ఆసనం అని కూడా అంటారు. కనీసం 30 సెకన్లు ఈ భంగిమలో ఉండాలి. తర్వాత మెల్లగా యథాస్థితికి వచ్చి, కాస్త సేదతీరి రెండో కాలితోనూ ఈ విధంగానే చేయాలి. ఇలా కాళ్లు మారుస్తూ మూడు నిమిషాల పాటు చేస్తే సరిపోతుంది.

**ఇవీ ప్రయోజనాలు :** కాళ్ల నొప్పులు ఉన్నవారికి సంతులాసనం ఎంతో మేలు చేస్తుంది. కీళ్ల నొప్పులు, మోకాళ్ల సమస్యలు తగ్గుతాయి. నిగ్రహశక్తి వస్తుంది. శక్తి స్థాయులు పెరిగి చురుగ్గా, ఉత్సాహంగా ఉంటారు. నలభై యేల్లు దాటిని తర్వాత చాలా అనారోగ్య సమస్యలు వస్తాయి. ముఖ్యంగా ఎముకలు పటుత్వం కోల్పోయి ఎక్కువ దూరం నడవలేరు. అందుకే నడివయసు వాళ్లకి ఈ ఆసనం క్రమం తప్పకుండా వేయడం మంచిది. ❑

# ఫింగర్ మిల్లెట్ కేక్



**కావల్సినవి:** ఫింగర్‌మిల్లెట్ (రాగి) పౌడర్-80 గ్రామలు, గుడ్లు- 8, గడ్డపెరుగు-800 గ్రాములు (నీళ్ల పోయకుండానే.. ఒక బాటిల్‌లో వేసి.. 1 నిమిషం పాటు బాగా గిలకొట్టాలి) పంచదార - అరకప్పు, నెయ్యి-కొద్దిగా.

**తయారీ :** ముందుగా ఒక బౌల్‌లో గిలకొట్టుకున్న పెరుగు, రాగి పౌడర్, పంచదార వేసుకుని హ్యాండ్ బ్లెండర్‌తో పంచదార కరిగే వరకు బాగా మిక్స్ చేసుకోవాలి. అందులో గుడ్లు కూడా వేసుకుని మరోసారి మొత్తం కలుపుకోవాలి. చివరిగా కేక్ బౌల్‌కి నెయ్యి పూసి.. అందులో ఈ మిశ్రమాన్ని వేసి.. ఓవెన్‌లో పెట్టుకుని బేక్ చేసుకోవాలి. అనంతరం నచ్చిన విధంగా కేక్‌ని గార్నిష్ చేసుకుని, ముక్కలు కట్ చేసుకుని సర్వ్ చేసుకోవచ్చు. ❑


## చెలిచిట్కా



పప్పులను పెనంపై వేసి రెండు మూడు నిమిషాలు వేయించి, చల్లార్చి, గాలి చొరబడని డబ్బాలో వేసి మూత పెడితే చాలాకాలం నిల్వ ఉంటాయి. ❑

# కోపాన్ని నియంత్రించుకోవచ్చు !

కొన్నిసార్లు చిన్న చిన్న వాటికే మనకు కోపం కట్టలు తెంచుకుంటుంది. ఇంట్లోవాళ్లు, తోటి ఉద్యోగుల మీదా అరిచేస్తుంటాం. అప్పుడు కోప్పడి అరిచినా తర్వాత ఆలోచించి మనమే బాధపడుతుంటాం. అలా జరగకుండా ఉండా లంటే వీటిని పాటించి చూడండి.



- కోపమొచ్చినప్పుడు విచక్షణ కోల్పోవడం సాధారణమే.. బదులుగా ఈసారి అందుకు దారి తీసిన పరిస్థితులను ఓ పుస్తకంలో రాయండి. ఇక్కడ మీ సానుకూలతలనూ, బలహీనతల్నీ ప్రస్తావించాలి. ఇందుకు మహా అయితే 10 నిమిషాల సమయం పడుతుంది అంతే! ఇలా రాస్తూ ఉంటే అవతల వారి కోణంలోనూ ఆలోచించగలుగుతాం. దాంతో ఇట్టే తగ్గిపోతుంది.
- ఘటన జరిగిన స్థలం నుంచి కాసేపు పక్కకు వెళ్లండి. వాదనలు కోపాన్ని పెంచుతాయి. అనవసరమైన తగాదాలకు దారితీస్తాయి. ఇలాంటప్పుడు వీకిష్టమైన పనిమీదకు మనసు మళ్లించుకుంటే మనసు తేలికపడుతుంది.
- కోపంగా ఉన్నారు. అది గ్రహించగానే విరామం తీసుకోండి. ఎవరైనా మాట్లాడాలని ప్రయత్నించినా.. కాసేపు అంతరాయం కలిగించొద్దని చెప్పేయండి. అప్పుడే ఒకరిమీద కోపం మరొకరిపై చూపించరు. ❑



# నారద గర్వభంగం

ఒకరోజు వైకుంఠానికి బయల్దేరిన నారద మహర్షి ముల్లోకాలూ తిరిగే తనకు అన్ని విషయాలూ తెలుసు.. ఉన్నచోటు నుంచి కదలని ఇతరులకు ఏమీ తెలియవు అనుకున్నాడు. ఆ అతిశయాన్ని గుర్తించాడు. నారాయణుడు, గర్వభంగం చేయాలనుకుని 'నారదా! చాలాకాలంగా నాకో సందేహం కలిగి, నా అంతటివాణ్ణి అడుగుతున్నాడని లోలోన పొంగిపోయి, ఉబ్బి తబ్బివుతుండగా 'సృష్ట సమస్తంలో నీ దృష్టిలో ఎవరు గొప్ప? అనడిగాడు మహావిష్ణువు, నారదుడు తడుముకోకుండా భూదేవి పరాత్మా! ఎందుకంటే ఆ తల్లి తనమీద నివసించే సకల జీవరాశులనీ, వాటివల్ల కలిగే బాధలనూ భరిస్తోంది. దీనివల్ల తల్లికి క్షమ, సహనం ఎక్కువ. కనుక ధరణి చాలా గొప్ప అంటూ బదులిచ్చాడు. కానీ నారదా! భూమిలో ముప్పాతిక భాగం నీరే కనుక జలం గొప్పది కాదా? అన్నాడు నారాయణుడు. ఆశ్చర్యంగా చూసి నిజమేనన్నాడు నారదమహర్షి. నీటినంతటినీ మింగేసిన అగస్త్యముని గొప్ప కాదా? అడిగాడు మహావిష్ణువు, ఔనన్నాడు నారదుడు. సమస్త రుషి మండలం ఆకాశంలో భాగమే కదా! మరి గగనం గొప్ప కాదా? అంటే అవునన్నాడు మహర్షి. అంతటి ఆకాశాన్ని అవలీలగా కొలిచిన నా పాదం గొప్పకదా? నవ్వాడు విష్ణువు. విస్తుపోయాడు నారదుడు కానీ నా పాదం కంటే నేను గొప ్ప కాదంటావా? ఓరగా చూస్తూ అడిగాడు విష్ణువు. కాస్త సిగ్గుపడిన నారదుడు తనను క్షమించమన్నాడు. నిరంతరం నారాయణ స్మరణచేసే తనకు, ఈ చిన్న విషయం స్ఫురించనందుకు పశ్చాత్తాపం చెందాడు. తన గర్వాతిశయాన్ని అణిచిన విష్ణు పాదపద్మాలకు నమస్కరించి వెనుదిరిగాడు.



ఆధ్యాత్మికం

# ప్రేమ కలకాలం ఉండాలంటే..

పెళ్లి పేరుతో ఒక్కటైన జంట జీవితంలో సంతోషాలు నిండాలన్నా, ఆ అనుబంధం సాఫీగా సాగాలన్నా.. ఒకరిపై మరొకరికి ఉన్న ప్రేమ కలకాలం ఉండాలన్నా.. వీటికి చోటివ్వమంటున్నారు నిపుణులు.

- తోడు భౌతికంగా ఉంటే సరిపోదు. మానసికంగా ఉండాలి. చిన్న అసౌకర్యం, ఒత్తిడి, ఆందోళన ఇబ్బంది ఏదైనా పంచు కోగల చనువు ఇవ్వాలి. తీసుకో గలగాలి. ఎక్కువ, తక్కువ అని కాకుండా ఆలోచనలు పంచుకుంటూ సలహాలు తీసుకోవడం వల్ల ఒకరిపై మరొకరికి నమ్మకం పెరుగుతుంది. మానసికంగా దొరికే ఆ తోడు ఒత్తిడిని దూరం చేస్తుంది.
- నన్నెవరూ అర్థం చేసుకోరు అన్న భావన చాలదూ.. నిరాశ ఏర్పడటానికి చుట్టూ ఎంతమందైనా ఉండనీ.. ఎంత తప్పయినా చేయనీ, ఎవరెన్ని మాటలైనా అననీ.. ఏమైంది అని అడిగేవారు ఒకరు ఉన్నారన్న ధైర్యం చాలు. ఎలాంటి అగాధం నుంచైనా బయటపడిపోవచ్చు. అంతటి నమ్మకం ఒకరిపై మరొకరికి ఉండేలా చేసుకోవాల్సింది మీరే. ఎదుటివారు చెప్పేది పూర్తిగా వినగలిగితే ఈ సమస్యకు పరిష్కారం దొరికినట్లే.



- నా అల వాట్లివీ.. నీవివీ అంటూ విడదీసుకోకండి. ఒకరిలో మంచివి ఉన్నాయా.. మరొకరు అనుసరించేయండి. తనకు వ్యాయామమంటే ఆసక్తా! కలిసి చేయండి. ఇల్లు శుభ్రంగా ఉంటే నచ్చుతుందా.. సాయం చేయండి. అలాగే అవతలి వ్యక్తిలో నచ్చనివి ఉంటే హాని కలిగించనంత వరకూ సర్దుకుపోవచ్చు. వ్యక్తిత్వానికీ, ఆరోగ్యానికీ హాని కలిగించేవైతే నెమ్మదిగానైనా మార్చుకునే ప్రయత్నం చేస్తే సరి. చాలావరకూ గొడవలొచ్చేది ఇలాంటి విషయాల్లోనే వీటిల్లోనే కలిసి సాగితే ఆ ప్రయాణం ఆనందదాయకమే కదా!
- పెళ్లంటే ఇద్దరు వ్యక్తులే కాదు.. రెండు కుటుంబాలు.. భిన్న ప్రపంచాల కలయిక కూడా. కాబట్టి ఎంత సేపూ ఒకరితో మరొకరు కలిసుండాలి. మిగతా స్నేహాలు, బంధాలు వదులుకోమనడం మంచిది కాదు. ఎంత భార్యాభర్తలైనా ఒకరికొకరు స్పేస్ ఇచ్చిపుచ్చుకోవాలి. అప్పుడే సంసారం ఆనందదాయకం అవుతుంది. ప్రేమా కొనసాగుతుంది. ❑

# రిటైర్ అయినా విదేశీ లీగ్‌లు వద్దంటే ఎలా?

## కూలింగ్ ఆఫ్ పీరియడ్‌పై రాబిన్ ఉతప్ప గుస్సా



**న్యూఢిల్లీ:** క్రికెటర్లు రిటైర్ అయ్యాక కూడా విదేశీ లీగ్‌ల్లో ఆడకూడదన్న బిసిసిఐ నిబంధన ఎంతమాత్రం సమంజసం కాదని మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప వ్యాఖ్యానించాడు. ఈ నిబంధన అమలుకు వస్తే ఇపుడిపుడే రిటైర్ అవుతున్న క్రికెటర్లు చాలా నష్టపోతారన్నాడు. కూలింగ్ ఆఫ్ పీరియడ్ అన్నది రిటైర్డ్‌క్రికెటర్లకు తీవ్ర అసౌకర్యమని ఇది చాలా అన్యాయమని తెలిపాడు. భారత రిటైర్డ్‌క్రికెటర్లకు బిసిసిఐతో ఎలాంటి కాంట్రాక్టు ఉండదని, ప్రపంచ వ్యాప్తంగాజరిగే ఏ లీగ్‌లో అయినా పాల్గొనే హక్కువ ఆరికి ఉంటుందని ఈ విషయంలో బిసిసిఐ కఠినంగా వ్యవహరించిందనే అనుకుంటున్నట్లు తెలిపాడు. ఈ అంశంలో బిసిసిఐ ఆటగాళ్లకు స్వేఛ్చనిస్తుందనే భావిస్తున్నట్లు చెప్పాడు.
ఐపిఎల్‌మినహా ప్రపంచ వ్యాప్తంగాజరిగే వివిధ లీగ్‌ల్లో పాల్గొనేందుకు బిసిసిఐతో ఒప్పందం ఉన్న భారత క్రికెటర్లకు అనుమతి లేదు. విదేశీ లీగ్‌ల్లో పాల్గొనేందుకు ఉన్ముక్త్‌చంద్‌లాంటిక్రికెటర్లు బిసిసిఐతో తెగతెంపులు చేసుకున్నారు. ప్రస్తుతం బిసిసిఐతో సంబంధంలేని మాజీలు ఊతప్ప, పఠాన్‌సోదరులు,శ్రీశాంత్, పార్థీవ్‌పటేల్, స్టువర్ట్‌బిన్నీ వంటివారు పలు విదేశీ లీగ్‌ల్లో ఆడుతున్నారు. ఇపుడు బిసిసిఐ ఈవిషయంలోనూ కఠినంగా ఉండాలని భావిస్తోంది.విదేశీ లీగ్‌ల్లో పాల్గొంటేఐపిఎల్‌కు ఉన్న క్రేజ్‌పడిపోతుందని భావిసెట్టంది.రిటైర్డ్ ఆటగాళ్లను విదేశీ లీగ్‌ల్లో పాల్గొనకుండా ఆంక్షలు ప్రవేశపెట్టాలనియోచిస్తోంది. కూలింగ్ ఆఫ్ పీరియడ్‌పై స్పందించిన ఊతప్ప అంతర్జాతీయ క్రికెట్‌తోపాటు ఐపిఎల్‌కు కూడా రిటైర్మెంట్‌ప్రకటించాడు. ఊతప్ప ఇటీవల ముగిసిన జింబాబ్వే టి10 లీగ్‌లోనూ, అంతకుముందు యుఎఇలో జరిగిన ఇంటర్నేషనల్ టి20 లీగ్‌లోనూ పాల్గొన్నాడు.

## టీమ్‌ప్రక్షాళనకు వెటోరీ కసరత్తులు



**ముంబయి:** ఐపిఎల్ 2023 సీజన్‌లో దారుణంగా విఫలం అయిన సన్‌రైజర్స్ టీమ్ మొత్తంప్రక్షాళన చేస్తోంది. హెడ్‌కోచ్ డానియల్ వెటోరీ బాద్యతలు స్వీకరించిన వెంటనే బలహీనతలు, బలాలపై ఫోకస్‌పెంచాడు. తనకు అనుకూలమైన సిబ్బందిని రాబట్టేందుకు సిద్ధం అయ్యాడు. బౌలింగ్‌కోచ్ డేల్ స్టెయిన్, ఫీల్డింగ్‌కోచ్ హేమంగ్ బదాని స్పిన్‌కోచ్ ముత్తయ్య మురళీధరణ్‌లను తప్పించేందుకు సైతం ఆలోచనచేసాడు. తనకు అసిస్టెంట్‌కోచ్‌లుగా న్యూజిలాండ్‌కు చెందిన మాజీ ఆటగాళ్లతోపాటు ఇతరఫ్రాంచైజీలతో తనతోకలిసి పనిచేసినవారికి ప్రాధాన్యం ఇస్తున్నాడు. బౌలింగ్ విభాగం బలోపేతంచేసేందుకు కసరత్తులు చేస్తున్నాడు. ప్రస్తుత జట్టులోని ఆటగాళ్ల ఫామ్, రికార్డులు, అనుభవం పరిశీలిస్తున్నాడు. జట్టుకు భారం అయిన ఆటగాళ్ల జాబితా సిద్ధంచేసాడు. ఈ అంచనాల్లోనే హ్యారీబ్రూక్, ఫజలక్ ఫరూకీ, అకీల హొస్సెన్, గ్లేన్‌ఫిలిప్స్, మార్కో జాన్సెన్‌లకు గుడ్‌బై చెప్పేప్రయత్నంచేస్తున్నాడు. అలాగే మయాంక్ అగర్వాల్‌ను పక్కనపెట్టాలని భావించినా దేశవాళీ క్రికెట్‌లోరాణిస్తుండటంపై ప్రస్తుతం ఇంకా తుదినిర్ణయం తీసుకోలేదు. హ్యారీబ్రూక్‌కు అంతభారీ మొత్తం వెచ్చించాల్సిన అవసరం లేదని భావిస్తున్నాడు.

# ఎవ్వరైనాసరే ఫిట్‌నెస్ నిరూపించుకోవాల్సిందే



## -కెప్టెన్ రోహిత్‌శర్మ

**న్యూఢిల్లీ:** గాయాలతర్వాతభారత జట్టులోకి రీ ఎంట్రీ ఇవ్వాలంటే ఫిట్‌నెస్‌నిరూపించుకోవాల్సిందేనని టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ తెలిపాడు. తనతోపాటు ఎంత పెద్ద ఆటగాడైయి ఫిట్‌నెస్ టెస్ట్ క్లియర్‌చేయడంతోపాటు ఫామ్‌కూడా చూపించాలన్నాడు. గాయాలతో గత నాలుగునెలలుగా జట్టుకు దూరం అయిన టీమిండియా స్టార్ బ్యాటర్లకు కెఎల్‌రాహుల్, శ్రేయస్ అయ్యర్ ఎ న్సీయేలో శిక్షణ పొందుతున్న సంగతి తెలిసిందే. జట్టులోకి వచ్చేందుకు తీవ్రవంగా శ్రమిస్తున్నారు. ఆసియాకప్ 2023, వన్డేప్రపంచకప్ 2023 నేపథ్యంలో వీరిద్దరిరాక కీలకంగామారింది. రాహుల్‌శ్రేయస్ అయ్యర్ ఇంకా ఫిట్‌కాలేదనే వార్తలున్నాయి. ఈ ఇద్దరూ ఆసియాకప్‌కు దూరంఅయ్యే ఛాన్స్ ఉంది. ఈ ఇద్దరి ఫిట్‌నెస్‌పైనా రోహిత్‌శర్మ స్పందించాడు. ముంబయిలో ఒకఫుట్‌బాల్ ఈవెంట్‌లోమాట్లాడుతూ టీమిండియా ఎంపికపై ఆసక్తికర వ్యాఖ్యలుచేసాడు. ఎవరికి కూడా నేరుగా జట్టులోకి వచ్చే ఆస్కారం లేదని, నాతో సహా జట్టులో చోటుకోసం అందరూ కష్టపడాల్సిందేనని, ఎరవైనా ఫిట్‌నెస్ నిరూపించుకుని ఫామ్ అందుకుంటేనే జట్టులోకి వస్తారన్నారు. వన్డే ప్రపంచకప్ ముందు వెస్టిండీస్‌తోమూడు వన్డేల సిరీస్ ఆసియాకప్ మాకు సన్నాహకం గా ఉపకరిస్తుందన్నారు. కుర్రాళ్ల సత్తాను పరీక్షించేందుకు విండిసఖ్ సిరీస్ ఉపయోగించుకున్నామని, ఆసియా కప్‌లోనూ అదే చేస్తామని గత నాలుగునెలలుగా శ్రేయస్ అయ్యర్ కెఎల్‌రాహుల్ ఆడలేదన్నాడు. సర్జరీ తర్వాత కఠినంగా ఉంటుందని, ఇద్దరు ఎలా రెస్పాండ్ అవుతారన్న అంశంపై తుదినిర్ణయం తీసుకుంటామని, కొద్దిరోజుల్లోనే సెలక్షన్ మీటింగ్ జరుగుతుందని, అయ్యర్‌రాహుల్ రీఎంట్రీపై చర్చిస్తామని రోహిత్ చెప్పాడు. నేరుగా ఎవ్వరూ జట్టులోకి రాలేదరని, పోరాటంచేయాల్సిందేనని, టాపార్డర్ అయినా లోయర్ ఆర్డర్ అయినా కష్టపడితేనే చోటు లభిస్తుందన్నాడు. ప్రపంచకప్‌కు ముందు ఆసియాకప్‌ను వాడుకుంటామన్నాడు.

# ధోనీ బ్యాట్‌కు రూ.83 లక్షల ధర!



**ముంబయి:** 2011 వన్డే ప్రపంచకప్ ఫైనల్‌లో ధోనీ ఆడిన ఇన్నింగ్స్ ఎవ్వరూ మరిచిపోరని, ఆతడు కొట్టిన విన్నింగ్ షాట్ ఇప్పటికే కళ్లముందు కదలాడుతూనే ఉంటుందని, 28 ఏళ్ల తర్వాత ఎంఎస్‌ధోనీ తనఅత్యద్భుత షాట్‌తో ప్రపంచకప్‌ను సాధించామని, ఛాంపియన్స్‌ట్రోఫీని సాధించామనిరవిశాస్త్రి వ్యాఖ్యానంచేసాడు. దిపార్టీ బిగిన్స్ ఇన డ్రెస్సింగ్‌రూమ్ అంటూ రవిశాస్త్రిచెప్పిన వ్యాఖ్యానం ఇప్పటికిమారు మోగుతూనే ఉంటుంది. ఆమ్యాచ్‌లో ధోనీ ఉపయోగించిన బ్యాట్ ఇపుడు టాక్ ఆఫ్‌ది క్రికెట్‌టౌన్‌గా నిలిచింది. లండన్‌లోని ఓ ఛారిటీ ఈవెంట్‌లోధోనీ బ్యాట్‌ను వేలం వేస్తే అక్షరాల 83 లక్షలుపలికింది. ఆర్కేగ్లోబల్ షేర్స్ అండ్ సెక్యూరిటీస్ లిమిటెడ్ ఇండియా కంపెనీ అత్యంతభారీ ధర చెల్లించి ధోనీ బ్యాట్‌ను సొంతంచేసుకుంది. అయితే ఈ వేలంద్వారా వచ్చిన సొమ్మును ధోనీ సతీమణి సాక్షి ఆధ్వర్యంలోనడిచే సాక్షిఫౌఐండేషన్ ఖర్చుచేస్తుంది. 83 లక్షలుపలికిన ఈ బ్యాట్‌ప్రపంచంలోనే అత్యమంత ఖరీదైన బ్యాట్‌గా నిలిచిపోయింది. 38 ఏళ్ల తర్వాత భారత నిరీక్షణను తెరదించిన ఆబ్యాట్‌కు ఆమాత్రం ధర రావాల్సిందే. సాక్షిఫౌంవడేషన్ భారత్‌లో అనేక సేవా కార్యక్రమాలుచేపడుతోంది. అనాథపిల్లలకు అండగా నిలుస్తోంది.

# ఈడెన్ గార్డెన్స్‌లో అగ్నిప్రమాదం

**కోల్‌కత్తా:** దేశంలోనిప్రముఖ అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడే క్రికెట్ స్టేడియం ఈడెన్‌గార్డెన్స్‌లో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. 2023 ప్రపంచకప్‌కోసం మరమ్మతుపనులుచేస్తుండగా రాత్రి అగ్నిప్రమాదంజరిగింది. డ్రెస్సింగ్‌రూమ్‌లో మంటలు చెలరేగాయి. గమనించిన సిబ్బంది వెంటనే ఫైర్ విభాగానికిసమాచారం ఇచ్చారు. దీనితో వారు రెండు ఫైర్ ఇంజన్లతో రంగంలోకి దిగి మంటలను ఆర్పివేసారు. విద్యుత్తుపరికరాల్లో సమస్య కారణంగా ఈఘటన చోటుచేసుకుందని అనుమానం. ప్రమాదంజరిగిన చోట ఎలాంటి సిసికెమేరాలు లేవు. డ్రెస్సింగ్ రూమ్‌లోని పాల్‌సీలింగ్‌లో ఈమంటలు వ్యాపించాయి. క్రికెటర్లు సాధారణంగా తమ సామగ్రిని భద్రపరుచుకోడానికి ఈ గదినివాడతారు. అగ్నిప్రమాదంజరిగిన వార్త తెలియగానే క్రికెట్ అసోసియేషన్ బెంగాల్ జాయింట్ సెక్రటరీ దేబ్రత్‌దాస్ మైదానానికి వచ్చారు.స్వల్పనష్టంతో బయటపడినట్లు సిబ్బందిచెపుతున్నారు. ఆటగాళ్ల సామగ్రి కొంత కాలిపోయిందని తెలిసింది. మరో రెండునెలల్లోప్రపంచకప్ ఉండగా ఈప్రమాదంపై విమర్శలు వస్తున్నాయి. మైదానంలో ఫైర్‌సేఫ్టీ అంతగా లేదని చెపుతున్నారు. మరోవైపు ఆటగాళ్లకోసం ఇక్కడమరో కొత్తడ్రెస్సింగ్‌రూమ్ నిర్మాణం కూడా శరవేగంగా జరుగుతోంది. అగ్నిప్రమాదంపై దర్యాప్తుప్రారంభించారు. సెప్టెంబరు 15నాటికి మరమ్మతులు పూర్తిచేసేలక్ష్యంతో ఉండగా ఈ ప్రమాదం జరగడంపై కమిటీ తీవ్ర అసంతృప్తితో ఉంది.



# ఫ్లోరిడాకు చేరుకున్న టీమిండియా

## రెండు టి20 మ్యాచ్‌లు అక్కడే

**ట్రినిడాడ్:** వెస్టిండీస్ టీమిండియాలమధ్య జరిగే రెండు టి20ల మ్యాచ్‌లు అమెరికాలోని ఫ్లోరిడాలో జరగనున్నందున రెండుజట్లు అక్కడకు చేరుకున్నాయి. ఇప్పటికే టీమిండియా జట్టు మొత్తం ఫ్లోరిడాకు చేరింది. ఆటగాల్లు వెస్టిండీస్‌నుంచి బయలుదేరి ఫ్లోరిడాలోని మియామి ఎయిర్‌పోర్టుకు చేరుకున్న విడియో ఇపుడు సోషల్‌మీడియాలో బిసిసిఐ షేర్‌చేసింది. ఈనెల 12,13 తేదీల్లో నాలుగు, ఐదు టి20 మ్యాచ్‌లను నిర్వహిస్తారు. భారత్ గతంలో కూడా ఫ్లోరిడాలో మ్యాచ్‌లు ఆడింది. మొత్తం ఆరు మ్యాచ్‌లు ఆడగా అన్నీ విండీస్‌తోనే జరిగాయి. 2016లో జరిగిన తొలి మ్యాచ్‌లో మాత్రమే టీమిండియా ఓటమి పాలయింద.ఇ మిగిలిన ఐదు మ్యాచ్‌ల్లో ఒకటి రద్దుకాగా నాలుగింటిలో భారత్ విజయం సాధించింద.ఇ ఇటీవల అమెరికాలోనిర్వహించిన మేజర్‌లీగ్‌క్రికెట్‌టోర్నీకి ప్రజలనుంచి మంచి ఆదరణ లభించింది. దీనితో భారత్ విండీస్ మ్యాచ్‌లకు కూడా అభిమానులు పోటెత్తే ఛాన్స్ ఉంది. ఇక టి20పరంగాచూస్తే తొలి రెండు టి20ల్లో ఓటమి పాలయిన టీమిండియా మూడో టి20లో విజయం సాధించి సిరీస్‌పై ఆశలు సజీవంచేసుకుంది. మిగిలిన రెండు టి20ల్లో నెగ్గితే సిరీస్‌భారత్ పరమవుతుంది. ఇప్పటికే 2-1 ఆధిక్యంలో ఉన్న విండీస్ మిగిలిన రెండుమ్యాచ్‌ల్లో భారత్‌కు సవాలు విసురుతోంది.

# చైనాకు వయస షాక్‌లు!




**చైనా, ఆగస్టు 10:** ప్రపంచ కర్మాగారంగా పేరొందిన చైనా పేరు ప్రఖ్యాతులు, ఆర్థిక స్థితిగతులు మసకబారుతున్నాయి. కొవిడ్ సంక్షోభం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోగా, దేశీయ సమస్యలు కూడా డ్రాగన్ కంట్రీని వేధిస్తున్నాయి. దేశవ్యాప్తంగా డిమాండ్ బలహీనపడడంతో ప్రతి ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కొంటోంది. ఇటీవల బ్రోకరేజ్ సంస్థ మోర్గాన్ స్టాన్లీ కూడా చైనా రేటింగ్‌ను తగ్గించడం విశేషం. 2021 తర్వాత చైనాలో మరోసారి కన్స్యూమర్, ప్రొడ్యూసర్ ప్రైసెస్ రెండూ క్షీణించాయి. ప్రపంచంలోని రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలో ఇలా డిమాండ్ బలహీనపడడం ద్రవ్యోల్బణానికి సంకేతమని భావిస్తున్నారు. ప్రొడ్యూసర్ ప్రైస్ ఇండెక్స్ 4.1 శాతం మేర పడిపోతుందని ఆర్థికవేత్తలు అంచనా వేశారు. అయితే వాటిని తలకిందులు చేస్తూ 4.4శాతం మేర పడిపోయాయి. నేషనల్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ (ఎన్‌బిఎస్) ప్రకారం గతేడాది ఇదే కాలంతో పోలిస్తే జులైలో కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ 0.3శాతం పడిపోయింది. బ్లూమ్‌బెర్గ్ 0.4శాతం మేర క్షీణతను అంచనా వేసినప్పటికీ, దేశీయంగా వ్యయం మందగించడంతో దాని ప్రభావం కొవిడ్ అనంతర ఆర్థిక పునరుద్ధరణపై పడినట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. గత నెలలో బీజింగ్ ఎగుమతులు 3యేళ్లతో పోలిస్తే మెరుపు వేగంతో పడిపోయాయని ఎన్‌బిఎస్ డేటా హెచ్చరించింది. వినియోగదారులు స్పెండింగ్ ఎబిలిటీ తగ్గడంతో వరుసగా తొమ్మిదో నెల కూడా దిగుమతులు తగ్గాయి. డిమాండ్ పడిపోవడంతో కంపెనీలు ఉత్పత్తిని, ఆయా వస్తువుల రేట్లను తగ్గించాల్సి వస్తోంది. ఇది కాస్తా ఉద్యోగుల తొలగింపు, నియామకాలు స్తంభించడానికి కారణమవుతోంది.

# రెపోరేట్లు యధాతథం: ఆర్‌బిఐ

**ముంబై, ఆగస్టు 10:** విశ్లేషకుల అంచనాలకు అనుగుణంగానే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కీలక రేట్లను యధాతథంగా కొనసాగించింది. మంగళవారం ప్రారంభమైన పరపతి విధాన కమిటీ సమావేశ నిర్ణయాలను ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ గురువారం ప్రకటించారు. రెపోరేటును 6.5శాతం వద్ద కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. ఎంఎస్‌ఎఫ్, బ్యాంకు రేటు కూడా 6.75శాతం వద్ద స్థిరంగా ఉన్నాయి. గత జూన్ సమావేశంలోనూ రెపో రేటును ఎలాంటి మార్పు చేయకుండా 6.5శాతంగా కొనసాగించారు. వడ్డీరేట్లను యధాతథంగా ఉంచడం వరుసగా ఇది మూడోసారి. అంతకుముందు ద్రవ్యోల్బణాన్ని నియంత్రించేందుకు 2022 మే నుంచి వరుసగా ఆరు దఫాల్లో రెపోరేటును 250 బేసిస్ పాయింట్ల మేర ఆర్‌బిఐ పెంచింది. ఈ సందర్భంగా గవర్నర్ శక్తికాంత దాస్ మాట్లాడుతూ వడ్డీ రేట్లను యధాతథంగా



ఉంచాలని ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు తెలిపారు. సర్దుబాటు విధాన వైఖరి ఉపసంహారణను కొనసాగించాలని పరపతి విధాన కమిటీ నిర్ణయించినట్లు శక్తికాంత దాస్ తెలిపారు. ద్రవ్యోల్బణంపై ఎంపిసి దృష్టిసారించిందని, అయితే ప్రస్తుతం ద్రవ్యోల్బణం ఆర్‌బిఐ లక్ష్యిత పరిధి అయిన 4 శాతం ఎగువనే ఉందని తెలిపారు. కీలక రేట్లపై నిర్ణయాన్ని తీసుకునేందుకు రిటైల్ ద్రవ్యోల్బణ గణాంకాలను ఆర్‌బిఐ పరిగణనలోకి తీసుకుంటుంది. జూన్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం కాస్త పెరిగి 4.81శాతంగా నమోదైంది. వాణిజ్య రంగంలో వనరుల ప్రవాహం గతేడాది రూ.5.7లక్షలకోట్లుగా ఉండగా, ఈ యేడాది అది రూ.7.5లక్షల కోట్లకు పెరిగిందని వెల్లడించారు. ద్రవ్యోల్బణం, భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, ప్రతికూల వాతావరణ పరిస్థితులు ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సవాళ్లుగా మారుతున్నాయని చెప్పారు. అయినప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోనే అయిదో అతిపెద్ద ఆర్థికశక్తిగా ఎదిగేందుకు వృద్ధిపథంలోనే పయనిస్తోందని ఆర్‌బిఐగవర్నర్ వెల్లడించారు. టమాటాలు,పప్పు ధాన్యాల ధరలు విపరీతంగా పెరగడంతో ఈ యేడాది రిటైల్ ద్రవ్యోల్బణ అంచనాలను ఆర్‌బిఐ సవరించింది. గతంలో ఈ అంచనాలు 5.1శాతంగా ఉండగా, ఇప్పుడు దాన్ని 5.4శాతానికి పెంచింది. ఈ యేడాది రెండో త్రైమాసికంలో ద్రవ్యోల్బణం 6.2శాతం, మూడో త్రైమాసికంలో 5.7శాతం, నాలుగో త్రైమాసికంలో 5.2శాతం ఉండనున్నట్లు అంచనా వేసింది.

# వాణిజ్యం

## కనీస నిల్వల ఛార్జీలు రూ.21వేల కోట్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** ఖాతాల్లో కనీస బ్యాలెన్స్ ఉంచని వినియోగదారులపై బ్యాంకులు ఛార్జీలు విధిస్తాయి. దీంతో పాటు ఎటిఎం లావాదేవీ ఛార్జీలు, ఎస్సెమ్మెస్ ఛార్జీలు కూడా ఉంటాయి. ఇలా వసూలు చేసిన ఛార్జీల వివరాలను కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ రాజ్యసభలో లిఖితపూర్వకంగా తెలిపింది. ప్రభుత్వ రంగ బ్యాంకులతో పాటు ఐదు ప్రధాన ప్రైవేట్ బ్యాంకులు కస్టమర్ల నుంచి వసూలుచేసిన సొమ్ము వివరాలను వెల్లడించింది. 2018 నుంచి ఇప్పటి వరకు రూ.35



వేల కోట్లకుపైగా ఛార్జీలు వసూలు చేసినట్లు అందులో తెలిపింది. ప్రభుత్వ బ్యాంకులతో పాటు యాక్సిస్‌బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, ఐడిబిఐ బ్యాంకుల నుంచి కనీస బ్యాలెన్స్ ఉంచని కారణంగా రూ.21వేల కోట్లు వసూలు చేసినట్లు ఆర్థిక శాఖ తెలిపింది. ఎటిఎం లావాదేవీల కోసం రూ.8వేల కోట్లు, ఎస్సెమ్మెస్ సేవలు అందిస్తున్నందుకు రూ.6వేల కోట్లు సేకరించినట్లు అందులో తెలిపింది. కొన్ని రకాల ఖాతాల్లో కనీస బ్యాలెన్స్ ఉంచకపోతే వాటిపై బ్యాంకులు ఛార్జీలు విధిస్తాయి. అయితే ఈ ఛార్జీలు ప్రాంతాల వారీగా మారుతుంటాయి. నెల వారీ సగటు బ్యాలెన్స్ మెట్రో నగరాల్లో రూ.3 వేల నుంచి రూ.10వేల వరకు ఉంటుంది. చిన్న నగరాల్లో రూ.2వేల నుంచి రూ.5వేల వరకు, గ్రామీణప్రాంతాల్లో రూ.500 నుంచి రూ.1000 వరకు ఉంటుంది. అయితే ఈ ఛార్జీలు బ్యాంకులను బట్టి మారుతూ ఉంటాయి. అయితే ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజన కింద తెరిచిన ఖాతాల్లో, బేసిక్ సేవింగ్స్ బ్యాంకు డిపాజిట్ ఖాతాలో కనీస బ్యాలెన్స్ ఉంచాల్సిన అవసరం లేదు.

# కంపెనీలు, ఇన్వెస్టర్లకు సెబి గుడ్‌న్యూస్



**ముంబై, ఆగస్టు 10:** మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి ఐపిఒ షేర్ల లిస్టింగ్‌కి సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఇనిషియల్ పబ్లిక్ ఆఫర్ ప్రక్రియ ముగిసిన తర్వాత కంపెనీల షేర్లను లిస్టింగ్ చేసే సమయాన్ని ప్రస్తుతం ఉన్న ఆరు రోజుల నుంచి మూడు రోజులకు తగ్గించింది. కొత్త లిస్టింగ్ టైమ్‌ఫ్రేమ్ సెప్టెంబర్ 1 లేదా ఆ తర్వాత వచ్చే అన్ని పబ్లిక్ ఇష్యూలకు అమలవుతుంది. అయితే అది స్వచ్ఛందంగా ఉంటుంది. అనంతరం డిసెంబరు 1 తర్వాత వచ్చే అన్ని ఇష్యూలకు తప్పనిసరి అని సెబి తన సర్క్యూలర్‌లో తెలిపింది. ఐపిఒ ముగిసిన తర్వాత మూడు రోజులకే లిస్ట్ కావడం ద్వారా కంపెనీలతో పాటు పెట్టుబడిదారులకూ ప్రయోజనం కలుగుతుందని సెబి అభిప్రాయపడింది. లిస్టింగ్ సమయాన్ని కుదించడం ద్వారా సమీకరించిన నిధులను కంపెనీలు తమ వ్యాపార అవసరాలకు వినియోగించే అవకాశం ఉంటుంది. అదే సమయంలో ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులపై షేర్లు, లిక్విడిటీ వీలైనంత త్వరగా పొందగలుగుతారని సెబి వివరించింది.

# యుపిఐ లైట్ చెల్లింపుల పరిమితి పెంపు

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** డిజిటల్ చెల్లింపులు వేగంగా విస్తరిస్తున్న తరుణంలో భారత ఆర్థిక వ్యవస్థలో అందుకు అవసరమైన నిర్ణయాలను ప్రభుత్వం సకాలంలో తీసుకుంటోంది. ఈ క్రమంలో ఆఫ్‌లైన్ యుపిఐ లైట్ లావాదేవీ పరిమితిని రూ.200 నుంచి రూ.500కి పెంచాలని భారతీయ రిజర్వ్ బ్యాంకు నిర్ణయించింది. ఈ లావాదేవీలు పూర్తి చేయడానికి వినియోగదారులు ఎలాంఇట పాస్‌వర్డ్ లేదా పిన్ ఎంటర్ చేయాల్సిన అసవరం ఉండదు. మానిటరీ పాలసీ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు రిజర్వ్ బ్యాంకు గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి యుపిఐ లైట్ సదుపాయం అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. దీని కింద మీరు బ్యాంకు ద్వారా వెళ్లకుండా మాత్రమే వాలెట్ ఉపయోగించి చెల్లింపు చేయవచ్చు. దీనికోసం ముందుకు మీరు వాలెట్‌కు యాడ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఫోన్‌పే, ఏటిఎం వంటి ప్లాట్‌ఫారమ్‌లు ఈ సేవలను ప్రారంభించాయి. ఈ సౌకర్యం కింద యూజర్లు ప్రతి రోజు రూ.2వేల వరకు లావాదేవీలు చేయవచ్చు.




# 'ఈవీ' రంగంలోకి మైక్రోమ్యాక్స్!

**ముంబై, ఆగస్టు 10:** భారతీయ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ మైక్రోమ్యాక్స్ కొత్త వ్యాపారంలోకి అడుగుపెట్టనుంది. ఇటీవల అత్యంత వేగంగా పెరుగుతున్న ఎలక్ట్రిక్ వాహనాల తయారీలోకి వచ్చేందుకు కంపెనీ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు మైక్రోమ్యాక్స్ సహ వ్యవస్థాపకులు వికాస్‌జైన్, రాజేష్ అగర్వాల్, సుమీత్ కుమార్, 'మైక్రో మ్యాక్స్ మొబిలిటీ' పేరుతో కంపెనీని స్థాపించినట్లు రెగ్యులేటరీ ఫైలింగ్ ద్వారా సమాచారం. ఇప్పటికే కొత్త వ్యాపారం కోసం కంపెనీ గురుగావ్‌లోని తమ కార్యాలయంలో మార్పులు కూడా చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఇటీవల స్మార్ట్‌ఫోన్ మార్కెట్లో 'ఇన్' బ్రాండ్‌తో రీ-ఎంట్రీ ఇచ్చిన మైక్రోమ్యాక్స్ మునుపటి స్థాయిలో వినియోగదారులను ఆకట్టుకోవడంలో విఫలమైంది. ఒకప్పుడు 2014 సమయంలో భారత స్మార్ట్‌ఫోన్ మార్కెట్లో అత్యంత ఆదరణ పొందిన మైక్రోమ్యాక్స్ ఆ తర్వాత చైనా స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ల కారణంగా వెనుకబడింది. వివో, షావోమీ, ఒప్పో లాంటి బ్రాండ్లు తక్కువ ధరలో స్మార్ట్ ఫోన్లను తీసుకు రావడంతో మైక్రో మ్యాక్స్ మార్కెట్లో నిలదొక్కుకోలేకపోయింది. ఈ నేపథ్యంలో స్మార్ట్‌ఫోన్‌మార్కెట్లో ఇప్పటికీ ఐదారు బ్రాండ్లతో పోటీ అధికంగాఉండడంతో ఈవీ విభాగంలోకి రావాలని భావిస్తోంది. ఇప్పటికే ఆపిల్ లాంటి గ్లోబల్ స్మార్ట్‌ఫోన్ దిగ్గజం ఈవీ విభాగంలోకి వచ్చే ప్రయత్నాలు చేస్తున్న విషయం విదితమే. దేశీయంగా ఓలా, ఏథర్, హీరో సహా పలు టూ-వీలర్ దిగ్గజాలు ఈవీ రంగంలో ఉన్నాయి. కాబట్టి భవిష్యత్తులో ఈ విభాగంలో గట్టిపోటీ ఉండనుంది. మైక్రోమ్యాక్స్ ఈవీ రంగంలోకి వచ్చే సమయం, వాహన మోడల్ లాంటి వివరాలను ఇంకా వెల్లడించాల్సి ఉంది.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 10:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిసాయి. ఉదయం స్తబ్దుగా కదలాడిన సూచీలు, ఆర్‌బిఐ కీలక పరపతి విధాన సమీక్ష నిర్ణయాల అనంతరం మరింత నష్టాల్లోకి జారు కున్నాయి. కీలక వడ్డీరేట్ల జోలికిపోనప్పటికీ ద్రవ్యోల్బణఅంచనాలను సవరించింది. ఉదయం సెన్సెక్స్ 65,945.39 పాయింట్ల వద్దప్రారంభమై చివరికి 307.63 పాయింట్లు క్షీణించి 65,688.18 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 89.45 పాయింట్లు క్షీణించి 19,543.10 పాయింట్ల వద్ద నిలిచింది. ఏసియన్ పెయింట్స్, కోటక్ మహీంద్రా బ్యాంకు, ఐటిసి, యాక్సిస్ బ్యాంకు, భారతీఎయిర్ టెల్ వంటి షేర్లుక్షీణించగా, ఇండస్ ఇండ్ బ్యాంకు, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టైటాన్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి షేర్లు పుంజుకున్నాయి. పవర్, మెటల్ షేర్ల మినహా అన్ని రంగాల షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. జీ ఎంటర్‌టైన్‌మెంట్- సోనీ ఇండియా విలీనానికి నేషనల్ కంపెనీలా ట్రిబ్యునల్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో జీ షేర్లు రాణించాయి. ఓ దశలో 18శాతం ర్యాలీతీసింది. చివరికి ఎన్ఎస్ఇలో 16.18 శాతం లాభంతో రూ.281.45 వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.17 వద్ద నిలిచది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.